TELUGU

VOLUME TWELVE

# The Voice of Truth

# సత్యవాణి

# International



విశ్వము యొక్క ఆరంభము
పేజి - 15

బైబిలు నిజమా?
పేజి - 17

క్రొత్తని బంధనలో క్రీస్తు
పేజి - 24

బలమైన అద్భుతములపైన క్రైస్తవ్యము
పేజి - 29

యెరూషలేము బహుదూరమా?
పేజి - 35

గృహము - వివాహము
పేజి - 44

బాప్తిస్మమును గూర్చిన అన్ని విషయాలు
పేజి - 60

అపవాది పలికితే
పేజి - 87

వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001, తూ॥గో॥జిల్లా. ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL

## A WORD . . .

Bro. J.C. Choate entered the promised rest on February 1, 2008 in USA. He worked tirelessly all his life for the cause of Christ and His Church in many lands. He along with his worthy wife Betty spent most of their time on the mission fields sacrificing the comforts of their home and country. He was instrumental in providing sound christian literature not only in English but also in many native languages of the world. He was the man behind the Voice of Truth Radio and T.V. programs being broadcast in India in several languages. He will continue to be the Editor in Chief of the Voice of Truth International posthumusly. We dedicate this Telugu edition to his memory


## STAFF :

***Editor-In-Chief :*** J.C. Choate
***Managing Editor :*** Byron Nichols
***Layout Editor :*** Betty Burton Choate
***Art & Computer Consultant :*** Joshua Gootam
***Promotion :*** Colin McKee, Bobby Tillman, Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon
***Associate Editors for Foreign Editions :***
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand

## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam Woodson




The Voice of Truth International is published by Churches of Chirst, under the non-profit World Evangelism Foundation, U.S.A.

వాయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.

THE CHURCHES OF CHRIST SALUTE YOU (ROMANS 16:16).



# IN CHRIST

J.C. Choate
Editor-in-Chief

The Bible teaches that we are born, physically, without sin. We are pure, innocent, and safe. Christ said that we as adults, having reached the age of accountability, knowing right from wrong, and having thus become sinners (Romans 3:23), must now be converted and become as little children in order to enter the kingdom of heaven (Matthew 18:3).

We who are sinners need to be saved because we have become transgressors of God's law (1 John 3:4). Paul reminds us that "...the wages of sin is death; but the gift of God is eternal life" (Romans 6:23).

But how can we escape sin and death? How can we be forgiven, delivered, and transferred to a state of salvation? Christ says that if we will believe and be baptized, He will save us (Mark 16:16). When Peter preached to a large crowd of people, and they became believers and wanted to know what else they should do, he told them that they must repent and be baptized for the remission of their sins (Acts 2:38). We are told that the Lord added to the church daily those who were being saved (Acts 2:47).

It is our last step of initial obedience to the Lord - baptism - which transfers us out of the world and into Christ and his church. Baptism alone is nothing, of course, and will do nothing for us, unless it is preceded by faith in God and Christ, by turning from our sins - which is repentance - and by confessing our faith in Christ as the Son of God. Then on being

baptized - buried in water to wash away our sins, in compliance with the Lord's instructions - we are told that baptism saves us (1 Peter 3:21). The water itself does not save us but Christ saves us because we have been baptized according to His will. As Peter said in 1 Peter 3:21, baptism is not for the purpose of putting away the filth of the flesh, or to take a bath, but it is done to bring about a good con-science before God.

The question then comes, "How can one have a good con-science before God unless he does what God has asked him to do?" Of course such a thing would be impossible, so it is necessary that the penitent believer be baptized.

Another way of putting it is this: when one is baptized scripturally - buried in water and brought forth from the water to walk in newness of life (Romans 6:3,4) - he experiences the new birth of water and of the Spirit, being born again, spiritually (John 3:3-5). Paul explains it like this: "Therefore if any man be in Christ, he is a new creature: old things are passed away; behold, all things are become new" (2 Corinthians 5:17).

To have salvation and to be a new creature, one must be in Christ, and there is just one way to enter Christ. The Apostle Paul said, "Know ye not, that so many of us as were baptized into Jesus Christ were baptized into his death? Therefore we are buried with him by baptism into death: that like as Christ was raised up from the dead by the glory of the Father, even so we also should walk in newness of life" (Romans 6:3,4).

That's what Paul was saying in 2 Corinthians 5:17, that newness of life is the result of being new creatures or new people in Christ Again, he said, "For ye are all the children of God by faith in Christ Jesus. For as many of you as have been baptized into Christ have put on Christ" (Galatians 3:26,27).

For example, when one puts on a coat, is he in the coat or outside the coat? Of course, he is inside the coat. So when one is baptized into Christ, that means he is in Christ, not outside of Christ. It further means that one is a child of God in Christ, not outside of Christ.

Those who say that they were saved at one point in time, and then later they were bap tized, are saying that they were saved outside of

Christ or without Christ. How can that be? If the scriptures teach that one must be in Christ to be saved, and that it is baptism which puts one into Christ, then that means that it would be impossible for one to be saved before baptism!

Again, Paul tells us in 1 Corinthians 12:13 that we are baptized into one body, and he says in Colossians 1:18 that the body is the church. In Ephesians 1:22,23 he shows that the church is the body, and finally in Ephesians 4:4 he states that there is only one body.

But if the one body is the church, that means there is but one church, and if we are baptized into that body or that church, then there is only one way to enter the church: by being baptized! It's all so very logical!

Putting the points together, when we obey the Lord in baptism, we enter Christ and his church, being born of the water and of the Spirit, and at the same time Christ adds us to His church.

In a physical relationship, that is, once we have been born into a physical family, we will always be in that family. We cannot be un-born. We may be a faithful and loyal member of our family and receive the benefits thereof, or we may live in such a way as to be disinherited, but we will always be the son or daughter of our father and mother.

The same is true spiritually. Once we enter Christ and His church or family, we will always be in Christ and we will always be members of that one family - but, we will be either faithful or unfaithful. As a child of God, faithful unto death, the Lord has promised to give us a crown of life. (Revelation 2:10).

If we are unfaithful we may be disfellowshipped in this world by the local congregation of the family, and we may finally be eternally lost if we do not repent (Matthew 25:46). If we will repent of our sins and return to the Lord we will be forgiven and may again receive the benefits that come to those who belong to the Lord. Read the story of the prodigal son in Luke 15 to better understand this spiritual family relationship.

Are you in Christ? Are you a member of His church? Are you a fairhful child of God? If not, it is a sad fact, but you are lost. Please hear the Lord's invitation to come to him before it is too late.



# MINISTERS -WHO ARE THEY ?

Byron Nichols
Managing Editor

Have you noticed that the term "minister" has become the commonly used identification of those who formerly were identified simply as "preachers" or "gospel preachers"? It is noticeable in the majority of advertisements in newspapers and brotherhood publications, in telephone directories, in church bulletins, on business cards, in introductions, and in conversation. Some may ask, "Is there a problem with this?" I believe there might be.

It is not necessary to get into a detailed analysis of each Greek word used in the New Testament and translated in English as "minister," either as a noun or a verb. Suffice it to say that the Greek words generally denote the concept of a servant, an attendant, a worker, or the action carried out by such a person or persons. In other words, New Testament "ministers" were basically people engaged in some kind of service. Even casual reading of the New Testament introduces one to the fact that every Christian, every disciple of Jesus Christ, is intended to be a "minister," a servant. For the sake of brevity, let me just refer you to Romans 12 and 1 Corinthians 12. These great chapters show quite clearly that the whole church is made up of parts that are intended to function, serve, work, or "minister" as a unit. Each part is different, but each has a function to fulfill. In doing his/her segment of the work, each member of the church, the body, is working (ministering) as a minister.

Many times today the preacher is identified as the minister of the Main Street congregation (or whatever name is appropriate). If every Christian is a minister, the preacher is not the minister of that congregation with which he works, or else the others in that congregation are failing to be what Christ expects them to be. It is highly unlikely that there is a congregation anywhere with only one minister. Even if such a situation were found, it might not be the

preacher who was the minister - it might well be some other person in the group who more completely measured up to the biblical designation of a minister of Christ.

The terms "minister," "ministry," and "ministering" are used in a variety of ways in the New Testament. It is very true that there are many references to preachers as ministers, but non-preachers are just as accurately and appropriately identified as ministers. It is noteworthy that diverse groups of Christians were sometimes called ministers. Such is the case in Hebrews 6:10, where the writer is speaking to a large group of Christians in general, and he refers to their having "ministered" unto other folks. Peter, in writing to a large and diverse group of Christians, referred to the ministering and serving of them all (1 Peter 4:10). Paul indicated, in Romans 15:27, that the Gentile converts in Macedonia and Achaia would be ministering, acting as ministers, as they gave of their money to help relieve the financial needs of poor Jewish Christians in Jerusalem.

Women were clearly called ministers in the New Testament. Examples include Peter's mother-in-law in Matthew 8:15; many women in Matthew 27:55; and several women in Luke 8:3.

It is interesting to find that people can even be ministers without realizing it. Paul tells us that governing authorities are actually ministers of God (Romans 13:1-7). I think it is pretty obvious that some of them are not aware of that fact, but it is a fact, nevertheless.

With few exceptions, the New Testament speaks of ministers and ministering in a broad sense, including and involving all Christians, not just those who minister primarily by preaching the Word. *Every Christian is to be a minister.* Each one is to serve (minister) in every way that is approved and intended by God, both males and females, young and old, greatly talented and not so talented. Most of us will never be a preacher in the usual sense of the word, and there is nothing wrong with that, but each and every Christian is to be a minister of and for Christ.

There is certainly nothing unscriptural or wrong for the preacher to be referred to as a minister, for such he is, but since all who are truly Christians are ministers as well, wouldn't it be better, wiser, and more biblical not to restrict the term minister just to those who are public ministers of the Word? Again, it is true that there are different Greek words that are translated "minister" in the New Testament, and there are slightly different meanings for these words at times. However, it is indeed fair and accurate to summarize the use of "minister" in the New Testament to refer to those who are servants in some way for someone or some cause. May every Christian be busy serving the Lord as His faithful minister.

# విషయసూచిక

దేవుడు
దేవుడు ఎక్కడనుండి వచ్చాడు ? ... 8
నీ దేవుని కలిసికొన్నావా ? ... 9
క్రీస్తు యొక్క అవతారము ... 10

ఋజువులు
పరిణామ సిద్ధాంతము VS ఆదికాండము ... 11
సృష్టిని గూర్చి బైబిలు ఏమి చెప్పుచున్నది ? ... 13
విశ్వము యొక్క ఆరంభము ... 15

దేవుని వాక్యము
బైబిలు నిజమా ? ... 17
బైబిలును పరీక్షించు ... 21
బైబిలు - నీవు ... 22

క్రీస్తు - క్రైస్తవ్యము
క్రొత్త నిబంధనలో క్రీస్తు ... 24
యేసు యొక్క హృదయం లోనికి ... 25
సాదువైన మృదువైన యేసు ... 27
సిలువ వేయబడిన క్రీస్తును... ... 28
బలమైన అద్భుతములపైన క్రైస్తవ్యము ... 29

క్రియలో క్రైస్తవ్యం
పేతురు యొక్క విశ్వాసము ... 32
యెరూషలేము బహు దూరమా ? ... 35
ఖండించుట ... 38
పైనున్న వాటిని వెదకుడి ... 40

క్రైస్తవ గృహం
గృహము ... 42
గృహము - వివాహము ... 44
గృహము యొక్క ప్రాముఖ్యత ... 50

భార్య భర్తలు ... 51
శ్రేష్టమైన ఆలోచనకర్త ... 53

రక్షణ
పాపము యొక్క భయంకర మూల్యము ... 55
మారుమనస్సు కఠినమైన ఆజ్ఞా ? ... 57
బాప్తిస్మము గూర్చిన అన్ని విషయాలు ... 60
సిలువ వర్తమానము ... 70

సంఘము
దేవుని కుటుంబము ... 71
మనమొక శరీరము ... 74
సంఘము యొక్క గొప్ప విలువ ... 75
స్వపరిపాలన మంచిది ... 77
నేను స్వతంత్రుడను ... 78

ప్రత్యేకాంశములు
దమస్కు మార్గమున సౌలు ... 79
క్రైస్తవుడనగా ఎవరు ? ... 81
గంతులు వేయు యెహోషాపాతు ... 83
పౌలు యొక్క ఆఖరి రోజులు ... 85
అపవాది పలికితే ఆలకించేవారుంటారు ... 87
స్వల్పం, ప్రాముఖ్యం, అతి ప్రాముఖ్యం ... 89
పరిసయ్యుల నుండి పాఠం ... 91

ప్రసంగమాలికలు
నీ వ్యాపారమునకే పరిమితి చేసికోకు ... 93
యెహోవాకు అసహ్యమైన ఏడు సంగతులు ... 95

Poems and Features
In Christ ... 1
Ministers - Who are they ? ... 4
What is that in Thy hand ? ... 23
The clock of Life ... 52
Ten Reason for going to Hell ... 54
It only takes a minute ... 94

# దేవుడు ఎక్కడ నుండి వచ్చాడు ?

## Where did God come from ?

*- Bert Thompson*

పై ప్రశ్నను సహృదయం కలిగినవారు తరచు అడుగుదురు. అది యువకుల మనసులో తరచు ఉద్భవిస్తూ యుంటాది. కొన్ని సందర్భాల్లో నాస్తికులు తమ వాగ్వాదాల్లో ఈ ప్రశ్నను అడుగుతారు. అయితే ఈ విశ్వము పదార్ధము ఎక్కడ నుండి ఉద్భవించిందని వారిని ప్రశ్నిస్తే దానికి వారు జవాబీయక మౌనులై యుంటారు. "దేవుడెక్కడి నుండి వచ్చాడో చెబితే పదార్ధము, శక్తి ఎక్కడి నుండి వచ్చాయో మేమును ఖచ్చితంగా చెప్పుదుమని వారంటారు. "క్రైస్తవ్యము దేవుని ఆరంభాన్ని గూర్చి చెప్పలేదు. అందువలన పదార్ధము యొక్క ఆరంభాన్ని గూర్చి చెప్పలేదు. అందువలన పదార్ధము యొక్క ఆరంభాన్ని గూర్చి నేను జవాబీయనక్కరలేదని" నాస్తికుడు తలస్తాడు. అయితే అట్టి ఆలోచన సరికాదు.

మొదటిగా నిర్దేవుడు పదార్ధమును శక్తిని దేవునితో పోల్చుచున్నాడు. పదార్ధము శక్తి యొక్క ఆరంభము నిరూపించబడినది. దేవుడైతే ఆరంభము లేనివాడు. అందువలన అనిత్యాన్ని నిత్యత్వంతో అతడు పోల్చుచున్నాడు. అది అసాధ్యం. అవివేకం. ఆరంభాన్ని గూర్చి అట్లు పోల్చడం అర్ధరహితం. రెండవదిగా నిర్దేవుడు తన పొరపాటు ఫలితంగా వేదాంత పరంగా భావ రహిత ప్రశ్నను లేవనెత్తాడు. అంటే అర్ధం లేని ప్రశ్నకు జవాబీయలేము. ఏలయనగా అతని ప్రశ్నలో అర్ధం లేదు.

దేవుడు ఎక్కడ నుండి వచ్చాడు ? అని నిర్దేవుడు అడిగాడు. అంటే దేవుడు ఏదో ఒక చోట నుండి వచ్చాడు. గనుక ఆయనకు ఆరంభం వున్నదని అతని ఉద్దేశ్యం. కాని నిర్వచనాత్మకంగా దేవుడు నిత్యుడు. ఆయనకు ఆది లేదు. నిత్యునికి ఆరంభం లేదు. గనుకనే ఆయన నిత్యుడు. నిర్దేవుడు ఆమోద యోగ్యము కాని తారతమ్యాన్ని (నిత్యం VS అనిత్యం) లేవనెత్తి నందున పొరబడ్డాడు. అంతేకాదు నిత్యత్వం గల వ్యక్తికి (దేవునికి) ఆరంభం వున్నదని తలచుటలో కూడా పొరబడ్డాడు. దేవుడు ఎక్కడ నుండీ రాలేదు. ఎక్కడికీ వెళ్ళుట లేదు. ఏలయనగా ఆయన ఆద్యంతము లేనివాడు.

-బెర్ట్ తామ్సన్

# నీ దేవుని కలిసికొన్నావా ?

## Have you met your God ?

*- Jack W. Carter*

ఆమోసు గ్రంథములో ఒక వింతైన మాట ఉన్నది. ఆ గ్రంథములో కొంతభాగం ఇశ్రాయేలీయులను గద్దించుటకుపయోగ పడింది. ఈలోకంలో యున్న వారందరి కంటే యూదావారు, ఇశ్రాయేలు వారు దేవుని బాగుగా ఎరిగిన వారైయుండాలి. అయినను ఇశ్రాయేలీయులతో దేవుడు, "ఇశ్రాయేలీయులారా, మీ దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడుడి'' యని హెచ్చరించాడు (ఆమోసు 4:12).

ఆమోసు గ్రంథాన్ని మనం పరిశీలిస్తే, ఇశ్రాయేలీయులు నిజానికి దేవుడెవరో గ్రహించుకోలేదని అర్థం అవుచున్నది. నిజానికి ఆయనే వారిని ఒక జనాంగముగా చేసినా, వారి శత్రువుల చేతినుండి వారిని పదే పదే విడిపించినా వారు విలాసవంతులై వారాయనను తమ తలంపులలో నుండియే తొలగించినట్టున్నారు.

ఆమోసు గ్రంథం వ్రాయబడేసరికి ఇశ్రాయేలు ప్రజలు గొప్ప సంపదననుభ వించు చుండిరి. అయినను ముప్పది సంవత్సరముల లోపే అష్షూరు దేశము వారిపై దండెత్తి నాశనము చేసెను.

దేవుని గూర్చిన వారి చులకన భావము లను బట్టి వారి ఆరాధన కూడ చులకనగా యుండెను. దేవుడు వారిని చూచుట లేదని, లేదా చూచినా పట్టించుకోడని తలస్తు వారు బీదలను దారుణంగా బాధించేవారు. బహి రంగముగా విగ్రహారాధన చేసేవారు. ఆయన కట్టడలను అనుసరింపక బుద్ధి పూర్వకముగా అవిధేయత చూపించేవారు. ఆయనను నిర్లక్ష్యము చేసేసారు.

దేవుని గూర్చి వారేమనుకొనినా, ఆయన లక్షణాలను గూర్చి వారి తలంపు లెట్లున్నా వారి క్రియలలో ఆయన ఆసక్తిని గూర్చి వారేమనుకొనినా, వారిని గూర్చి దేవుడు ఖచ్చితమైన తలంపులను కలిగియుండెను.


"నేనెవరినో ఏమైయున్నానో మీకు తెలుసని మీరనుకొనుచున్నారు గాని, నన్ను నేనే పరిచయం చేసుకోనీయండి'' అని ఆయన వారికి చెప్పినట్లున్నది. దేవుని గూర్చి మీకెట్టి తలంపులున్నా మీరాయనను నిజానికి ఎన్నడు కలిసికోలేదనుట సాధ్యమా?

- జేక్ కార్టర్

# క్రీస్తు యొక్క అవతారము

## The Incarnation of Christ

*- Steve Williams*



క్రీస్తు వారు పరలోకమును వీడి భూమి మీద మానవునిగా జన్మించడమే ఆయన యొక్క అవతారము.

ఆయన దేవుని స్వరూపము గలవాడై యుండియు మానవావతారమెత్తి ఈ లోకమునకు వచ్చారు. యోహాను 1:14 ఆయన అవతారాన్ని చక్కగా వర్ణించు చున్నది. “ఆ వాక్యము శరీర ధారియై కృపా

ిత్యసంపూర్ణుడుగా మన మధ్య నివ
ంచెను." క్రీస్తు యొక్క మానవావతారము
క్రైస్తవ్యము యొక్క ప్రాధమిక సిద్ధాంతము.
అది సహవాసము యొక్క పరీక్ష. ఎవడైన
క్రీస్తు యొక్క మానవావతారాన్ని
అంగీకరించకపోతే అట్టివాడు క్రైస్తవుడు
కాజాలడు. క్రీస్తు శరీరధారియై వచ్చెనని
యొప్పుకొననివాడు వంచకుడగును, క్రీస్తు
విరోధియునని చెప్పిన తరువాత అట్టివానికి
క్రైస్తవ సహవాసము నిరాకరించాలని
యోహాను చెప్పెను (2 యోహాను 7-11).

ఒక్కోసారి లేఖనములలోనే క్రీస్తు యొక్క మానవావతారమును గూర్చి బలంగా గోచరమవుతుంది. ఉదాహరణకు "కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను". ఆయన స్త్రీకి జన్మించినందున ఆయన మానవావతారమెత్తారని దాని భావం.

మానవులు మానవులకే జన్మనిస్తారు. యేసు మానవుడు అయితే మానవుడైన ఈ యేసు నిత్యము, ఆది నుండి యున్న దేవుని కుమారుడు. అందువలన యేసుక్రీస్తు కేవలం మానవ మాత్రుడుగాక, ఆయన దేవుని కుమారుడు మానవావతారమెత్తిన దేవుని కుమారుడు. అదే రీతిగా యేసుకొక రక్తమాంసములు గల మానవ శరీర ముండెను గనుక, ఆయన అవతారమెత్తిన మూర్తియని గ్రాహ్యమగుచున్నది. (ఎఫెస్సీ 2:15, కొలస్స 1:22, రోమా 8:3, 1 పేతురు 3:18, 4:17).

ఆయన అవతారమును గూర్చిన కొన్ని లేఖన భాగములు దిగువ నీయబడినవి.

"కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గల వారైనందున... ఆయన కూడ రక్త మాంసములలో పాలి వాడాయెను". (హెబ్రీ 2:14)

"ఆయన సశరీరుడుగా ప్రత్యక్ష మాయెను" (1 తిమోతి 3:16). యేసుక్రీస్తు శరీర ధారియై వచ్చెనని యే ఆత్మ ఒప్పుకొనునో అది దేవుని సంబంధమైనది. యే ఆత్మ యేసును ఒప్పుకొనదో అది దేవుని సంబంధమైనది కాదు" (1 యోహాను 4:2). ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడై యుండి దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడిగా కనబడి, మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను." (ఫిలిప్పీ 2:1-8)

- స్టీవ్ విలియమ్స్

# పరిణామ సిద్ధాంతము Vs ఆదికాండము

## Evolution versus Genesis Account

*- Max Patterson*

పరిణామ సిద్ధాంతమును, బైబిలును కూడ నమ్మేవారున్నారు. అందువలన "దైవిక పరిణామము" (Theistic Evolution) అనే సిద్ధాంతమును సృష్టించారు. అంటే ఈ లోకాన్ని దేవుడు సృజించాడు గాని దాన్ని పరిణామ క్రమంలో సృజించాడని వారి నమ్మకము. గాని ఆదికాండము చెప్పుదానికిని ఈ క్రొత్త సిద్ధాంతమునకును పొసగని స్వవిరుద్ధ సంగతులు అనేకములున్నాయి. దిగువ కొన్ని చెప్పబడ్డాయి.

1) సూర్యుడు సృజింపబడకమునుపే వృక్షములు సృజింపబడెనని ఆదికాండము చెప్పుచున్నది (ఆది.కా. 1:11-14) గాని పరిణామ సిద్ధాంతమయితే మొదటి వృక్షము దర్శనమివ్వక లక్షలాది సంవత్సరములకు ముందునుండే సూర్యుడున్నాడని చెప్పుచున్నది.

2) సృష్టిక్రమములో పక్షులు ఐదవ దినమున సృజింపబడెనని ఆదికాండము చెప్పుచున్నది. మరియు నేలను ప్రాకు పురుగులు, జంతువులు ఆరవ దినమందు సృజింపబడెను (ఆది.కా. 1:21-24) గాని పురుగులు, జంతువులు ఉద్భవించిన తరువాత చాల కాలమునకు పక్షులు కలిగెనని పరిణామము చెప్పుచున్నది.

3) దేవుడు మానవుని నేలమంటితో సృజించెనని బైబిలు చెప్పుచున్నది. (ఆదికా. 2:7; 3:19; 1 కొరి 15:45). పరిణామయితే మానవుడు కోతిజాతి నుండి ఉద్భవించెనని చెప్పుచున్నది.

4) మత్స్యములకు ముందు ఫల వృక్షములు చేయబడెనని ఆదికాండము చెప్పుచున్నది (ఆదికా 1:11). అయితే పరిణామ సిద్ధాంత ప్రకారము ఫలవృక్షములకు ముందే మత్స్యములుద్భవించెనని చెప్పబడుచున్నది.

5) సార్వజనిక జలప్రళయమును గూర్చి ఆదికాండము చెప్పుచున్నది (ఆదికా 7:10-12; 17-20). అయితే అట్టి జలప్రళయం ఎన్నడు కలుగలేదని పరిణామము చెప్పుచున్నది.


ఈ విషయాల్లో మానవుడు చెప్పే సిద్ధాంతములకన్నా దేవుడు తన గ్రంథమందు చెప్పినది నేను విశ్వసిస్తాను. బైబిలు పక్షమున మనముంటే ఎన్నడు పొరబాటుచేయం, పొరబాటులోయుండము!

- మేక్స్ పీటర్సన్

# సృష్టిని గూర్చి బైబిలు ఏమని చెప్పుచున్నది ?

## What does the Bible say about Creation ?

*- Don L. Norwood*




ఈ విశ్వాన్ని సృజించిన మన దేవుడు నిత్యుడు. ఆయన సర్వశక్తిమంతుడైయుండి నిత్యము యున్నవాడు. "పర్వతములు పుట్టకమునుపు, భూమిని లోకమును నీవు పుట్టింపక మునుపు యుగయుగములు నీవే దేవుడవు" అని కీర్తనకారుడు వ్రాసాడు (కీర్తన 90:2). "ఆదియందు నీవు భూమికి పునాది వేసితివి. ఆకాశములు కూడ నీ చేతిపనులే"యని అతడు చెప్పాడు. (కీర్తన 102:25). గనుక "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అను మాటలతో బైబిలు ఆరంభమగును (ఆదికా 1:1). దేవుడే సృష్టికర్త (యోహాను 1:1-4, 14, కొలస్స 1:16, హెబ్రీ 1:2, కీర్త 33:6-9).

దేవుడు భూమిపై సృష్టినంతటిని ఆరు దినములలో ముగించి ఏడవ దినమున విశ్రమించెను (నిర్గమ 31:17). ఆ దినములు నేటివలె సామాన్య దినములేయని ఆదికాండము 8:22, 2 పేతురు 3:3-4 లను పోల్చిన తెలియదగును. హెబ్రీ భాషలో యామ్ (Yom) అను మాట మనమెరిగిన దినము / రోజు అను భావముతో కూడి యున్నది. ఆదికాండము 1:5 ను చదివితే వెలుతురు గల భూభాగముపై అస్తమయము ఉదయము కలిసి ఒక దినమాయెనని గ్రహించగలము. చీకటి ప్రాంతము రాత్రియని పిలువబడెను (కీర్తన 74:16).

మొదటి దినమందు వెలుగు సృజింప

బడెను. ఆయన వెలుగును చీకటిని వేరుపరచెను.



రెండవ దినమందు దేవుడు ఆకాశ విశాలమును కలుగజేసి, విశాలము క్రింది జలములను విశాలము మీది జలములను వేరుపరచెను. దేవుడు ఆ విశాలమునకు ఆకాశమని పేరు పెట్టెను.

మూడవ దినమందు ఆకాశము క్రిందనున్న జలములొక చోటనే కూర్చబడి ఆరిన నేల కనబడునుగాక యని వలుకగా ఆ ప్రకారమాయెను.

నాలుగవ దినమందు ఆకాశ విశాలమందు దేవుడు సూర్యుని, చంద్రుని, నక్షత్రములను చేసెను. భూమి మీద వెలుగిచ్చుటకు అవి ఆకాశ విశాలమందు నిర్ణయింప బడెను. అవి సూచనలను, కాలములను, దిన సంవత్సరములను సూచించు టకై నిర్ణయించబడెను (ఆదికా 1:14).

అయిదవ దినమందు దేవుడు జల చరములను, ఆకాశ పక్షులను సృజించెను.

ఆరవ దినమందు ఆయన పశువులను, పురుగులను, అడవి జంతువులను సృజించెను. సృష్టియంతటిలో గొప్పగా మానవుడు దేవుని స్వరూపమందు, దేవుని పోలికె చొప్పున సృజింపబడెను. భూజంతువు లన్నిటిపై అతనికి అధికారమను గ్రహింపబడెను (ఆదికా 1:27, 28).


ఏడవ దినమందు దేవుడు తన పనులనుండి విశ్రమించెను (ఆదికా 2:1-4)

శూన్యమునుండి వీటన్నిటి సృజించుటకు దేవునికి శక్తియున్నదని మనం నమ్మితే, వాటన్నిటిని తక్షణమే దినము వారీగ సృజించెనని తప్పక నమ్మగలము ఆయన బయలు పరచిన గ్రంధము అట్లే చెప్పుచున్నది.

- డాన్ నార్వు

# విశ్వము యొక్క ఆరంభము
## The origin of the universe

*- Betty Burton Choate*



"ఆదియందు దేవుడు భూమ్యాకాశ ములను సృజించెను" అని బైబిలు చెప్పు చున్నది (ఆదికా 1:1). సమస్తమును దేవుడు తన మాట చెప్పి సృజించెను. ఆయన సర్వజ్ఞాని, సర్వశక్తిమంతుడు. మనం దేవుని చూడలేదు. నిజమే, గాని ఈ విశ్వమే దానియొక్క ఆరంభమును, ఆరంభకర్తను సూచించుచున్నది. పరిణామ ప్రకారముగాక దేవునిచే సమస్తమును సృజింపబడెనని క్రైస్తవులు విశ్వసించుదురు.

భక్తి భావములను, దేవుని ఉనికిని నిరాకరించు వారనేకులున్నారు. దేవుని గూర్చి, మతమును గూర్చిన భావములు మానవునిలో క్రమేణ ఉత్పన్నమాయెనని

వారు వక్కాణిస్తారు. అన్ని సంగతుల ఉనికిని గూర్చియున్న అన్ని ప్రశ్నలకు విజ్ఞానశాస్త్రము జావాబిచ్చునని వారు చెబుతారు. అయితే నిజానికి వీరిచ్చు జవాబుల వలన మరికొన్ని ప్రశ్నలుద్భ విస్తాయి. దేనికీ నిర్దిష్టమైన జవాబులను వారియ్యలేరు.

పరిణామ సిద్ధాంతమును ప్రకటించు వారలలో అనేకులు Big Bang మరియు Cosmic Dust ల వలన సమస్తము కలిగినవని చెప్పుదురు. ఈ సూత్రము లలోయున్న సమస్య ఏమంటే వారు అప్పటికే ఉనికి కలిగియున్న దేనితోనో ఆరంభిస్తారు. అయితే ఆ ఉనికి కలిగియున్నది ఎక్కడ నుండి వచ్చినది ? దానిని సృజించినదెవరు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి.

ఈ ప్రశ్నలకు జవాబిచ్చుటకు ఒక సిద్ధాంతమును వ్యాపింపజేయుచున్నారు. విద్యావేత్తలైన శాస్త్రజ్ఞులు ఈ విశ్వ మంతయు పరిపూర్ణాకారములో దానంతట అదే కలిగినదని ఇప్పుడు చెప్పుటకారంభిం చారు. కనీసం ఈ రీతిగ వారు సత్యానికి దగ్గరగా వచ్చారు. అయితే శూన్యమునుండి సమస్తమును కలిగెనని వారనుకొంటారు. గాని వారు దేవుని మాత్రం బయట వదిలేసారు.

సజీవమైన మనుష్యులను పోలిన బొమ్మలను ఈమధ్య తయారు చేయుచున్నారు. ఆ బొమ్మలను మనం వందలకొలది వేలకొలది సంవత్సరములు గమనించినను అవి జీవం కలిగి యుండ డానికి ఒక్క సెంటిమీటరు కూడ దగ్గరకు రావు. సరిగదా అవి కాలాన్ని బట్టి క్షీణిస్తాయి.

లేదా ఒక చిన్న మేకును తీసుకొని టేబిల్ మీద దాని యుంచితే, కొన్ని లక్షల సంవత్సరముల వరకు అది పొడవెక్కునా? లావెక్కునా ? బరువెక్కునా ? లేదా ఇంకో వస్తువువలె మార్పు జెందునా ? కానే కాదు. సరిగదా కాలాన్ని బట్టి క్షీణించియుండును.

ఇప్పుడొక నిజపరీక్ష : గాలి, వాతా వరణము, సూక్ష్మజీవులు ప్రవేశించని ఒక పరిపూర్ణ నిశీధమును సృజించి, దానికి ముద్ర వేసియుంచు. దానిలో నుండి ఒక పెద్ద పేలుడు సంభవించి మనం చూస్తూ యున్న విశ్వం ఉద్భవించడానికి ఎంతకాలం పడతాది ? యేమీ ఎరుగని, ఎప్పుడు లేని ఏదో ఒకటి దానికదే సృష్టించుకొని పరిపూర్ణవిశ్వంగా తయారవునా? అది సాధ్యమా ? ఏమిలేని దానిలో నుండి ఏదైనా కలుగునా ? ఆది శక్తి, సృష్టికర్త లేకుండా ఏమైనా సాధ్యమా ?


దీనిని ఆలోచించు : దేవుని యందలి మన విశ్వాసాన్ని వారు హేళన చేస్తారు. అయితే పరిణామ సిద్ధాంతీకులు చెప్పేదాన్ని విశ్వసించాలంటే ఏరకమైన విశ్వాసం అవుసరం?

- బెట్టీ ఛోట్

# బైబిలు నిజమా ?

## Is the Bible True ?

*- George DeHoff*



"ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" (2 పేతురు 1:21).

### నేను బైబిలును నమ్ముదును

దానిని విశ్వాసము వలన నేనంగీకరింతును. నేను మరణానంతరము జీవించుదునని అది బోధించుచున్నది. నేనొక శ్రేష్టమైన గృహమునకు వెళ్లదలచుకొంటిని, నాకంటె ముందు వెళ్ళిపోయిన మిత్రులను, బంధువులను కలిసికొనవలెనని నేననుకొనుచుంటిని. బైబిలు నిజమని నా చిన్నతనము నుండి నాకు బోధింపబడినది. గతంలో యున్న గొప్ప పురుషులు బైబిలును అంగీకరించిరి. దానిని నమ్మకుండుటకంటే నమ్ముటయే సులువు.

### నేను దేవుని నమ్ముదును

నాస్తికత్వము నిరూపింపబడలేదు. దేవుని లేడని తెలిసికొనుటకు ఒకడు సమస్తమును ఎరిగియుండవలెను. దేవునియందు నమ్మిక యుంచుట చాల యోగ్యమైనది. దేవుడు లేడని నమ్ముట చాల అయోగ్యమైనది. ఆయన ఉనికిని గూర్చి ఈ విశ్వమే సాక్ష్యమిచ్చు చున్నది. ప్రతియిల్లును ఏదైనా ఒకనిచే నిర్మింపబడి యున్నది. గడియారమును తయారు చేసిన జ్ఞాని అంటూ ఒకడున్నాడు. దేవుడు చేసిన వాటిని

బట్టి దేవుని గూర్చి మనమెరు గుదుము. ఆకాశమును, ప్రకృతిని మరియు ఒక పసిబిడ్డ ముఖమును ఒకసారి తిలకించి దేవుని పరికించుము. దీని యంతటి వెనుక ఒక గొప్ప నమూనాకారుడు (Designer), సాంకేతిక విజ్ఞాన కోవిదుడు ఉన్నాడు. దీని గత్యంతరము ఏమిటి ? నిరీక్షణ శూన్యము, జీవించుటకు గల లక్ష్యము సున్న. అది ఎంత భయంకరమైన నిర్జీవమైన దృశ్యమో!

దేవుని చూపించు, నేను నమ్మెదును అని చెప్పుచు కొందరు వాదించుదురు. నీ మెదడు చూపించు, అప్పుడు నీకు కొంత మెదడున్నదని నమ్మెదును ! గాలిని చూపించు అపుడు దానిని నమ్మెదును. మహాత్మగాంధిని చూపించు అప్పుడాయన జీవించాడని నేను నమ్మెదును. మనము ప్రాణాన్ని గాక దాని ఫలితములను చూచు చున్నాము. అట్లే నీ మెదడు యొక్కయు, గాలియొక్కయు, గాంధియొక్కయు పనిని మనము చూడగల్గుచున్నాము. దేవుడు చేసిన వాటిని బట్టి మనమాయనను చూడగల్గుదుము. ఆయన ఉనికిని గూర్చిన ఋజువులను ప్రతిచోట మనము చూచుచున్నాము.

కాలారంభము నుండి నిత్యత్వము వరకు బైబిలు మన మార్గదర్శియైయున్నది (కీర్త 119:105). అది ఎన్నడు నాశనము గావించబడదు (మత్తయి 24:35). ప్రతి సత్కార్యమునకు అది సంపూర్ణమైయున్నది (2 తిమో 3:16). అది దేవుని నుండి కలిగినది (హెబ్రీ 1:1,2). అది మానవుని ఆద్యంతములను, అతని కృషిని, గమ్యమును బయలుపరచుచున్నది. మరో గ్రంథ మేదియు వీటిని బయలుపరచలేదు. అది కాల పరీక్షలను జయించినది. వోల్‌టయర్, పేయిన్, ఇంగెరుసాల్ లాంటి వ్యక్తులు దానిని నాశనము చేయబూని విఫలులైరి.

బైబిలు 40 మంది లేఖకులచే 1600 సంవత్సరములలో వ్రాయబడెను. అది ఒకే సంపుటియైనను దానిలో 39 పుస్తకములు గల పాత నిబంధన, 27 పుస్తకములు గల క్రొత్త నిబంధన యున్నది. దాని లేఖకులలో రాజులు, గొల్లలు, సైనికులు, జాలరులు, వ్యవసాయకులు కలరు. అది రాజభవనము లలోను, గొల్లల గుడారములలోను, చెరసాల గదులలోను వ్రాయబడెను. బైబిలు లేఖ కులు అందున్న వ్యక్తుల మంచి చెడులను రెంటిని గూర్చి తెలియచేసిరి. అబ్రాహాము, నోవహు, దావీదు, మోషే, పేతురులాంటి వారిని గూర్చి ఉదాహరణగా ఆలోచించుము. ఆయా వ్యక్తులలో ఎన్ని వ్యత్యాసములున్నను బైబిలు అంతయు ఒకే గ్రంథమైయున్నది. దానిలో స్వవిరుద్ధ సంగతులేమీ లేవు.

దాని నైతిక ప్రభావము దేశ దేశాలకు ప్రబలియున్నది. నాగరికత పయనించ వలసిన త్రోవను అది చూపించినది, మానవ

స్వాతంత్ర్యమునకు మద్దతు ఈయబడినది. కృషియే గౌరవమనే సంగతి గుర్తించబడినది. కళాసాహిత్యములు విద్య మొదలగునవి విస్తరించబడెను. దీనియంతటికిని తప్పక ఒక కారణముండవలెను. అదేమంటే బైబిలు దేవుని నుండి కలిగెను !!!


**బైబిలురక్షణ సంకల్పమును బయలు పరచుచున్నది.**

"మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానము కలిగెను. ఆదాము నందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, అలాగుననే క్రీస్తునందు అందరు బ్రతికింపబడుదురు" (1 కొరింధి 15:21-22). ఏదేను నుండి పరదైసు వరకు చెప్పబడుచున్న కథ అది. కథలన్నిటికంటే ప్రఖ్యాతిగాంచినట్టిది. అది మర్త్యుడగు మానవుడు ముందెన్నడు విననట్టి గొప్ప వర్తమానము. క్రీస్తు రక్తము ఇమిడియున్న ఈకథలో మానవుడు రక్షింపబడవలెనంటే క్రీస్తు నందు విశ్వాసముంచవలెనని (యోహా 8:24), మారుమనస్సు పొందవలెనని (లూకా 13:3), క్రీస్తును ఒప్పుకొనవలెనని (రోమా 10:10), మరియు బాప్తిస్మము పొందవలెనని బయలుపరచబడియున్నది (అ.కా. 2:38).

**తీర్పు తీర్చు స్థాయి అది**

"మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడి యుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను; ఆ గ్రంథముల యందు వ్రాయబడి యున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందిరి" (ప్రక 20:11,12). ఆ దినమందు ఒక్కొక్కరి పేరు పిలువబడు చుండగా మనందరము అక్కడయుందుము. ఇప్పుడు బైబిలులో ఏమి వ్రాయబడి యున్నదో అపుడు కూడ అదే వ్రాయబడి యుండును. దాని పరిశుద్ధ ఆజ్ఞల యెడల మనకున్న భావమును బట్టి మనందరి నిత్యగమ్యము నిర్ణయించబడును.

బైబిలు దాగలి వంటిది. గత సాయం సమయమున కంసాలవాని గుమ్మము దగ్గరనుండి వెళ్ళుచు వాని దాగలి నుండి వచ్చు ధ్వనిని వింటిని. లోపలికి తొంగిచూచి అనేక సంవత్సరముల కాలమునుండి వాడబడి అరిగిపోయిన సుత్తెలు నేలమీద పడియుండుట చూచితిని. "ఇన్ని సుత్తెలను పడగొట్టుటకు నీవు ఎన్ని దాగళ్ళు (anvils) వినియోగించితివి ? యని నేనతనిని అడిగితిని'. 'ఒకే ఒక్కటి ! దాగలి సుత్తెలను అరుగగొట్టి పడగొట్టును కదా' యని అతడు ప్రశ్నించు చూపుతో జవాబిచ్చెను. అట్లే దేవుని వాక్యమనే దాగలిపై సందేహాశీలుల దెబ్బలు తరములబడి పడుచునే యున్నవి. పడుచున్న దెబ్బల శబ్దము వినబడుచున్నను,



దాగలికి హాని యేమియును కలుగలేదు. గాని సుత్తెలు పడిపోయెను అని నేననుకొంటిని".

బైబిలులో...

బైబిలులో దేవుని చిత్తము, మానవుని స్థితి, రక్షణ మార్గము, పాపుల నాశనము, విశ్వాసుల సంతోషము బయలుపరచబడి యున్నవి. దాని బోధ పరిశుద్ధమైనది. ధర్మవిధులు బద్ధమైనవి. దాని చరిత్రలు యదార్ధములు, దాని నిర్ణయములు స్థిరములు. జ్ఞానివగుటకు దానిని చదువుము. సురక్షితుడవగుటకు దానిని విశ్వసించుము. పరిశుద్ధుడవగుటకు దానిని పాటించుము. నిన్ను నడిపించుటకు దానిలో వెలుగు, పోషించుటకు ఆహారము, సంతోషపెట్టుటకు ఆదరణయు ఉన్నది. అది ప్రయాణీకుని మార్గదర్శి, యాత్రికుని దండము, నావికుని దిక్సూచి, సైనికుని ఖడ్గము, క్రైస్తవుని రాజశాసనము. దానిలో పరలోకము తెరువబడెను. నరక ద్వారములు కనుపరచబడెను. క్రీస్తు దాని గొప్ప అంశము, మనమేలు దాని సంకల్పము మరియు దేవుని మహిమయే దాని ధ్యేయము. అది మన మనస్సులో నింప బడవలెను. హృదయమును ఏలవలెను. మన పాదములను నడిపించవలెను.

దానిని నెమ్మదిగా, జాగ్రత్తగా, ప్రార్థన పూర్వకముగా చదువుము. అది సంపదల గని, ఆత్మకు ఆరోగ్యము, ఆనందనది. అది ఇక్కడ ఈ జీవితంలో నీకీయబడినది, తీర్పులో తెరువబడును మరియు నిత్యము స్థిరముగా యుండును. దానిలో అత్యున్నతమైన బాధ్యత, అత్యుత్తమ పరిశ్రమకు ఫలితము ఇమిడియున్నవి. మరియు దాని విషయములను అలక్ష్యము చేయువానినది ఖండించుచున్నది.

- జార్జి డిహోఫ్

# పరీక్షించుమని బైబిలు నిన్ను కోరుచున్నది

## The Bible invites your Investigation

*- Charles Pugh III*


చరిత్రకారుడైన లూకా బెరెయలోని ప్రజలను గూర్చి యిట్లు వ్రాసాడు. "వీరు థెస్సలోనికయలో ఉన్నవారికంటె ఘనులై యుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి పౌలును, సీలయును చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని ప్రతిదినము లేఖనములు పరిశోధించుచు వచ్చిరి'' (అపో.కా. 17:11).

యేసుక్రీస్తు మతమును ప్రజలు పరిశోధించాలని అది ఎల్లవేళలా కోరుచున్నది. అట్టి పరిశోధనను అది అభినందించినది, యదార్ధ హృదయముతో క్రైస్తవ్యాన్ని పరిశోధించిన వానికి దాని సత్యము మరింత విశదమగును.

చరిత్రను బట్టి చూస్తే కొందరు యేసును గూర్చి శంకించేవారు, విశ్వసించే వారు ఉంటారు. అయితే యదార్ధ హృదయంతో పరీక్షించేవారు తప్పక విశ్వాసులవుతారు. డెన్మార్కులో 18వ శతాబ్దములో యున్న ఆ దేశపు ప్రధానమంత్రి నాస్తికుడై యుండి నాస్తికత్వాన్ని వ్యాపింపబూనుకొన్నాడు. అయితే అతడు క్రైస్తవ రుజువులను పరీక్షింపబూనుకొనగా అతని సంశయములన్నీ పటాపంచలై క్రైస్తవుడయ్యాడు. అతడిట్లు చెప్పాడు. "క్రైస్తవ్యము అంతబలమైన రుజువులపై ఆధారపడి యున్నదని నేనెన్నడు అనుకోలేదు. ప్రశాంతముగా వాటిని పరీక్షించి అవి సాటిలేనివని గ్రహించాను. ఎవరైనను సమయాన్ని వెచ్చించి వాటిని పరీక్షిస్తే వారు కూడ సత్యమును గ్రహించగలరు. వాటిని పరీక్షించే కొలదీ క్రైస్తవ్యముపై చేసే నిందారోపణలు ఎంతో అన్యాయమైనవని నేను నమ్ముచున్నాను''.

దాన్ని పరీక్షించుమనే ఆహ్వానం యింకా అట్లే యున్నది. "వ్యాజ్యెమాడుడని యెహోవా అనుచున్నాడు. మీ రుజువు చూపించుడని యాకోబురాజు చెప్పుచున్నాడు'' (యెషయా 41:21). "రండి మన వివాదము తీర్చుకొందము'' అని యెహోవా సెలవిచ్చుచున్నాడు (యెషయా 1:18)

-చార్ల్స్‌పగ్



# బైబిలు - నీవు
## You and the Bible

*- Bobby Key*

బైబిలును కొంతమట్టుకు నమ్ముచున్నామని కొందరు చెబుతారు. అయినను బైబిలు ఒక్కటి మాత్రమే ఆత్మీయ విషయాల్లో పరిపూర్ణమార్గదర్శియని అనేకులు నమ్మారు. కొందరు బైబిలు సత్యము కాదంటారు. మరికొందరు దేవుని సేవించడానికి కావలసిన సత్యం అంతా దానిలో లేదంటారు. అందువలన ప్రజలు ప్రమాణ పుస్తకములను తయారు చేసుకొన్నారు.

బైబిలును మనం విశ్వసించకపోతే అది మనకు సహాయం చేయదు. "వారికి ప్రకటింప బడినట్లు మనకును సువార్త ప్రకటింప బడెను. గాని వారు వినినవారితో విశ్వాసము గలవారై కలసియుండలేదు గనుక విన్న వాక్యము వారికి నిష్ప్రయోజనమైన దాయెను" (హెబ్రీ 4:2). "సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెర్రితనముగాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి... సువార్త ప్రకటన యను వెర్రితనము చేత నమ్మువారిని రక్షించుట దేవుని దయా పూర్వక సంకల్పమాయెను" (1 కొరింథీ 1:18,21).

బైబిలు సత్యమేయని తన్ను గూర్చి చెప్పుకొనుచున్నది. క్రీస్తులో మనం పరిపూర్ణులమగుటకు మనం తెలిసికోవలసిన దంతా విశ్వసించవలసినదంతా, చేయవలసిన దంతా దానిలో యున్నది (2తిమోతి 3:15-17).

చదవకుండా విడిచిపెట్టబడిన బైబిలు ఎవరికీ ప్రయోజనము కాదు. దేవుని వాక్యమును విని దాని ప్రకారం చేయకుండిన యెడల నీ యాత్మ రక్షింపబడదు. దిగువ సంగతులు జాగ్రత్తగా పఠించుము.

దేవుని వాక్యము పవిత్రమైనది. దానికి విధేయులైన వారిని మాత్రమే అది పవిత్రపరచును (1 పేతురు 1:22).

దేవుని వాక్యము పరిపూర్ణమైనది. దానిని జరిగించు వారినే అది పరిపూర్ణులుగా చేయును (యాకోబు 1:22-25).

దేవుని వాక్యము శక్తియైయున్నది. దానిని విశ్వసించి లోబడువారినే అది రక్షించుటకు శక్తి గలది (రోమా 1:16).

దేవుని వాక్యము నిత్యము నిలుచును, అయితే దేవుని చిత్తము జరిగించు వారే నిత్యము నిలుచుండునట్లు అది చేయును (1 యోహాను 2:17, మత్త 7:21).

దేవుని వాక్యము జీవమైయున్నది. దాని ప్రకారము జీవించు వారికే అది జీవమును ప్రసాదించును (యోహాను 3:3-8, లూకా 8). దేవుని వాక్యము సంపూర్ణమైనది. అయితే మన విశ్వాసము, క్రియలు దానికనుగుణం గా యుంటే అది మనలను సంపూర్ణులుగా చేయును (2 తిమో 3:16,17).

చదువరీ బైబిలును గూర్చి నీవు బాకీ పడి యున్నావు. పౌలు యొక్క హెచ్చరికను బట్టి "సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింప నియ్యుడి" (కొలస్స 3:16). దేవుని వాక్యమును ఇప్పుడు చులకనగా చూస్తే అంత్య దినమందు అదే మనకు తీర్పు తీర్చునను సంగతి జ్ఞాపకముంచుకొనుము (యోహాను 12:48).

- బాబీకీ

# What Is That in Thy Hand ?

What are you holding, Moses?
Only a shepherd's rod,
A simple staff for humble toil,
But wonderously used by God.

And you, O psalmist David,
What are you holding now?
A sling and stones from a babbling brook
To make a giant bow.

A widow at the offering box,
By poverty distressed,
Her sacrifice, just two small coins,
Seen of God and blessed.

What's that in your hand, Christian?
What do you possess?
Tho' great or small may be its worth
The Lord its use can bless.

—Carol Richardson

# క్రొత్త నిబంధనలో క్రీస్తు
## Christ in the New Testament



మత్తయి సువార్తలో ఆయనయూదుల రాజు. మార్కులో ఆయన దేవుని సేవకుడు. లూకాలో ఆయన పరిపూర్ణ మనుష్య కుమారుడు. యోహానులో ఆయన దేవుని కుమారుడు.

అపొస్తులుల కార్యములలో ఆయన ఆరోహణుడైన ప్రభువు.

రోమా పత్రికలో ఆయన మన నీతి. 1 కొరింధీయులలో ఆయన మృతులలోనుండి లేచిన ప్రధమ ఫలము. 2 కొరింధీయులలో ఆయన మన కోసము చేయబడిన పాపము. గలతీయులలో ఆయన ధర్మశాస్త్రమునకు సమాప్తి. ఎఫెసీయులలో ఆయన మన యుద్ధ కవచము. ఫిలిప్పీయులలో ఆయన మన ప్రతి అవసరమును తీర్చు దేవుడు. కొలస్సీయులలో ఆయన అన్నిటికంటే పైగా యున్నవాడు. 1 థెస్సలొనికయులలో ఆయన తిరిగి వచ్చుచున్న ప్రభువు. 2 థెస్స లోనికయులలో ఆయన కరుణాచిత్తుడైన న్యాయాధిపతి. 1 తిమోతిలో ఆయన మన మధ్యవర్తి. 2వ తిమోతిలో ఆయన కిరీటముల ప్రదానకర్త. తీతుకులో ఆయన మనగొప్ప దేవుడు, రక్షణకర్త. ఫిలేమోనులో ఆయన తండ్రితో పాలివాడు.

హెబ్రీ పత్రికలో ఆయన విశ్వాసులకు విశ్రాంతి. ధర్మశాస్త్ర ఛాయల నిజస్వరూపము. యాకోబులో ఆయన జ్ఞాన ప్రదాత. 1 పేతురులో ఆయన పాత నిబంధన ప్రవచనముల సారాంశము. 2వ పేతురులో ఆయన దీర్ఘశాంతముగల రక్షకుడు. 1యోహానులో ఆయన జీవవాక్యము. 2వ యోహానులో ఆయన క్రీస్తు విరోధియొక్క గురి. 3వ యోహానులో ఆయన శరీర ధారియైన సత్యము. యూదా పత్రికలో ఆయన విశ్వాసియొక్క నిరీక్షణ.

ప్రకటన గ్రంధములో ఆయన విజేయుడైన దేవుని గొర్రెపిల్ల !

*- The words of Truth*

# యేసు యొక్క హృదయంలోనికి

## Into the Heart of Jesus

*- Michael King*

యేసు యొక్క హృదయంలోనికి అంటే అర్థం ఏమిటి ? దేవుని హృదయానికి దగ్గరగా యుండుటకు యేసు హృదయం లోనికి అంటే ఏమిటి ?

మానవుని హృదయం అతని మనో భావాల స్థావరం. అది అతని ఆలోచనల కేంద్రం, ప్రవర్తన కేంద్రం. మానవుడు దేవుని హృదయానికి దగ్గరగా, యేసు హృదయం లోనికి ప్రవేశించడానికి ముందు వారి హృదయాల సమ్మేళనం అవసరం. ఒకరి యింటిలో ప్రవేశించడానికి ముందు ఆహ్వానం అంగీకారం వుండాలి. ఈ సత్యాన్ని యాకోబు ఇట్లు చెప్పుచున్నాడు. "కాబట్టి దేవునికి లోబడి యుండుడి. అపవాదిని ఎదిరించుడి. అప్పుడు వాడు మీయొద్ద నుండి పారిపోవును. దేవుని యొద్దకు రండి, అప్పుడాయన మీ యొద్దకు వచ్చును. పాపులారా మీ చేతులను శుభ్రము చేసికొనుడి, ద్విమనస్కులారా మీ హృదయములను పరిశుద్ధపరచుకొనుడి" (యాకో 4:7-8).

భూసంబంధమైన వాటిపై మన మనస్సుంటే దేవుని సన్నిధానమునకు చేరే అవకాశము లేదు. మనం పైనున్న వాటినే వెదకాలి. అక్కడ క్రీస్తు దేవుని కుడి పార్శ్వమున ఆశీనుడై యున్నాడు (కొలస్స 3:1-3). మనం దేవుని హృదయానికి దగ్గరగా యుండాలంటే మన కోరికలు ఆయన చిత్తాను కనుగుణంగా యుండాలి. అందువలననే యెషయా ఇట్లు చెప్పాడు. "మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను. గనుక ఆయన ఆలకింపకున్నాడు (యెషయా 59:2). మానవుని హృదయంలో మూడవ వ్యక్తియైన సాతానుకు చోటిచ్చుట వలన దేవునికి మానవునికి మధ్య వివాదము ఏర్పడెను (ఆదికా 3:15). శరీరానుసారమైన మనస్సుండుటవలన అదే శత్రుభావము నేటికిని గోచరమగుచున్నది (రోమా 8:7).

పాపమును దేవుడు ఘోరంగా ఖండించుటవలన మానవుడు బయటకు త్రోలి వేయబడ్డాడు. దేవునిచే విసర్జింపబడ్డాడు. దుర్మార్గులారా, నా యొద్ద నుండి పొండని ఆయన హెచ్చరించుచున్నాడు. భక్తిహీనత మానవుని దేవుని నుండి వేరు చేయును. నీతి, అవినీతి ఎన్నడు కలియవు. ఈ

రెంటి మధ్య కొట్టుమిట్లాడుచున్న కొరింథీయులను దేవుడు "మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి. అపవిత్రమైన దానిని ముట్టుకుడి" యని హెచ్చరించారు (2కొరింథీ 6:17).

దేవునికి దగ్గరగా యుండాలంటే అపవాదినుండి, వాని క్రియల నుండి విడిపోవాలి. దేవునితో సత్సంబంధమునకు ముంగుర్తుగా ఈలోకాశలను, పాపమును, అపవాదిని విసర్జించాలి. ఒకే మనుష్యుడు ఇద్దరు యజమానులకు సేవ చేయలేడని మన ప్రభువు బోధించారు (మత్తయి 6:24). యేసు యొక్క హృదయంలోనికి ప్రవేశింప గోరువారు ఆయన ప్రేమను తమ ప్రేమగా ఆయన విలువలను తమ విలువలుగా చేసుకోవాలి. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" అని ఆయన చెప్పెను (యోహాను 14:15).

"మనము కూడ ప్రతిభారమును, సులువుగా చిక్కులు పెట్టు పాపమును విడిచి పెట్టి విశ్వాసమునకు కర్తయు దానికొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము" (హెబ్రీ 12:1-2). యేసు ఒక శ్రేష్టమైన నిబంధనకు కర్తయైయున్నాడు. దాని ద్వారా ఇప్పుడు మనము దేవుని యొద్దకు చేరుదుము (హెబ్రీ 7:19-22). "నేను భూమి మీద నుండి పైకెత్తబడిన యెడల అందరిని నా యొద్దకు ఆకర్షించుకొందునని"యేసు చెప్పెను (యోహాను 12:33).

మానవుడు యేసుయొద్దకు ఆకర్షింప బడాలని ఆయన బలముగా కాంక్షించెను. అందువలన "ప్రయాసపడి భారము మోసి కొనుచున్న సమస్తమైన వారలారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతునని"ఆయన చెప్పెను (మత్తయి 11:28).

"ఇదిగో నేను తలుపు నొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము. నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనమందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతో కూడ నా సింహాసనమందు కూర్చుండనిత్తును" (ప్రకటన 3:20-21). మనం ఆయన సొత్తయిన ప్రజలుగా, పరిశుద్ధజనముగా, ఏర్పరచబడిన వంశముగా ఆయన గుణాతిశయములను ప్రచారము చేస్తుయుంటేనే ఇంత గొప్ప అనుభూతి మనకు కలుగును.

ఆయన నీ యొద్దకు రావాలంటే, నీవాయన యొద్దకు రావాలి !

- మైకెల్ కింగ్

# సాధువైన మృదువైన యేసు

## Jesus, Meek and Gentle


*- Rick Cunningham*

యేసు మృదువైన వాడు, సాధువు. "మీలో పాపము లేనివాడు మొదట ఆమెపై రాయి వేయవలెనని" ఆయన చెప్పెను. "మీ శత్రువులను ప్రేమించుడి; మిమ్మును హింసించువారి కొరకు ప్రార్థించుడి"యని ఆయన బోధించెను. "సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించు కొందురు" అని ఆయన చెప్పెను. మరియు ఆయన సిలువ వేయబడుచుండగా, "తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు గనుక వీరిని క్షమించుమని" ఆయన ప్రార్థించెను.

యేసు సాత్వికుడైన వారని యెషయా ప్రవచించాడు. "ఈయన నలిగిన రెల్లును విరువడు, మకమకలాడుచున్న అవిసెనారను ఆర్పడు. ఈయన నామమందు అన్యజను లందరు నిరీక్షించెదరు" అని అతడు పరిశుద్ధాత్మావేశము వలన ప్రవచించాడు (మత్త 12:20). యేసు ఎంత సాత్వికుడంటే నలిగిన రెల్లు, మకమకలాడు అవిసెనార ఆయన చేతిలో క్షేమముగానే యుండును.

అయితే యేసు, అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, విషసర్పము లారా, మీరునరక శిక్షను ఎట్లు తప్పించు కొందురు ? అని కూడ బోధించారు. పేతురును చూచి ఒక సందర్భములో "సాతానా పొమ్ము" "నీవు దేవుని సంగతు లను గాక మనుష్యుల సంగతులను లెక్కపెట్టుచున్నావని" చెప్పారు. యేసు యొక్క కఠిన బోధను విని కొందరు శిష్యులు ఆయనను విడిచి వెళ్ళిపోగా, మీరు కూడ వెళ్ళిపోవుదురా? అని తన అపోస్తులుల నాయన అడిగారు (యోహాను 6:60).

యేసు సాత్వికుడు, మృదువైనవాడు గాని ఆయన పిరికితనానికి చోటియ్యలేదు. సత్యము ఒక్కోసారి కరకుగానే యుంటాది. ఒక్కోసారి ఖండిస్తాది. గద్దిస్తాది. ఆత్మల రక్షణార్థము సత్యము అత్యవుసరము. సాత్వికుడైన యేసు అత్యవుసరమైన సత్యాన్ని పలికారు.



సాత్వికుడైన యేసువలె సత్యమును పలుకుటకు యేసు మనకు సహాయం చేయునుగాక!

- రిక్ కన్నింగమ్

# సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము

## We preach Christ Crucified

*- Ron Bryant*

సువార్తకు క్రీస్తు సిలువ కేంద్రమై యున్నది. మానవుని పాపముల కొరకు క్రీస్తు సిలువపై మృతిజెందెనను వాస్తవముపై విమోచన పథక మంతయు ఆధారపడి యున్నది. అయినను మొదటి శతాబ్దములో సిలువను గూర్చిన ప్రకటన వెర్రితనముగా యుండెను. ఆకాలమందు సిలువవేయ బడిన మెస్సీయాను గూర్చి అటు యూదులు ఇటు అన్యజనులు అభ్యంతరపడేవారు. అదంతా స్వవిరుద్ధముగా యున్నట్లు వారు తలంచేవారు.

సిలువ వేయబడిన మెస్సీయను గూర్చి ప్రకటిస్తే యూదుల దురభిమాన ద్వేషమును రెచ్చగొట్టి వివాదమును ఆహ్వానించినట్లే యుండెను (అపో.కా. 26:33). యూదులు విజయోత్సహముతో వచ్చు మెస్సీయను, అద్భుతములతో వచ్చు వానిని గూర్చి ఎదురు చూచారు. ఆయన వచ్చి దావీదు యొక్కయు సొలొమోను యొక్కయు ఔన్నత్యమును పునరుద్ధరించునని వారాశించారు. సిలువ వలన యేసు మెస్సీయ కాదని యూదుడనుకొన్నాడు. అయితే ఈ విషయాన్ని గూర్చి యూదుడు చాలమట్టుకు నేర్చుకొనవలసియున్నది. యూదులు సూచక క్రియను కావాలన్నారు. గాని ఆయనను గూర్చిన సూచనను గుర్తించుటకు వారు కండ్లు తెరువవలసి యున్నది. (రోమా 1:3-4).

అన్యజనులు కూడ కొంత నేర్చుకొన వలసియున్నది. ఏ క్రొత్త పద్ధతినైనా పరీక్షించ డానికి వారు సిద్ధపడియున్నారు. గాని వారిని క్రీస్తు నొద్దకు నడిపింపగల వివేకము లేకయుండిరి. యూదులు, అన్యజనులు కూడ సిలువ వేయబడిన క్రీస్తు నంగీకరించు టలో తాము ముందుగా ఏర్పరచుకొనిన అభిప్రాయములు వారికి అడ్డుగా వచ్చెను.

అయితే యూదులను సంతోషపెట్ట డానికి యేసు జయవీరుడని ప్రకటింపబడ లేదు. ఆయన వేదాంతియని చెప్పి అన్యులను సంతోషపెట్టలేదు. గాని ఆయన సిలువ వేయబడిన నజరేయుడని ప్రకటింపబడెను.

సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటిం చుట మానవుని వలననైనది కాదు. అది దేవుని వలన నైనది ! మానవుని రక్షణార్థము దేవుని యొక్క విశిష్ట సంకల్పము సిలువలో బయలుపడెను. దేవుని యొక్క శక్తి, జ్ఞానము మానవాలోచనలకు అతీతముగా దానిలో కనబడును (1 కొరింథీ 1:18-31; రోమా 1:16-17). రక్షింపబడుచున్నవారికి అది దేవుని శక్తియు, జ్ఞానమునైయున్నది.

-రాన్ బ్రాయన్ట్

# బలమైన అద్భుతములపై క్రైస్తవ్యము ఆధారపడియున్నది

## Christianity is based upon valid Public Miracles

*- Roger E. Dickson*

మానవ కల్పితమతములు బహిరంగముగా జరుగని నకిలీ అద్భుతములపై ఆధారపడియుంటాయి. ఈ విషయంలో లూకా అపొస్తలుల కార్యముల గ్రంథములో క్రైస్తవ్యారంభము, అభివృద్ధిని గూర్చి పట్టజాలనన్ని రుజువులనిచ్చాడు. కొంతమంది ఆరోపించుకొను అద్భుతములపై అది ఆధారపడియుండలేదు. చాందసులైన కొందరు రహస్యముగా జరిగినవని ఆరోపించుకొను అద్భుతములపై అది ఆధారపడియుండలేదు. ప్రకృతికి అతీతముగా జరిగించబడి నిరూపింపబడిన అద్భుతములను గూర్చిన ఋజువులు పట్టజాలనన్ని యున్నవి. యేసు యొక్కయు, అపొస్తలుల యొక్కయు అద్భుతములు ఎక్కడో రహస్య స్థావరంలో జరుగలేదు. రాజైన అగ్రిప్పయెదుట అపొ. పౌలు యిట్లు చెప్పాడు. "రాజు ఈ సంగతులెరుగును గనుక అతని యెదుట నేను ధైర్యముగా మాటలాడుచున్నాను; వాటిలో ఒకటియు అతనికి మరుగై యుండలేదని రూఢిగా నమ్ముచున్నాను, ఇది యొక మూలను జరిగిన కార్యము కాదు" (అపొ.కా. 26:26).

యేసు ద్వారా గాని, అపొస్తలుల ద్వారా గాని చేయబడిన అద్భుతములు ఒక మూలన జరుగలేదు. అందువలన ఆవర్తమానికుడు దైవానమతి పొందినవాడని అవి రుజువు పరచినవి. అట్టి అద్భుత క్రియలు నిరాకరించబడలేనివి. అందువలన మనం యేసును గూర్చి, ప్రజలలో ఆయనకు కలిగిన స్పందనను గూర్చి మనం ఒక నిర్ణయాన్ని గైకొనాలి. ఆయన తన్ను గూర్చి యేమి చెప్పుకొనెనో దానిని మనం అంగీకరించిన యెడల, మన జీవితంలో అదే స్పందనను ఆయన కలుగజేస్తారు.

**యేసు యొక్క అద్భుతములను అందరు పరికించారు :**

క్రైస్తవ్యము యొక్క పునాది యేసేయని శిష్యులు వక్కాణించారు. ఈ యేసు దేవుడని ఆయన చేసిన అద్భుతములు నిరూపించాయి. పేతురు ఇట్లు చెప్పాడు : "ఇశ్రాయేలు వారలారా, యీ మాటలు వినుడి, దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్యములను సూచక క్రియలను మీ మధ్యన చేయించి ఆయనను తన వలన మెప్పుపొందిన వానిగా

మీకు కనబరచెను, ఇది మీరే ఎరుగుదురు." (అపొ.కా. 2:22). యెరూషలేములో పేతురు మాటలను వినిన ప్రజలు యేసు తమ మధ్య గొప్ప అద్భుతకార్యములు చేసెనని ఎవరు కాదనలేదు. "అదేమనగా దేవుడు నజరేయుడైనయేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు అపవాదిచేత పీడింపబడిన వారినందరినీ స్వస్థపరచుచు సంచరించుచుండెను" (అపొ.కా. 10:38).

**పెంతెకొస్తునాటి అద్భుతము యెరూషలేము పట్టణమునకు రుజువు చేయబడెను:**

పెంతకొస్తు దినమున "వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా వారు (అపొస్తలులు) కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్ని జ్వాలల వంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మవారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి" (అపొ.కా. 2:1-4). "ఆ కాలమున ఆకాశము క్రిందనుండు ప్రతిజనములోనుండి వచ్చిన భక్తిగల యూదులు యెరూషలేములో కాపురముండి, ఈ శబ్దము కలుగగా జనులు గుంపులుగా కూడివచ్చి ప్రతి మనుష్యుడు తన తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి" (2:5-6). ఈ గొప్ప శబ్దమును యెరూషలేములో అనేకులు వినిరి. అపొస్తలులు మున్నెన్నడు నేర్చుకొనని వేర్వేరు భాషలలో మాటలాడుట ప్రజలు వినిరి (2:7:8). ఈ యద్భుత ఆరంభము రహస్యముగా జరిగినది కాదు. దానిని అందరు ఎరుగుదురు.

**యెరూషలేములో కుంటివాడు స్వస్థత నొందిన అద్భుతాన్ని అందరు ఎరుగుదురు:**

ఒక ప్రయోజనం నిమిత్తం అద్భుతములు చేయబడెను. అపొ.కా. 3వ అధ్యాయము వరకు యెరూషలేము దేవాలయము దగ్గర నున్న కుంటివాడు యేసుచేత స్వస్థతనొందకుండ ఎందుకు విడిచిపెట్టబడెనో మనకు తెలియదు. గాని ఒకరోజు మూడు గంటలకు ప్రార్థన కాలమున పేతురు యోహానులు అతనికి "నజరేయుడైన యేసు నామమున నడువుమని చెప్పిరి" (3:7). "వెంటనే వాని పాదములును, చీలమండలును బలము పొందెను. వాడు దిగ్గున లేచి నిలిచెను; నడుచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితో కూడ దేవాలయము లోనికి వెళ్లెను" (3:7-9). యిది ప్రజలందరు చూచి జరిగిన దానిని గూర్చి విస్మయముతో నిండి పరవశులైరి. ఈ అద్భుతము ద్వారా


వేలకొలది ప్రజలకు సువార్త చెప్పే తరుణము పేతురుకు లభించెను. తద్వారా పేతురు యోహానులు యేసు యొక్క బలమైన వర్తమానికులుగా స్థిరపరచబడిరి.

**అద్భుతముల వలన అపొస్తలుల సాక్ష్యము అందరికీ రుజువుపర్చబడెను :**

దేవుని యొక్క శక్తి అపొస్తలులకు వాగ్దానము చేయబడెను. "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు" అని యేసు వారికి వాగ్దానము చేసెను (అపొ.కా. 1:8). అపొస్తలుల కార్యములలో ఈ శక్తిని వారిక్రియలలో ఎక్కువ మనం గమనించ గలము. క్రైస్తవ్యారంభము నుండి అపొస్తలులు దేవుని వర్తమానికులని నిరూపించబడినది. పెంతెకొస్తునాటినుండి "ప్రతివానికి భయము కలిగెను మరియు అనేక మహత్కార్యము లును సూచక క్రియలును అపొస్తలుల ద్వారా జరిగెను" (2:43). "ప్రజల మధ్య అనేక సూచక క్రియలును మహత్కార్యములను అపొస్తలుల చేత చేయబడుచుండెను" (5:12). కడమ (శిష్యులలో) వారిలో ఎవడును వారితో కలసికొనుటకు తెగింప లేదుగాని ప్రజలు వారిని ఘనపరచుచుండిరి (5:13). దేవుని యొక్క ఇంత గొప్ప అద్భుత సాక్ష్యము వలన "పురుషులును, స్త్రీలును అనేకులు మరి ఎక్కువగా విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి" (5:14). "అందుచేత పేతురు వచ్చుచుండగా జనులు రోగులను వీధులలోనికి తెచ్చి వారిలో ఎవని మీదనైనను అతని నీడయైనను పడవలెనని మంచముల మీదను పరుపుల మీదను వారిని ఉంచిరి. మరియు యెరూషలేము చుట్టూ నుండు పట్టణముల జనులు రోగులను అపవిత్రాత్మల చేత పీడింపబడిన వారిని మోసికొని కూడివచ్చిరి. వారందరు స్వస్థతనొందిరి (4:15, 16).

నేడు మనం స్వయంగా అద్భుతము లను పరికించే అనుభవం లేకపోయినను, వారిని పరికించిన వారి సాక్ష్యము మన కున్నది. అందువలననే లూకా క్రైస్తవ్యము యదార్థ మనే వాస్తవాన్ని చాటుచు అపొస్తలుల కార్యముల గ్రంథమును వ్రాసాడు.

- రోజర్ డిక్సన్




# పేతురు యొక్క విశ్వాసము
## Peter's Faith

*- O.P. Baird*

యేసు ఎవరు ?

యేసు బహిరంగ పరచర్య ఆరంభింపక ముందు ఆయన యొక్క మార్గము సరాళము చేయుటకు దేవుడు ముందుగా బాప్తిస్మ మిచ్చు యోహానును పంపెను. "దేవుని రాజ్యము ఆసన్నమైయున్నది; మారు మనస్సు పొందుడి'' యని అతడు ప్రకటించాడు. (మత్తయి 3:1-6).

"ప్రజలందరును బాప్తిస్మము పొందినప్పుడు యేసు కూడ బాప్తిస్మము పొంది ప్రార్థన చేయుచుండగా ఆకాశము తెరువబడి పరిశుద్ధాత్మ శరీరాకారములో పావురమువలె ఆయన మీదికి దిగివచ్చెను. అప్పుడు- నీవు నా



ప్రియకుమారుడవు. నీయందు నేనానందించు చున్నానని యొక శబ్దము ఆకాశమునుండి వచ్చెను (లూకా 3:21-22).

యేసు బాప్తిస్మము పొందకముందు యోహాను ఆయనను ఒక నీతిగల మనుష్యుడని మాత్రమే ఎరుగును గాని మెస్సీయ యని ఎరుగడు.

"మరియు యోహాను సాక్ష్యమిచ్చుచు ఆత్మ పావురమువలె ఆకాశమునుండి దిగి వచ్చుట చూచితిని; ఆ ఆత్మ ఆయన మీద నిలిచెను. నేను ఆయనను ఎరుగనైతిని గాని నీళ్లలో బాప్తిస్మమిచ్చుటకు నన్ను పంపినవాడు - నీవెవనిమీద ఆత్మదిగి వచ్చి నిలుచుట చూతువో ఆయనే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడని నాతో చెప్పెను. ఈయనే దేవుని కుమారుడని తెలిసికొని సాక్ష్యమిచ్చితిని." (యోహాను 1:32-34)

### పేతురు రక్షకుని కలసికొనుట

"మరునాడు మరల యోహాను అతని శిష్యులలో ఇద్దరును నిలుచుండగా అతడు నడుచుచున్న యేసువైపు చూచి ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల అని చెప్పెను. అతడు చెప్పిన మాట ఆ యిద్దరు శిష్యులు విని యేసును వెంబడించిరి. యోహాను మాట విని ఆయనను వెంబడించిన యిద్దరిలో ఒకడు సీమోను పేతురు యొక్క సహోదరుడైన అంద్రెయ. ఇతడు మొదట తన సహోదరుడైన సీమోనును చూచి, మేము మెస్సీయను కనుగొంటిమని అతనితో చెప్పి యేసునొద్దకు అతని తోడుకొనివచ్చెను. మెస్సీయ అను మాటకు అభిషిక్తుడని అర్థము. యేసు అతనివైపు చూచి - నీవు యోహాను కుమారుడవైన సీమోనువు; నీవు కేఫా అనబడుదువని చెప్పెను. కేఫా అను మాటకు రాయి అని అర్థము" (యోహాను 1:35-37, 40-42). పేతురు, కేఫా అను పదములకు రాయి అని అర్థము.

### పేతురు యొక్క ఒప్పుకోలు

యేసుయొక్క బోధలు, అద్భుత కార్యముల వలన ఆయనే క్రీస్తు అని శిష్యులు విశ్వసించిరి. గాని ఆయన మాటలను వినిన వారందరు ఆయనను విశ్వసించలేదు.

"యేసు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతములకు వచ్చి మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యులను అడుగగా వారు, కొందరు బాప్తిస్మమిచ్చు యోహాననియు, కొందరు ఏలీయా అనియు, కొందరు యిర్మీయా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచున్నారనిరి. అందుకాయన మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారి నడిగెను. అందుకు సీమోను పేతురు నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు అని చెప్పెను. అందుకు యేసు -

సీమోను బర్‌యోనా నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనే కాని నరులు నీకు బయులు పరచలేదు'' అని చెప్పెను (మత్తయి 16:13-17). అదే విశ్వాసము నేడును మనకు దేవుని దీవెనెల నొసగును. అయితే పేతురు నాటి కాలములో వలెనే నేడును యేసును గూర్చి ప్రజలకు వివిధ అభిప్రాయములున్నవి.

తరువాత యేసు కపెర్నహూములో గొప్ప జనసమూహమునకు బోధించు చుండెను. ఆయన బోధను అనేక ప్రజలు గ్రహించుకొనక ఆయునను విడిచి వెళ్లిపోయిరి. ఆయున శిష్యులు కూడ గ్రహించుకొనలేదు గాని, మీరును వెళ్ళి పోవలెనని యున్నారా యని యేసు వారి నడుగగా, "సీమోను పేతురు - ప్రభువా, యెవని యొద్దకు వెళ్ళుదుము ? నీవే నిత్య జీవపు మాటలు గలవాడు, నీవే దేవుని పరిశుద్ధుడవని మేము విశ్వసించి యెరిగి యున్నామని ఆయునతో చెప్పెను'' (యోహాను 6:67-69). గ్రహించుకొనుటలో శిష్యులు పరిమితి గలవారే అయినను ఆయున యుందలి విశ్వాసము వలన ఆయునను నమ్మి ఆయన బోధించునది సత్యమని అంగీకరించారు. నేడు కూడ క్రీస్తునందలి విశ్వాసము అట్లే యుండాలి.

నిత్య జీవపు మాటలు నేడు మనం కలిగియున్నాము. యేసు ఆరోహణమై పోయి శిష్యులను సర్వసత్యములో నడిపించుటకు పరిశుద్ధాత్మను పంపెను. వారాయున మాటలను మనకు క్రొత్త నిబంధన లేఖనముల రూపమున మన కిచ్చారు. వాక్యము వినుట ద్వారా మనకు విశ్వాసము కలుగును (రోమా 10:17). ఆయన సిలువ వేయబడక ముందు రాత్రి యేసు తన శిష్యులతో ఇట్లు చెప్పెను : "నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవు గాని యిప్పుడు మీరు వాటిని సహించలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమీ బోధింపక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. ఆయన నావాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమ పరచును. తండ్రికి కలిగినవన్నియు నావి. అందుచేత ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును'' (యోహాను 16:12-15).

పేతురు లాంటి విశ్వాసము నేడు మనకున్నదా ? అయితే ఆయన మాటలను విని, విశ్వసించి ఆయునకు సంపూర్ణ విధేయత చూపాలి. ఏలయనగా ఆయన సజీవుడైన దేవుని కుమారుడైన క్రీస్తు !!

- ఓ.పి. బైర్డ్

# యెరూషలేము బహుదూరమా ?

## Is it too far to Jerusalem ?

*- W. Douglass Harris*



"యెరూషలేముకు పోవుట మీకు బహు కష్టము'' (1 రాజులు 12:28). ఈ మాటల సందర్భాన్ని తెలిసికొనుటకు ఆ అధ్యా యము నంతటినీ చదువుము.

రెహబాము సింహాసనము నధిష్టించిన తరువాత ఇశ్రాయేలు రాజ్యము విభజింపబడుటను గూర్చి ఆ అధ్యాయము చెప్పుచున్నది. ప్రజలయొక్క కష్టమును తీర్చుటలో రెహబాము వృద్ధుల సలహాను గాక తన యొద్దనున్న యౌవనుల సలహాను పాటించాడు. తత్ఫలితముగా ఇశ్రాయేలీయుల 10 గోత్రములు అతని మీద తిరుగుబాటు చేసి ఐగుప్తులో తలదాచుకొని యున్న యరొబా మును తమపై రాజుగా చేసికొనిరి.

విగ్రహారాధనతో యరొబాము తన ఏలుబడిని స్థాపించెను. దేవుడేర్పాటు చేసినట్లు ప్రజలు యెరూషలేము దేవాలయమునకు వెళ్లితే తనపై తిరుగుబాటు చేయుదురేమో యనే భయము వలన అతడు దానులోను బేతేలులోను రెండు బంగారు దూడలను ప్రతిష్టించెను. వాటికి బలులర్పించుచుండెను. మరియు ప్రజలు యెరూషలేముకు పోవుట బహు కష్టమని చెప్పి వారి మనస్సాక్షిని తటస్థపరచెను. శారీరక సుఖం, ప్రేమలు నాటివలె నేడు కూడ చాల ప్రమాదకరమైనవి.

### యెరూషలేము యొక్క పురాతన ఆకర్షణ

యూదులకు యెరూషలేము ఎల్లవేళలా ప్రాముఖ్యమే. అది వారి కొక ప్రత్యేక ఆకర్షణ కలిగియుండెను. అది వారి ముఖ్య పట్టణము, ప్రభుత్వ స్థావరము, ఆరాధన స్థలము మరియు అది ''మహారాజు పట్టణము'' (మత్తయి 5:35). చెరలో

యుండగా దానియేలు యెరుషలేమువైపు తిరిగి ప్రార్థించేవాడు. నెహెమ్యా ఆ పట్టణపు శిథిల స్థితిని గూర్చి విన్నప్పుడు ఏడ్చాడు. (దానియే 6:10; నెహెమ్యా 2:3). కీర్తన 137:5, 6లో యెరూషలేమును గూర్చి యూదుల ప్రేమ, తలంపులు చక్కగా చెప్పబడినవి. "యెరూషలేమా, నేను నిన్ను మరచిన యెడల నా కుడి చేయి తన నేర్పు మరచును గాక. నేను నిన్ను జ్ఞాపకము చేసికొనని యెడల నా ముఖ్య సంతోషము కంటె నేను యెరూషలేమును హెచ్చుగా ఎంచని యెడల నా నాలుక నా అంగిటికి అంటుకొనునుగాక".

పూర్వము ఇశ్రాయేలీయులకు యెరూషలేము ఎంత ప్రాముఖ్యమో క్రొత్త నిబంధన సంఘ పునరుద్ధరణకారులకు అది అంతే ప్రాముఖ్యము. పరిశుద్ధాత్మావేశము వలన పేతురు యెరూషలేమును "ఆరంభము" అని పలికాడు. (అపో.కా. 11:15). అపో.కా. 2వ అధ్యాయములో అనేక సంగతులు ఆరంభమాయెను. సువార్త వాస్తవములు మొదటిగా బోధింపబడెను. క్రీస్తు రక్తము వలన క్రొత్త నిబంధన జారీ చేయబడెను. సువార్త రక్షణ సంకల్పము, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము, క్రీస్తు గొప్ప ఆజ్ఞలకు విధేయత, క్రీస్తు సంఘము యొక్క ఆరంభము, క్రీస్తు అధికారము చొప్పున ఆరాధన, క్రీస్తు యొక్క రాజ్యము ఆరంభమాయెను.

సువార్త మొట్టమొదటిగా యెరూషలేములో ప్రకటింపబడెను గనుక, అదే సువార్తను యేమీ మార్పులేకుండా నేడు ప్రకటిస్తే అది "పురాతన యెరూషలేము" సువార్త యని చెప్పబడవచ్చును.

### నేడు అనేకులకు బహుదూరము

క్రైస్తవ లోకములో అనేకులకు యెరూషలేము బహుదూరముగానున్నది. వారు కేథలిక్కుల పద్ధతులను, మతశాఖల పద్ధతులను విడిచి క్రొత్త నిబంధన క్రైస్తవ్యమునకు మరలి వెళ్లుటకు కష్టపడతారు. యెరూషలేములో స్థాపించబడిన క్రీస్తు సంఘము నొద్దకు తిరిగి రావడం వారికి బహుకష్టమనిపిస్తోంది.

ఎఫెసీ 4:4-6 లో చెప్పబడిన ఐక్య సూత్రమునకు కట్టుబడియుండుట అనేకులుకు బహుకష్టము. ప్రభువు ఒక్కడే, విశ్వాసము ఒక్కటే, ఆత్మయు ఒక్కడే, శరీరమొక్కటే, బాప్తిస్మము ఒక్కటే, నిరీక్షణ ఒక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. యిది యెరూషలేము సువార్త. అవలంభించదగిన మరియొక సూత్రము ఇంకొకటి లేదు. మతశాఖల విభజనలో ఐక్యత ఎన్నడు సాధ్యము కాదు. కొందరు యెరూషలేము బాప్తిస్మము నొద్దకు వచ్చుటకు కష్టపడతారు. చిలకరింపుతో సరిపుచ్చు

కొంటారు. యరొబాము నిలబెట్టిన దూడల విగ్రహము వలె చిలకరింపు, కుమ్మరింపు తేలికయని వాటినే అనుసరిస్తారు. బాప్తిస్మము నీటిలో ముంచుట, సమాధియని యెరూషలేము సువార్త చెప్పుచున్నది (కొలస్స 2:12; రోమా 6:3-4).


యేసుక్రీస్తు అపొస్తలుల అనుమతి బడసిన సంగీతమునే అనుసరించుట అనేకులు చాల దూరం అనుకొంటారు. వాద్య సంగీతము గాక స్వర గానమునే వారు బోధించారు (ఎఫెసీ 5:19, కొలస్స 3:16).

బాప్తిస్మము యొక్క ప్రయోజనం, సంఘము యొక్క నామములు, సంఘా రాధన, విశ్వాసము మొదలగు వాటిని లేఖనముల ప్రకారము ఆచరించుట చాల దూరం అని అనేకులు నేడు భావిస్తారు.

**ముగింపు**

నీవు యెరూషలేము సువార్తకు లోబడ్డావా ? అపొ.కార్యములు 2:22-47 లో అపొస్తలుల ద్వారా నేడు మనం ఏమిచేయాలో తెలిసికొనగలము. అక్కడ ప్రజలు యేసు యొక్క మరణ సమాధి పునరుత్థానముల వాస్తవములను విన్నారు. వారు హృదయములో నొచ్చుకొని మేమేమి చేయాలి ? అని ప్రశ్నించారు. క్రీస్తు హత్యలో వారు దోషులని నిరూపింపబడ్డారు. విశ్వాసులైన వారు మారుమనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందాలని పరిశుద్ధాత్మావేశము గల సువార్తికుని ద్వారా ఆజ్ఞాపింపబడ్డారు. ఆ దినమున మూడువేల మంది బాప్తిస్మము పొందారు. యిది యెరూషలేములో క్రీస్తు సంఘము యొక్క ఆరంభము. ఆ యెరూషలేమునకు తిరిగి వెళ్లుట నీకు బహుకష్టమా?

- డగ్లస్ హేరిస్



# ఖండించుట

## Reproving


*- Tom Kelton*

"దైవావేశము కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును ఖండించుటకును తప్పుదిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది" (2 తిమో 3:17). లేఖనములు దుష్ప్రవర్తనను అబద్ధ బోధను ఎదిరించి ఖండించును. ఖండించుట అనగా సత్యమును బట్టి ఎదిరించుట. ఒకనిసరిదిద్దుటకు, తప్పు ఒప్పించుటకు సత్యమును బట్టి ఎదిరించుటయని అర్ధము.

లేఖనములలో రెండు విధములుగా ఖండించుట కనబడుచున్నది. పాపసహితమైన ప్రవర్తనను ఖండించుట, అసత్య బోధను ఖండించుట. ఎఫెసులో యున్న సంఘమును సరిదిద్దుటకు వెళ్ళిన తిమోతికి పౌలు ఇట్లు చెప్పాడు. "వాక్యమును ప్రకటింపుము, సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దించుము బుద్ధి చెప్పుము" (2 తిమో 4:2). తిమోతి వాక్యమును ప్రకటించుచు లేఖనములను బట్టి పై విధముగా బోధించాలి. ప్రజలకు అట్టి బోధ ఇంపుగా లేకపోయినను అతడు బోధించాలి (4:3).



హెబ్రీ 4:12, 13 పాపమును ఖండించుటను గూర్చి చెప్పుచున్నది. దేవుని వాక్యము రెండంచులుగల ఖడ్గము వలెయుండి మానవుని హృదయము యొక్క అంతరంగిక తలంపులను శోధించును. "మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా యున్నది" (హెబ్రీ4:13). దేవుడు తన వాక్యముతో మన హృదయములను పరిశోధించును. ఆయన దృష్టికి సమస్తమును బట్టబయలే.



దేవుని వాక్యము నమ్మకముగా ప్రకటింపబడినయెడల క్రైస్తవులు తమ పాపమును గూర్చి ఒప్పింపజేయబడుదురు, లేదా వెళ్ళిపోదురు. దేవుని వాక్యమునకు లోబడనొల్లని వారు వాక్యపు వెలుగులో బయలుపరచబడుటకు ఇష్టపడరు. "దుష్కార్యుడు చేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును. తన క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు వెలుగునొద్దకురాడు" అని యేసు చెప్పెను (యోహాను 3:20).

ఖండించుచును, గద్దించుచును, బుద్ధిచెప్పుము అని తమ బోధకులచే బోధింపబడిన క్రైస్తవులు లేఖనములను బాగుగా ఎరిగిన వారైయుందురు. వారు పాలు త్రాగు పసిపిల్లల వలె గాక బలమైన యువకుల వలెనుందురు. "అందువలన మనమిక మీద పసిపిల్లలమై యుండి, మనుష్యుల మాయోపాయములచేత వంచనతోను, తప్పు మార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొని పోవుచు అలల చేత ఎగరగొట్టబడినవారమై నట్లుండక ప్రేమకలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు మనమన్ని విషయములలో ఎదుగుదము" (ఎఫెసీ 4:14).


- టామ్ కెల్టాన్



# పైనున్న వాటిని వెదుకుడి

## Seek those things which are above

*- Wayne Barrier*



మన జీవితంలో దేనిని గూర్చి ప్రాధాన్యత మనమీయాలో బైబిలు మనకు తెలియజేయుచున్నది. బైబలు బోధను మరచి మనం కొన్నిసార్లు స్వల్ప విషయాలపై మన దృష్టి కేంద్రీకరించుచున్నాము.

కొలస్స 3:1-4 లో ఈలాగు

వ్రాయబడియున్నది : "మీరు క్రీస్తుతో కూడ లేపబడిన వారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండి యున్నాడు. పైనున్న వాటిమీదనే గాని భూసంబంధమైన వాటి మీద మనస్సు పెట్టుకొనకుడి; ఏలయనగా మీరు మృతి పొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవుని యందు దాచబడి యున్నది. మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు.''

"కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును" అని యేసు బోధించారు (మత్తయి 6:33). మానవుడు ఈ లోకంలో వెదకు సంగతులను గూర్చి చెబుతు వారు మొదట దేవునిని ఆయన రాజ్యమైన సంఘమును వెదకాలని ఆయన చెప్పారు. మనం భౌతిక విషయాలకు గాక ఆత్మీయ సంగతులకు ప్రాధాన్యత నియ్యాలని ఆయన చెప్పారు. "ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకని ద్వేషించి ఒకని ప్రేమించును, లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా యుండనేరరు'' అని ఆయన బోధించారు (మత్తయి 6:24).

పైనున్న వాటికి మనం ప్రాధాన్యత నిచ్చుటకు నేర్చుకోవాలి. అంటే వేరే విషయాలను గూర్చి పట్టించుకోకూడదని అర్థం కాదు. మిగతా సంగతులు కూడ ప్రాముఖ్యమే. మన జీవనోపాధి కొరకు, కుటుంబ పోషణ కొరకు మనం ఉద్యోగం చేయాలి. మనం క్రీస్తుకే ప్రాధాన్యత యిస్తే మిగతా సంగతుల విషయం ఆయన కోణంలో ఆలోచిస్తాము. మనం పైనున్న వాటినే వెదకితే మన ఉద్యోగం, వృత్తి గృహం, సంపద మొదలగునవి దేవునికి ఉన్నత పరిచర్య చేయుటకుపకరిస్తాయి.

కొలస్స 3:5లో మనం కొన్ని సంగతులను చంపి వేయాలని పౌలు చెప్పుచున్నాడు. "కావున భూసంబంధమైన మీ అవయవములను అనగా జారత్వరమును, అపవిత్రతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి.'' భూసంబంధ గమ్యముల నెంచుకొనుట వలన యివి సంభవించును.


మరణ పర్యంతము ఆయనకు నమ్మకముగా జీవించిన యెడల మనకు నిత్య జీవితం వాగ్దానం చేయబడింది. ఈ లోకంలో దీర్ఘ కాలం జీవించడానికి మానవులు ఎంతో డబ్బును ఖర్చుపెట్టుచున్నారు. అయితే నిత్య జీవిత నిరీక్షణను క్రీస్తు వారు మనకు సాధ్యం చేసి యిచ్చారు. (యోహాను 3:16). దాని పొందాలంటే మన జీవితంలో ఆయనకు ప్రధమస్థానం యివ్వాలి.

- వేయిన్ బేరియర్

# గృహము


## Home

*- Owen Cosgrove*



ఒక్కోసారి కొన్ని పద్యాల్లోని మాటలు చిరకాలం జ్ఞాపకముంటాయి. రోబర్ట్ ఫ్రాస్ట్ వ్రాసిన "The Death of a Hired Man" అనే పద్యంలో సైలస్ అనే వ్యక్తి తాను గతంలో పనిచేసిన యింటికి తిరిగి వస్తాడు. అతడు ఆర్థికంగా దివాళా తీసేసాడు, శారీరకంగా బలహీనుడైపోయాడు. వెనుకకు తిరిగి చూచి తాను గర్వించదగేది ఏమీలేదు. నిరీక్షణతో ముందుకు సాగడానికి అతనికి ఏమీ లేదు.

అతని ఒకప్పటి యజమాని అతని యెడల ఉదాసీనత కలిగియుండెను. కోత కాలములో సైలస్ జీతము విషయమై కలతజెంది అకస్మాత్తుగా అతని విడిచివెళ్ళి పోయాడు. గాని ఇప్పుడతని క్లిష్ట సమయంలో పదమూడు మైళ్ల దూరంలో యున్న సంపన్నుడైన తన అన్న యింటికి వెళ్లుటకు బదులు ఇక్కడికి వచ్చాడు. ఈ సందర్భాన్ని వర్ణిస్తూ "గృహమనగా నీవు వెళ్లవలసి నప్పుడు అక్కడికి వెళ్లితే నిన్ను లోనికి



ఆహ్వానించేవారుంటారు'' అని రోబర్ట్ ఫ్రాస్ట్ చెప్పాడు.

తప్పిపోయిన కుమారునికి ఇంకో తరుణం దొరికింది. తనకు గతి ఏమీ లేకపోయింది. క్లిష్ట పరిస్థితిలో అతడు యింటివైపు పయనించాడు. అతనికి యిల్లంటూ ఏమీ లేకపోతే ? అతన్ని కలిసికొని, ఆహ్వానించడానికి తండ్రి ఎవరూ లేకపోతే ?

తలదాల్చుకోడానికి యిల్లు, వాకిలి లేనివారు ఈ లోకంలో ఎంతమంది లేరు? కొన్ని సంవత్సరాల క్రితం మా వూరిలో వున్న బీదవాడొకని అంత్యక్రియలు నేను చేయవలసి వచ్చెను. అతి స్వల్పఖరీదు గల సమాధి పెట్టెలో బీదలను పాతిపెట్టు స్థలములో అతడు పాతిపెట్టబడెను. అతనికి యిల్లు వాకిలిలేదు, బంధువులంటూ ఎవరు లేరు. నేను, మరి ఇద్దరు ముగ్గురు అతని సమాధి పెట్టెను మోసుకెళ్లాం. అతని అడ్రసు: ఎవరికీ తెలియదు!


మన గృహాల కొరకు దేవునికి వందనములు. మన జ్ఞాపకాలు, మన తలిదండ్రులు, అన్నదమ్ములు, బంధువులు మొదలగువారందరి కొరకు దేవునికి వందనములు. మనం సంతృప్తితో వెనుకకు చూడగలం, నిరీక్షణతో ముందుకు సాగగలం. తమ బిడ్డలను ప్రేమించి వారి కొరకు కష్టపడి పనిచేయు తల్లిదండ్రుల కొరకు దేవునికి స్తోత్రం ! ఈ లోకంలోను రాబోవు లోకంలోను వున్న గృహం కొరకు దేవునికి వందనములు. మన గృహాలు ఎట్లుండాలో తెలిపే ఆయన గ్రంధము కొరకు దేవునికి వందనములు.

నేను నా వారి కొరకు ఏర్పరచిన గృహమును చూచి దేవుడు సంతోషించుచున్నాడని నమ్ముచున్నాను. మన మనస్సు, నిరీక్షణ సంతోషం వున్న చోటే మన గృహం!! దానికంటె మంచి స్థలం ఇంకొకటి మనకు లేదు.

- ఓవెన్ కాస్ గ్రోవ్

# క్రైస్తవ గృహము - వివాహము
## Christian Home and Marriage

*- Perry Cotham*



ప్రపంచమందంతటాయున్న సంఘాలలో వివాహం, విడాకులు, పునర్వివాహమును గూర్చిన సమస్య ఇప్పుడు ఎక్కువ ప్రబలియున్నది. దీన్నిగూర్చి పరిశుద్ధాత్మావేశముచే లిఖించబడిన బైబిలు యేమి చెప్పుచున్నదో తెలిసికొనుట అవసరం. ఈ అంశం అనేక హృదయాలను కలవరపరచినా ప్రజలు దేవుని చిత్తానికి లోబడాలని బోధించుట అవసరం. అది వారిని నిత్య రక్షణలోనికి నడిపిస్తాది (హెబ్రీ 5:9). యిదొక అపాయకరైన సమస్య, ముఖ్యంగా యువకులు ఎదుర్కొనుచున్న పెద్ద సమస్య. పాశ్చాత్యదేశాల్లో యించుమించు అన్ని సంఘాల్లోను విడాకులిచ్చి పునర్వివాహము చేసికొన్న సభ్యులున్నారు.

### గృహము, వివాహము - ప్రభువు నిర్వచనము

గృహము దేవుని వలన ఆరంభించబడినది. ఆయన ప్రేమించినది. ప్రతి దేశ భాషలోను మధురమైన మాట అది. కాలారంభములో దేవుడు గృహాన్ని సృజించారు. "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది.కా.1:1). సృష్టి అంతయు జరిగినయనంతరము దేవుడు మానవుని తన స్వరూపమందు తన పోలిక చొప్పున సృజించెను. స్త్రీని గాను పురుషుని గాను ఆయన వారిని సృజించెను (ఆది.కా. 1:7). తదుపరి లేఖనాలు ఇట్లు చెప్పుచున్నవి. "దేవుడైన యెహోవా తూర్పున ఏదెనులో ఒక తోట వేసి తాను నిర్మించిన నరుని దానిలో యుంచెను. మరియు దేవుడైన యెహోవా నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వాని కొరకు చేయుదుననుకొనెను" (ఆది.కా. 2:8,18).

పరదైసువలెనున్న ఆ సుందర వనంలో ఆదాముకు సాటియైన సహాయము

లేకపోయెను (1:20). జంతువుల కుండెను గాని మానవునికి సాటియైన సహాయము లేకపోయెను. జంతువులలో ఏదియు ఆదాముకు సరిజాలక పోయెను. అప్పుడు దేవుడు ఆదాముకు గాఢనిద్ర కలుగజేసి, అతని ప్రక్కటెముకలలో ఒక దానిని తీసి దానిని మొదటి స్త్రీగా నిర్మించి ఆదాముకు ఆమెను సమర్పించెను. తదుపరి ఆదాము యొక్క సంతోషము పరిపూర్ణమాయెను. తరువాత దేవుడు వైవాహిక చట్టము నిచ్చెను. "కాబట్టి పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును, వారు ఏక శరీరమై యుందురు" (ఆది.కా. 2:24).

### గృహము ఒక గొప్ప బహుమానము

మన సృష్టికర్త యిచ్చిన గొప్ప బహుమానములలో గృహము ఒకటి. మానవుని ఆత్మీయ అంతర్భాగములలో గృహ సంబంధమైన బాంధవ్యము గొప్పది. మనంమన యింటిని గూర్చి మాట్లాడు చున్నప్పుడు ఇంట్లో తండ్రి పవిత్ర ప్రేమను, తల్లి అనురాగమును, సోదర సోదరీల ప్రేమను గూర్చి ఆలోచిస్తాము. మనుష్యులు తరచు తమ గృహమును గూర్చిన మధురానుభూతులు యితరులతో పంచుకొంటారు. తమ చిన్ననాటి గృహాన్ని గూర్చి చెప్పుటలో వారి మనసులు ఆనందడోలికలలో అల్లాడుచుంటాయి.

ఐశ్వర్యమున్నా లేకపోయినా గృహం మన జీవితాలకు పవిత్ర ఆశ్రయమై యుండాలి. మంచి గృహములో యున్న ప్రేమానురాగములు ప్రశంసనీయము. తద్వారా మన సాంఘిక సంబంధ బాంధవ్యాలు ఏర్పడతాయి. దాన్ని పరలోకం కూడా ఆమోదిస్తుంది. "రాజైనా, రైతయినా ఇంట్లో శాంతిననుభవించే వాడు ఆనందభరితుడు".

మానవుడు తన క్రైస్తవ లక్షణాలను అలవరచుకొనుటకు గాను గృహం ఒక విశిష్టమైన విశ్రాంతి స్థలమైయున్నది. నిజానికి మానవునికి రూపుదిద్దునది గృహమే. గృహం ఎట్లుంటే దేశం కూడా అట్లే. సక్రమముగా నడుచు గృహములే దేశానికి శక్తి. పరదైసు ఆదాము యొక్క గృహం. అతని సంతతిలో మంచి వారికి గృహమే పరదైసు. సమాజము యొక్క ప్రాధమిక ప్రామాణికం గృహం.

మన గృహాల్లోయున్న వాతావరణాన్ని బట్టి పిల్లలు బహుగా ప్రభావితులవుతారు. మానవ సద్గుణాలకు ప్రాముఖ్య తర్ఫీదు స్థానం గృహమే. మన గృహాల్లో బిడ్డలు జన్మిస్తారు. ఈ గృహాల ముద్రను వేసుకొని వారు బయటికి వెళ్తారు. గృహాలు ఎట్లుంటే పిల్లలు అట్లుంటారు. అందుకే "బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము. వాడు పెద్దవాడై నప్పుడు దాని నుండి తొలగిపోడు" అని సొలొమోను వ్రాసాడు (సామె 22:6).

మంచి కొరకు క్రైస్తవ గృహం ఒక గొప్ప శక్తి. క్రైస్తవ గృహాల కొరకు మనం ఎల్లప్పుడు కృతజ్ఞత కలిగియుండాలి. క్రైస్తవ విలువలపై నిర్మించబడిన గృహాలే నేటిలోకానికి గొప్ప అవసరతయై యున్నది. మంచి గృహములను నిర్మించుటకంటే శ్రేష్టమైనది ఇంకోటి లేదు.

పిల్లలకు గృహం ఆత్మీయ శిక్షణ స్థావరమై యుండాలని దేవుడు కోరుచున్నారు. యిదే సంగతిని మోషే ఇశ్రాయేలీయులకు ద్వితీయో 6:5-9 లో బోధించాడు. "నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. నేను నీకాజ్ఞాపించు మాటలు నీ హృదయములో నుండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపచేసి నీ యింట కూర్చుండునప్పుడును, త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను".

"తండ్రులారా ప్రభువు యొక్క బోధలోను శిక్షలోను" మీ బిడ్డలను పెంచుడియని పౌలు తండ్రులకు హెచ్చరిక చేసాడు (ఎఫెసీ 6:4). దేవుడు బిడ్డలను సంఘానికి, దేశానికి గాక తల్లిదండ్రుల కిచ్చాడు. అందువలన తమ బిడ్డలకు సరిగా ఉపదేశించడానికి, వారి ముందు మంచి మాదిరి యుంచడానికి తలిదండ్రులు బాధ్యత కలిగియున్నారు. ఈ విషయంలో సంఘము కూడా సహాయపడాలి.

## గృహం, దేవుని భద్రత

బైబిలులో దేవుడు గృహానికి వివాహానికి గొప్ప ఘనత యిచ్చారు. అయినను దైవోపదేశమునకు భిన్నముగా గృహాన్ని గూర్చిన దేవుని సంకల్పము పలు విధాలుగా బహిష్కరింపబడుచున్నది. తత్ఫలితముగా అనేక దేశములు తీవ్ర నైతిక, ఆత్మీయ పతనమునకు గురియగుచున్నవి. జారత్వము కొన్ని దేశాలకు జాతీయ క్రీడగా అగుపడుచున్నది. స్త్రీ పురుషుల వివాహాన్ని కొందరు అపహాస్యము చేయుచున్నారు. వివాహ చట్టాలను గూర్చి అనేకులు తప్పుడు అభిప్రాయములను కలిగియున్నారు. క్రైస్తవ్యము పేరుతో వివాహము, విడాకులు, పునర్వివాహమును గూర్చి బోధింపబడునది క్రొత్త నిబంధనలో బోధింపబడిన దానికి భిన్నముగాయున్నది. ఎంత విచారము!

భార్య భర్తల ప్రేమ సంబంధము, పిల్లల ప్రేమ, అన్నదమ్ముల అనురాగం యిదంతా గృహం అవుతాది. ప్రతి గృహం అట్లుండాలని దేవుడు కోరుచున్నారు. క్రైస్తవ ఉపదేశమును అనుసరించు గృహాలకంటే అందమైనది ఈలోకంలో వేరొకటి యుండదు. "క్రీస్తు ఈ గృహమునకు శిరస్సు అయ్యున్నాడు" అనే సూచిక అనేక గృహాల్లో గోడలపై మనకు కనబడతాది. అదే

నిజమైతే ఆ కుటుంబము ధన్యకరము ! మంచి కుటుంబముగా యుండాలని ప్రతి గృహము కాంక్షించాలి. ఆనందమయమైన వైవాహిక జీవితం, కుటుంబము ఈ భూమిపై పరలోకములాంటిదే. అయితే దేవుని చిత్తము జరిగించుటే ప్రతి గృహము యొక్క ధ్యేయమై యుండాలి (మత్తయి 6:33; 10:37-39; లూకా 14:26-27). దేవుని దీవెనలుంటే ఆయన కోరు రీతిగా గృహం ఉంటాది. అయితే గృహంలో నిజమైన ప్రేమ, అనురాగము, విధేయత లేని యెడల అది పేరుమట్టుకే గృహం. ఒక పూరిల్లులో విస్తారమైన సామగ్రి పట్టదు. గాని దానిలో దేవుడుంటే గొప్ప భవంతుల కంటే ఎక్కువ ప్రేమ పట్టును.

మానవుని విజయం అతని గుణ గణాలపై ఎక్కువ ఆధారపడి యుంటాది. అతని ఆదరించేవారు యింటిలో ఎవరు లేకపోతే, ఇంట్లో నిర్లక్ష్యం ఉదాసీనత యుంటే, అతడు పైకి ధనాభివృద్ధి జెందు చున్నా, లోలోపల అంతా అతనికి అంధ కారమే. విడాకుల విషం నేటి సమాజ ఉనికినే కంపింపచేయుచున్నది. అయితే గృహాన్ని క్రైస్తవ గృహంగా చేయుట వలన అది సరి చేయబడగలదు. నిజానికి "కలసి ప్రార్థించే కుటుంబమే కలిసి మెలసి యుంటాది".

గృహము : వివాహము, విడాకులు, పునర్వివాహము దేవుని చట్టము

వివాహమాడదలచిన వారందరికీ దేవుడు వివాహమును సంకల్పించెను. అయితే గృహపవిత్రతను కాపాడుటకు గాను ఆయన చట్టముల నిచ్చెను. యేసు కొండమీద చేసిన ప్రసంగములో ఇట్లు చెప్పెను : "నేను మీతో చెప్పునదేమనగా వ్యభిచార కారణమును బట్టిగాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు; విడనాడ బడిన దానిని పెండ్లాడువాడు వ్యభిచరించు చున్నాడు'' (మత్తయి 5:32).

తరువాత ఆయనను శోధిస్తూ పరి సయ్యులు వివాహము, విడాకులను గూర్చి క్రీస్తును ప్రశ్నించారు. దేవుడు ఆదిలోయేమి చేసెనో యేసువారికి జ్ఞాపకం చేసారు. ఆయన ఒక పురుషునికి ఒక స్త్రీని చేసెను. ఒక పురుషుని కొరకు ఇద్దరు ముగ్గురు స్త్రీలను కాదు, ఒక స్త్రీ కొరకు ఇద్దరు ముగ్గురు పురుషులను కాదు (మత్తయి 19:3-8). "కాబట్టి దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరు పరచకూడదని'' ఆయన చెప్పెను (మత్త 19:6). వివాహ ములో దేవుడు పురుషుని స్త్రీని జతపరు స్తారు. వారిని జతపర్చేది మానవుడు కాదు. వివాహము చట్టపరమైన సాంఘిక ఒడం బడిక మాత్రమే కాదు. అదొక దైవిక వ్యవస్థ. అయితే అమెరికాలోను, అనేక దేశాల్లోను క్రీస్తు యిచ్చిన చట్టమును బట్టిగాక అనేక

కారణాల వలన విడాకులు యిచ్చే చట్టము లను ప్రభుత్వములు అమలుపరచుట విచారకరము. ఒక పురుషుడు, స్త్రీ వివాహ ప్రమాణములను చేయునపుడు మరణ పర్యంతము కలిసి సంసారము చేయుటకు నిశ్చయించుకొనవలెను. ఆదిలో దేవుని సంకల్పము అట్లే యుండెను. జీవితాంతము వరకు ఒకే పురుషునికి ఒకే స్త్రీ. అయితే అమెరికాలో విడాకులకు లోనైన వారి సంఖ్య పెచ్చు పెరిగిపోతుంది. పెండ్లాడిన 5 సంవత్సరముల లోపే అమెరికాలో నూటికి 43 కుటుంబాలు విడాకుల వలన విడిపోవు చున్నారు. ఈ మధ్యకాలంలో పరిత్యాగము పునర్వివాహము అనేవి సాంఘిక ఆమోద మును సంతరించుకొన్నాయి. అమెరికాలో సంవత్సరానికి 10 లక్షల మంది విడాకులు తీసికొని విడిపోవుచున్నారు. వివాహము కాకుండగనే అనేకులు సంసారం చేస్తున్నారు. గర్భవిచ్ఛిత్తిలు భయంకరంగా పెరిగిపోవు చున్నాయి. 19 సంవత్సరములలోపే వివాహమాడిన వారిలో నూటికి 85 మంది విడాకులకు లోనగుచున్నారు. అందువలననే అక్కడ నైతిక పతనం ఆరంభమయ్యింది.

పరిత్యాగం, పునర్వివాహములకు వ్యతి రేకముగా సంఘాలలో పెద్దగా బోధింప బడుటలేదు. భార్యను పరిత్యజించుట అసహ్యకరమైన పనియని బైబిలు చెప్పు చున్నది (మలాకీ 2:16). దేవుని చట్టప్రకా రము కాకుండా కుటుంబాలు నిర్మించబడు చున్నవి గనుక విడాకుల సంఖ్య పెరిగిపోవు చున్నది.

మనం మన యువకులను సద్వర్తును లనుగాను, సతీశీలురుగను యుండునట్లు శిక్షణ ఇయ్యాలి. వారు సత్ప్రవర్తన గలవారినే తమ జీవిత భాగస్వాములుగా ఎంచుకొంటే పరిత్యాగ పద్ధతి క్షీణించిపోవును. విడి పోయిన గృహాల నుండియే యువక నేరస్తులు తయారవుతారు. ఒక వివాహము పతనమై పోయినపుడు, ఆత్మనాశనమగును.

పురుషుడు తన భార్యను హత్తు కొనును అని దేవుడు చెప్పినప్పుడు ఆయన బలమైన పదాన్ని వినియోగించారు. భార్య భర్తలు ఒండొరులకు జిగురువలె అంటుకొని యుండాలి. అక్రమ సంబంధముల వలన వివాహము వీగిపోవును.

భూమిని నిండించుట వివాహములో యున్న ఒక ప్రయోజనము. యిది దేవుని నియమప్రకారం జరగాలి (ఆది.కా. 1:28). తరువాత వివాహమాడిన వ్యక్తి సుఖము, సంతోషము అనుభవించడానికి వివాహము ఉద్దేశించబడినదని పౌలు బోధించు చున్నాడు (1 కొరింధి 7:2-5). అయితే వివాహ సంబంధమైన పవిత్ర ప్రమాణము లను ఉల్లంఘించు దేశం నిలబడలేదు.


వివాహ విషయంలో పరిశుద్ధలేఖనాలకు భిన్నముగాయున్న బోధ ఏదైనను, ఏదేశ చట్టమైనను దేవునిచట్టానికి భిన్నముగా

చేయు పోరాటమే. దేవుడు జతపరచిన దానిని మానవుడు వేరు చేయకూడదు. దంపతులలో ఒకరు జారత్వము చేస్తే వారిలో నిర్దోషులు విడాకులు యిచ్చి పునర్వివాహము చేసికొనవచ్చును. ఒకరి జీవిత భాగస్వామి జారత్వము చేస్తే అపరాధము చేసిన వ్యక్తికి విడాకులు యిచ్చి వేరొక వ్యక్తిని వివాహమాడవచ్చును. అది వ్యభిచారము కాదు.

వివాహము పరిత్యాగం, పునర్వివాహమను అంశముపై మన ప్రభువు యేమి బోధించెనో దానినే నమ్మకమైన బోధకులు, ఉపదేశకులు బోధిస్తారు. ఒకే ఒక్క నేరం జారత్వం ఒక్కటే పరిత్యాగాన్ని పునర్వివాహమును న్యాయంగా పరిగణిస్తాది. అందువలన జారత్వ కారణము వలన గాక యితర కారణాల వలన పరిత్యాగము పొంది పునర్వివాహము జరిగించుకొన్న వివాహములన్నియు వ్యభిచారమే. హేరోదు రాజు "తన సోదరుడైన ఫిలిప్పు యొక్క భార్యను ఉంచుకొనుట న్యాయము కాదని" బాప్తిస్మమిచ్చు యోహాను అతనికి చెప్పెను (మత్తయి 14:3-4). అట్లు చెప్పినందువలన యోహాను తల నరకబడెను (మత్త 14:9-12; మార్కు 6:18).

అపరాధము చేసిన వ్యక్తి తిరిగి వివాహమాడవచ్చునని యేసు చెప్పలేదు. దేవుని సంకల్పం ఒక్కటే - ఒకే పురుషుడు ఒకే స్త్రీకి కట్టుబడి మరణం వారిని వేరు చేయువరకు జతగానే యుండాలి.

ఈ విషయంలో ప్రభువు బోధ విపులంగానే యున్నది. ఆదాము హవ్వను పరిత్యజించి వేరొక స్త్రీని వివాహమాడలేదు! అక్కడ ఇంకో స్త్రీ లేనే లేదు ! ఒకే పురుషునికి ఒకే స్త్రీతో జీవితాంత వివాహమే యెహోవా దేవుని ఆదిమ సంకల్పం. భూసంబంధ చట్టములేవియు ఆ చట్టాన్ని మార్చలేవు. ముడివేసే వాడు దేవుడే. దాన్ని విప్పేవాడు దేవుడే.




ఈ అంశముపై నేడు తీవ్రముగా బోధించవలసిన ఆవశ్యకత యున్నది. లైంగిక సంబంధ విషయాల్లో దేవుని చట్టాన్ని ఉల్లంఘించునట్లు ప్రోత్సహించు రీతిగా మన టి.వి. కార్యక్రమాలు, వార్తాపత్రికలు, వీడియోలు, వీక్లీలు, తదితర సాహిత్యము ప్రజలను ప్రోత్సహించుచున్నాయి. అయితే ప్రేమ కలిగి సత్యమును చెప్పునట్లు దేవుడు మనకు సహాయం చేయునుగాక ! (ఎఫెసీ 4:15)

- పెర్రి కోతమ్

# గృహము యొక్క ప్రాముఖ్యత

## The Importance of the Home

*- Jack W. Carter*

గృహము యొక్క ప్రాముఖ్యతను గూర్చి ఈ మధ్య చాలమంది మాట్లాడు చున్నారు. ఈ మనుష్యులే గతంలో గృహస్థ జీవితాన్ని హేళన చేస్తూ మాట్లాడేవారు ! వారి మాటల ప్రతిఫలము యొక్క పర్యవ సానము వలన వారిలో ఈ మార్పు కలిగిం దనుకొంటాను. ఒక దేశములో యున్న గృహం పెడదారిని పడితే, దేశం అంతా పెడదారినపోతాది. నిజానికి చెప్పాలంటే నేడు ప్రజలు భయపడుచున్నారు. అందు వలన గృహం యొక్క ప్రాముఖ్యతను, దాని పవిత్రతను కాపాడుటకు ప్రయత్నాలు ముమ్మరం చేయబడ్డాయి. అయితే అందరి లోను, ముఖ్యంగా ప్రయత్నం చేయుచున్న వారిలోను ఈ సమస్య యొక్క తీవ్రతను గ్రహించిన వారు పెక్కుమంది లేరు. గతంలో గృహం యొక్క ప్రాముఖ్యతను గమనించుము :

"గృహాన్ని ప్రేమించుట వలన దేశభక్తి పెరుగును" - చార్ల్స్ డికెన్


"గృహం మనుష్యుని స్వాతంత్ర్యానికి నిదర్శనము.

"స్వతంత్రుడైన మనుష్యుడు తన కొరకు తన వలన సృజించుకొనేదే కుటుంబము" - జి.కె. చెస్టర్‌సన్

"పనిలో ఒకని ప్రవర్తన యొ్క బలము సాధించవచ్చును. గాని ప్రవర్తన యొక్క మాధుర్యాన్ని (అందాన్ని) గృహంలోనే సాధించవచ్చును. అక్కడ అనురాగం నేర్పించబడ్తాది. మృదువైన జీవితం వలన పరలోకానందం అక్కడ అనుభవింపచ్చును. ఇంకోమాటలో క్రైస్తవ జీవనానికి కుటుంబం అతి ప్రాముఖ్యం." - హెన్రీ డ్రమ్మాండ్

"జ్ఞానము వలన ఇల్లు కట్టబడును. వివేచన వలన అది స్థిరపరచబడును. తెలివి చేత దాని గదులు విలువగల సర్వసంపద లతో నింపబడును" (సామెతలు 24:3-4).


క్రైస్తవులు గృహాన్ని అతి ప్రాముఖ్యాంశముగా ఎంచాలి. అజాగ్రత్తతో నిర్మించబడిన అనేక గృహాలు కూలి పోవుచున్నందున నేటి లోకం శ్రమలను భవించు చున్నది.



- జేక్ కార్టర్

# భార్య భర్తలు
## Husbands & Wives

*- Clarence DeLoach Jr.*



"అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారై యున్నారని యెరిగి ఎక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండునట్లు జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి" (1 పేతురు 3:7).

భార్యభర్తల సంబంధమును వర్ణించు గొప్ప లేఖన భాగము 1 పేతురు 3:1-7 లో యున్నది. దాంపత్య జీవితంలో సుఖాన్ననుభవించాలంటే మూడు సంగతులు అవసరం.

విధేయత
సన్మానము
సహకారము

భర్తలు నాలుగు విధములైన బాధ్యత కలిగియున్నారని చెప్పబడింది. అవేవనగా :

1. శారీరక భాగస్వామ్యం - "వారితో కాపురము చేయుడి"

2.మానసిక భాగస్వామ్యం - "జ్ఞానము చొప్పున"

3.భావప్రేరిత భాగస్వామ్యం - "భార్యను సన్మానించి"

4.ఆత్మీయ భాగస్వామ్యం - "మీ ప్రార్ధనలకు అభ్యంతరము కలుగ కుండునట్లు..."

ఆనందదాయకమైన దాంపత్య జీవితం లో ఇద్దరు వ్యక్తులు స్త్రీ పురుషులు తమ హృదయాలను, మనస్సును, శరీరమును ఒకరికొకరు సమర్పించుకొందురు. అట్టి వైవాహిక జీవితం విజయవంతమవును.

క్రైస్తవ కుటుంబములో భార్య భర్తలు జీవమను కృపావరములో పాలిభాగస్థులై యున్నారు. వారు మొదట క్రీస్తుకు, తదుపరి ఒకరికొకరు సమర్పించుకొంటే తమ దాంపత్య జీవితం సుఖమయమగును. పేతురు చెప్పిన మాటలను మనసు నందుంచుకొని దిగువ ప్రశ్నలకు జవాబీయుము:

1. నా జీవిత భాగస్వామి పరలోకం చేరుకొనుటకు సహాయపడుచున్నావా ? లేక హానిచేయుచున్నావా ?

2. ఆత్మీయ ఎదుగుదలకు ఆమెకు / అతనికి సహాయపడుచున్నావా ?

3. ఒకరినొకరం అర్ధం చేసికొనగలుగుచున్నామా ?

4. ఒకరి భావాలను నొకరం అర్ధం చేసికొని జీవించగలుగుచున్నామా ?

5. మా దాంపత్య జీవితం ఆనందమయమా ? లేదా విషాదమా ?

నీ వివాహ జీవితం ఎట్లున్నది ? పై లిస్టును బట్టి పరీక్షించుకో.

- క్లేరెన్స్ డిలోచ్

THE CLOCK OF LIFE IS WOUND BUT ONCE,
AND NO ONE HAS THE POWER
TO TELL JUST WHEN THE HANDS WILL STOP
AT LATE OR EARLY HOUR.

THE PRESENT ONLY IS OUR OWN,
LIVE, LOVE, TOIL WITH A WILL;
PLACE NO FAITH IN "TOMORROW,"
FOR THE CLOCK MAY THEN BE STILL

TO LOSE ONE'S WEALTH IS SAD INDEED,
TO LOSE ONE'S HEALTH IS MORE;
TO LOSE ONE'S SOUL IS SUCH A LOSS
AS NO MAN CAN RESTORE !

*- AUTHOR UNKNOWN*

# శ్రేష్ఠమైన ఆలోచన కర్త

## The Greatest Counselor

*- Glenn Colley*

"మా వివాహ జీవితంలో సమస్య లొస్తాయని నేననుకోలేదు. చాలకాలము మట్టుకు అంతా చక్కగానే జరిగిపోయింది. అయితే మేమిద్దరము ఒక విషయంలో విభేదించాము. వాదించుకొన్నాము. ఆ రాత్రి కోపముతో నిద్రపోయాము. మరుసటిరోజు ఏమంత బాగోలేదు. అయితే ఇప్పుడు రోజులు గడిచిపోయాయి. మామధ్య ఒక గోడ ఏర్పడింది. దాన్ని పడగొట్ట లేకపోవు చున్నాము. ఒకళ్లకొకరము 'సారీ' చెప్పు కొన్నాము. గాని దాన్ని మరచిపోలేక పోవుచున్నాము. బహుశ ఎవరితోనైనా ఆలోచిస్తే బాగుంటాదేమో !"

ఈ రకమైన భావాలు ఎన్నడైనా నీ వైవాహిక జీవితంలో అనుభవించావా ? చాలమంది అనుభవించారు. గాని అదృష్టవశాత్తు వైవాహిక విభేదాలు చాలమట్టుకు కోర్టు వరకు వెళ్లనక్కరలేదు, విడాకులు సంభవించనక్కరలేదు.

నీ వైవాహిక జీవితంలో సలహా అవుసరం అనుకొంటే ఎవరియొద్దకు లేదా ఎక్కడకు వెళ్తావు ? నీ సమస్యలు బయటి వారితో చెప్పుటకు సంశయించుచున్నావా ? నీకొక శుభవార్త యిదిగో ! అతిశ్రేష్ఠమైన వైవాహిక సలహాదారుడు, ఆలోచనకర్త ఉచితముగానే అందరికి లభించుచున్నాడు. ఆయన నుండి లభించే అమూల్యమైన సలహాల నమూనా దిగువయున్నది :

"నరుడు ఒంటరిగా యుండుట మంచిది కాదు. గనుక పురుషుడు తన తండ్రిని తల్లిని విడచి తన భార్యను హత్తు కొనును. వారిద్దరు ఏక శరీరమవుదురు".

"పురుషుడు భార్యకు శిరస్సైయున్నాడు. పురుషులారా మీరును మీ భార్యలను ప్రేమించుడి. భార్యలు కూడ ప్రతి విషయ ములోను తమ భర్తలకు లోబడవలెను. అటువలెనే పురుషులు కూడ తమ సొంత శరీరములను వలె తమ భార్యలను ప్రేమింప బద్ధులై యున్నారు. తన భార్యను ప్రేమించు వాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు."

"అటువలె స్త్రీ లారా మీరు మీ స్వపురుషులకు లోబడి యుండుడి. వెలుపటి అలంకారము మీకు అలంకారముగా యుండక సాధువైనట్టియు, మృదువైనట్టి యునైన గుణమను అక్షయాలంకారము గల మీ హృదయపు అంతరంగ స్వభావము

మీకు అలంకారముగా ఉండవలెను. అది దేవుని దృష్టికి మిగుల విలువగలది".

"అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారై యున్నారని యెరిగి యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి మీ ప్రార్ధనలకు అభ్యంతరము కలుగకుండునట్లు జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి."

"తుదకు మీరందరు ఏకమనస్కులై యొకరి సుఖదుఃఖముల యందు ఒకరు పాలుపడి, సహోదర ప్రేమ గలవారును కరుణా చిత్తులును వినయ మనస్కులు నైయుండుడి. ఆశీర్వాదమునకు వారసుల వుటకు మీరు పిలువ బడితిరి గనుక కీడుకు ప్రతి కీడైనను దూషణకు ప్రతి దూషణ యైనను చేయక దీవించుడి."

నీవాలోచించినట్లయితే యివన్నీ బైబిలులోని వాక్యములే. ఆదికాండము 2, ఎఫెసీ 5, 1 పేతురు 3 లోనుండి తీసికొనబడినవి. బైబిలులో జవాబు దొరుకని మానవ సమస్య యేదీ లేదు. బైబిలును చదువు. దేవుని వాక్యం నీ జీవితాన్ని సుఖమయం చేయును.

- గ్లెన్ కాలీ

# Ten Reasons for Going to Hell


1. It requires no effort at all to get there.
2. You can associate freely with bad company there.
3. You won't have the constant watchful eye of God over you.
4. You won't be expected to attend Bible study or worship.
5. You won't have to give any thing of yourself or your money to God.
6. Purity and goodness will not be expected of you.
7. No faithful Christian will be there to urge you to follow God's way.
8. You should not be lonely. Friends and loved ones who followed your example will also be there.
9. There will be no worry about judgment. All will be over. You will only have to serve your sentence for eternity.
10. There will be no worry about Christ coming again. He will not come again - ever !

**- Pat Hardcastle**

# పాపము యొక్క భయంకర మూల్యము

## The High Cost of Sin

*- Dayton Keesee*



నైతిక విలువలు పతనమైపోయిన ఈలోకములో దుర్మార్గులకు న్యాయ సంబంధమైన శిక్ష పడకుండా వారి 'న్యాయవాదులు' తీవ్రముగా పనిచేయుదురు. అందువలన అనేకులు దుష్కార్యము చేయుటకే సంకల్పించుచున్నారు. "దుష్

క్రియకు తగిన శిక్ష శీఘ్రముగా కలుగక పోవుట చూచి మనుష్యులు భయము విడిచి హృదయ పూర్వకముగా దుష్క్రియలు చేయుదురు'' (ప్రసంగి 8:11).

మనం అస్థిరసముద్రములో కొట్టు మిట్టాడుచున్నాము. ప్రతిదినము ఎవరో ఒకరు హత్య గావించబడుచున్నారు, ఏక్సిడెంట్‌లో చనిపోవుచున్నారు; గృహంలో శాంతి లేక హింసాత్మక మార్గమును ఎంచుకొనుచున్నారు. తమ విధులకు హాజరు కాకుండా సెలవు దినముల నెక్కువ కోరుకొనుచున్నారు. వారిని హెచ్చరించు వారి మీదికి తిరుగుబాటు చేయుచున్నారు. ''మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్ఫూర్తిగా చేయుడి'' (కొలస్స3:22-25) అని బైబిలు బోధించుచున్నది.

పాపము బాధపెట్టును. యౌవనేచ్ఛలకు ఒక మూల్యమున్నది. పాపములో జీవించు వారు సంతోషభరితులు కారు. "మీ పాపము మిమ్మును పట్టుకొనును''. ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏమాత్రమును గతించవు అని యేసు ప్రభువు చెప్పెను (మత్త 24:35). మీరు యెహోవా దృష్టికి పాపము చేసిన వారగుదురు గనుక మీ పాపము మిమ్మును పట్టుకొనును (సంఖ్యా 32:23).

"ఎవడైనను పని చేయనొల్లని యెడల వాడు భోజనము చేయకూడదని మీకు ఆజ్ఞాపించితిమి గదా'' యని పౌలు థెస్స లోనికయులకు వ్రాసాడు (2 థెస్స 3:10). ''యన్నే, యంబ్రే అనువారు మోషేను ఎదిరించినట్టు వీరును చెడిన మనస్సు కలిగి విశ్వాస విషయంలో భ్రష్టులై సత్యమును ఎదిరింతురు. అయినను వీరి అవివేక మేలాగు తేటపడెనో ఆలాగే వీరిది కూడ అందరికి తేటపడును గనుక వీరు ఇక ముందుకు సాగరు'' అని పౌలు మరల చెప్పాడు (2 తిమో 3:8-9).

"మోసపోకుడి, దేవుడు వెక్కిరింప బడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలయనగా తన శరీరేచ్ఛ లను బట్టి విత్తువాడు తనశరీరమునుండి క్షయమను పంట కోయును, ఆత్మను బట్టి విత్తు వాడు ఆత్మనుండి నిత్య జీవమను పంట కోయును'' (గలతీ 6:7-8).


పాపి మీదను, పాపము మీదను లేఖనములు విధించు శిక్షను బట్టి మనం జాగ్రత్తగా యుందుము గాక ! దేవుని యొక్కయు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు యొక్కయు రక్షణ కృపను మనం ఎంచుకొందుము గాక (1 యోహా 4:14; హెబ్రీ 5:8; మార్కు 16:15-16; యోహాను 14:15; మత్తయి 28:18-20).

- డేటన్ కీస్సీ

# మారుమనస్సు కఠినమైన ఆజ్ఞా ?

## Repentance : The hardest command ?

*- David W. Chadwell*




బైబిలు చేయు బోధలలో పాపముల విషయమై మారుమనస్సును గూర్చిన మన బాధ్యతను చాలా తక్కువ గ్రహించుకొను చున్నాము. బైబిలు దిగువ సంగతులను ప్రకటించుచున్నది. 1) మానవ జీవనంలో పాపం ఒక వాస్తవం. 2) ప్రతివాడు మారుమనస్సు పొందాలి. ఆదాము హవ్వల నుండి ఇశ్రాయేలీయులు నేర్చుకోవలసిన మొదటి పాఠం అది (ఆది.కా. 2.3). మానవ చరిత్ర అంతటిలోను ఆది నుండి అంతము వరకు పాపముల విషయమైన మారు మనస్సును గూర్చి బైబిలు చెప్పుచున్నది. పాపులు మారుమనస్సు పొందవలెనని ఆజ్ఞాపించుచున్నది. మరియు ప్రజలు మారుమనస్సు పొంద బాధ్యులని ప్రకటించుచున్నది.

మానవుడు మారుమనస్సు పొందగా దేవునిపై దాని ప్రభావమును లేఖనములు తెలియజేయుచున్నవి. ఒకని జీవితంలో యున్న పాపములు క్షమింపబడు టకు మారుమనస్సు అత్యవసరం (అపో.కా. 2:38). ఒకని పాపములు తుడిచి వేయ బడాలన్నా, ప్రభువు సముఖమున విశ్రాంతి పొందాలన్నా అతడు మారుమనస్సు పొందాలి (అపో.కా. 3:19).

మారుమనస్సు అనగా ఏమిటో తెలిసికోకుండా ఒకడు మారుమనస్సు ఎట్లు పొందుతాడు ? యేసుప్రభువు, అపోస్తలులు, క్రొత్త నిబంధన లేఖనములు బోధించిన మారుమనస్సును గూర్చి తెలిసికోకుండా ఒకడు మారుమనస్సు ఎట్లు పొందుతాడు ? మారు మనస్సును అర్థం చేసుకోవాలి ! మారుమనస్సు లేకుండా విశ్వాసము, బాప్తిస్మము అనునవి వ్యర్థమే. అవి క్రీస్తులో క్రొత్త జీవితాన్ని కలుగజేయనేరవు.

మారుమనస్సు అనగా నీ జీవితమును మార్చుకొనుట. నీ జీవితాన్ని పాపమునుండి మళ్లించి దేవునివైపుకు త్రిప్పుట యని అర్థము. మారు మనస్సు నీ హృదయ పరిస్థితిని మార్చుటకు నడిపించునట్లు



మనస్సును మార్చుకొనుట. అది నీ జీవితాన్ని మార్చుటకు సహకరించుటలో నీ ప్రవర్తనను మార్చుటయని ఒకరు చెప్పారు. అదంతయు సత్యమే. అయితే నీ దైనందిన చర్యలలో దాని అర్థము నెరుగుదువా ?

తప్పిపోయిన కుమారుని ఉపమానములో యేసు మారుమనస్సు యొక్క అర్థాన్ని వివరించారు (లూకా 15:11-24). ఒక మనుష్యుని చిన్న కుమారుడు, తనకు వయసు రాగానే తన తండ్రి యొక్కయు, అన్న యొక్కయు ఆధీనములో నుండి తప్పించుకోవాలను కొన్నాడు. అతని యువక వయస్సు, అహంభావము అట్లు నడిపించాయి. ఆస్థిలో తనకు వచ్చు భాగము నడిగి దానిని పొంది అతడు దూరదేశమునకు పోయాడు. అతడు తన ఆస్థినంతటిని దుర్వ్యాపారము వలన పాడుచేసికొనెను. అదంతయు ఖర్చు అయిపోయిన తరువాత ఆ దేశములో గొప్ప కరువు సంభవించగా అతనికి తినుటకు, ఎవడును ఏమియు ఇయ్యకపోయెను. అతడు యూదుడై యుండియు హేయమైన పందులు మేపు ఉద్యోగమునకు కుదిరెను (లేవీ 11:2, 4, 7, 8). ఆకలికి తట్టుకొనలేక అతడు పందులు తిను పొట్టుతో తన కడుపును నింపుకొనగోరెను.

అట్టి అత్యవసర పరిస్థితిలో అతడు బుద్ధి తెచ్చుకొన్నాడు. తన కంటే తన తండ్రి సేవకులు మంచి స్థితిలో యున్నారని అతడు గ్రహించుకొనెను. అతడు తన తప్పులను గూర్చి తానే బాధ్యుడనని గ్రహించుకొనెను. ఆ క్షణంలోనే అతడు దేవునికిని తన తండ్రికిని విరోధముగా పాపము చేసెనని గ్రహించుకొనెను. దాని నుండి బయటపడడానికి నిశ్చయించుకొనెను.

అది కఠినమైన నిర్ణయం ! అతడు లేచి తండ్రి యొద్దకు వెళ్ళి తన పాపము నొప్పుకొని, సేవకులలో ఒకనిగా చేర్చు కొనుమని అడుగుటకు నిశ్చయించుకొనెను. అట్టి విన్నపము చేయుటకు అతనికి హక్కేమియు లేదు. కుమారునిగా యుండే అర్హత అతడు కోల్పోయాడు. అయితే

అతడు తిరుగు ప్రయాణం మొదలు పెట్టాడు. అది సుదీర్ఘప్రయాణం. అతని తండ్రి అతనిని అంగీకరిస్తాడా ? అతని ఆకలి తీరునా ? తండ్రి అతని గూర్చి సిగ్గుపడునా ? సేవకులలో ఒకనిగా నైనా చేర్చుకొనునా ? ఫలితమేలాగున్నను సరే, అతడు లేచి తిరిగి వెళ్ళాడు.

మారుమనస్సు యొక్క శక్తివంతమైన వర్ణనయిది. మారుమనస్సును ఈ కథనము చక్కగా చిత్రీకరించుచున్నది. అతడు తన్ను తాను మోసగించుకొనుట ముగించుకొని తన జీవిత నిజపరిస్థితిని సరిగా అంచనా వేసుకొన్నాడు. తన పాపమును అపజయ మును, పొరబాట్లను గ్రహించుకొన్నాడు. తన నిర్ణయాలను బట్టి తన జీవతంలో పాపము ప్రవేశించిందనే సత్యాన్ని అంగీకరించాడు. తన ప్రవర్తన విషయమైన తన బాధ్యతను పూర్తిగా అంగీకరించాడు. తన దుష్క్రియ వలన తన తండ్రికి, దేవునికి వేదన




కలిగించానని అంగీకరించాడు. అతని పనికిమాలిన ప్రవర్తనను మార్చుకొన్నాడు. పందుల పాకలో నుండి బయటపడ్డాడు. యింటికి చేర్చుకొన్నాడు. తనను గూర్చిన సత్యాన్ని ఒప్పుకొన్నాడు.

మనలను క్షమించే దేవుని తత్వాన్ని తండ్రిలో మనకు ప్రగాఢంగా హత్తుకొనేలాగ వర్ణించబడింది. చిన్నకుమారుడు యింటిని విడిచివెళ్ళిన నాటినుండి తండ్రి అతనికొరకు అనుదినం కనిపెట్టుచూనే యున్నాడు. దూరమునచింపిరి. గుడ్డలతో అతడు కనబడగానే, తండ్రి అతన్ని గుర్తుపట్టాడు. అతడు పరుగెత్తికొని వెళ్ళాడు. ప్రేమతో అతని మెడమీద పడి ముద్దు పెట్టుకొన్నాడు. కౌగిలించుకొన్నాడు. కుమారుడు చేస్తున్న పాపపుటొప్పుకోలును సరిగ్గా విన్నాడో, లేదో తెలియదు గాని కుమారుని మారుమనస్సు యదార్థం అని అతడెరుగును ! అతన్ని కుమారునివలె అంగీకరించాడు. కుమారత్వాన్ని మరల ప్రతిష్టించాడు. గొప్ప విందు చేయించాడు. ఏలయనగా చనిపోయిన అతని కుమారుడు మరల బ్రతికాడు.

అదీ మారుమనస్సు. మన మారు మనస్సు యొక్క ప్రభావం దేవునిమీద అంత ఉంటాది. అది నీ జీవితంలో కూడ సంభవిస్తాది - నీవు మారుమనస్సు పొందినప్పుడు!

- డేవిడ్ ఛాడ్వెల్

# బాప్తిస్మమును గూర్చి తెలిసికొనదగిన అన్ని విషయములు

## All Things you should know about Baptism

*- Ira Y. Rice Jr.*

పరిచయము : దేనిని గూర్చియైనను సత్యము తెలిసికొనవలెనంటే, ఆ పరిశోధన, అంతయు 6 ప్రశ్నలకు పరిమితము చేయ బడును : ఎవరు, ఏమిటి, ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు, ఎట్లు ? (who, what, when, where, why and how) అనునవి. బాప్తిస్మము గూర్చి అనేకులలో గందర గోళము ఈనాడున్నది. బాప్తిస్మమును గూర్చి సరియైనఅవగాహన లేకపోవుట వలన కొంతమట్టుకైతే, మరికొంతమట్టుకు దానిని గూర్చి బుద్ధిపూర్వకముగా విత్తిన అబద్ధ బోధల వలన ఆ గందరగోళము సృష్టించబడినది.

మనము యేసు ప్రభువు యిచ్చినగొప్ప ఆజ్ఞను అతి విపులముగా పఠించి, పరీక్షించగా, ఒకడు క్రీస్తుకు విధేయుడగుటలో, మార్పు జెందుటలో, శిష్యుడగుటలో, క్రైస్తవుడై దేవుని బిడ్డయగుటలో బాప్తిస్మమున కున్న స్థానమును గమనించగలము. అట్టి పరిశోధన చేసిన తరువాత మానవుని రక్షణ సంకల్పములో బాప్తిస్మమున కున్న స్థానమును ఎవడు కాదనజాలడు. దేవుని రక్షణ సంకల్పమును మనము పరిపూర్ణముగా గ్రహించుకొనుటకు గాను బాప్తిస్మమును గూర్చిన గందరగోళమును, అబద్ధ బోధను తొలగించుట అత్యావసరము. అందువలన పై ప్రశ్నలను బాప్తిస్మమును గూర్చి ఇప్పుడు వేయుదము :

**I మొదటిగా, దేవుని వాక్యప్రకారము ఎవరు బాప్తిస్మము పొందవచ్చును ?**

లేఖనములలో బాప్తిస్మము పొంద వలసిన వయస్సు ఎక్కడా చెప్పబడలేదు. అయితే బాప్తిస్మము పొందుటకు కొన్ని పరిమితులు ఉంచబడెను.

1. అపో.కా. 8:36 లో ఫిలిప్పు నపుంసకుడు నీళ్లున్న యొకచోటికి వచ్చినప్పుడు, "ఇదిగో నీళ్ళు, నాకు బాప్తిస్మమిచ్చు టకు ఆటంకమేమి?" యని నపుంసకుడు అడిగెను.

దానికి జవాబుగా ఫిలిప్పు, "నీవు విశ్వసించిన యెడల పొందవచ్చును" అని చెప్పెను.

"నేను విశ్వసించుచున్నానని" నపుంసకుడు ఒప్పుకొనేవరకు ఫిలిప్పు అతనికి బాప్తిస్మమియ్యలేదని గమనించుము.

మార్కు 16:16 లో "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును". అని యేసు ప్రభువు చెప్పిన దానితో యిది ఏకీభవించుచున్నది.

2.పెంతెకొస్తు దినమున విశ్వాసులైన
ారు (హృదయములో నొచ్చుకొన్నవారు)
మేమేమి చేతుము ? అని యడిగినప్పుడు
ుతురు యిచ్చిన జవాబేమిటి ? (అపొ.కా.
:37-38).

"మీలో ప్రతివాడును మారుమనస్సు
ొంది బాప్తిస్మము పొందుడి".

3.పైన చెప్పబడిన సంగతులను బట్టి
కడు బాప్తిస్మము పొందకముందు కనీసము
ఈ దిగువ మూడింటిని చేసి యుండాలి :

క్రీస్తునందు విశ్వాసముంచాలి.
మారుమనస్సు పొందియుండాలి
క్రీస్త నందలి విశ్వాసమును ఒప్పుకొని
యుండాలి.

ముగింపు : మారుమనస్సు పొందిన
ిశ్వాసి ఎవడైనను, క్రీస్తునందలి తన విశ్వా
ము ఒప్పుకొంటే, బాప్తిస్మము పొందవచ్చును.

ప్రశ్న : పసిపిల్లలు క్రీస్తునందు
ిశ్వాసముంచగలరా ?
పసిపిల్లలు పాపముల విషయమై
ారుమనస్సు పొందగలరా ?
పసిపిల్లలు విశ్వాసమును నోటితో
ప్పుకొనగలరా ?

అట్టి ప్రశ్నలు నిజానికి అర్ధరహిత
ునవి. పసిపిల్లలు ఈ మూడింటిలో యేదీ
ేయులేరు. అందువలన లేఖనముల
్రకారము పసిపిల్లలకు బాప్తిస్మము
య్యరాదు. అసలు వారెందుకు బాప్తిస్మము
పొందాలి ? వారెన్నడు పాపము చేయు
నందున నశించిన స్థితిలో యున్నవారు
కారు. నశించిన స్థితిలో లేనందున, వారు
రక్షణ పొందనక్కరలేదు. నిజానికి వారు
సురక్షితులే. "అట్టివారిదే పరలోక రాజ్యమని"
యేసుప్రభువు చెప్పారు ! (మత్తయి 19:14)

ప్రశ్న : లేఖనముల ప్రకారము
పసిపిల్లలు బాప్తిస్మము పొందనవసరం లేదు.
లేకపోతే ఒకడు బాప్తిస్మము పొందుటకు
గాను ఎంత వయస్సు కలిగియుండాలి ?
దేవుని వాక్యములో ఈ ప్రశ్నకు సూటిగా
జవాబీయుబడలేదు గాని, బాప్తిస్మము
పొందుటకు ముందు ఒకనికి ఉండవలసిన
అర్హతలను గూర్చి అందు ఇయ్యబడింది.
అవి విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలు
అనునవి. గనుక ఒకడు ఈ సంగతులు
చేయడానికి ఎప్పుడు వయస్సు గలవాడయితే
అప్పుడతడు బాప్తిస్మము పొందవచ్చును.

## IIబాప్తిస్మము అనగా యేమిటి ?

యూదుల యుగంలో కనీసం మూడు
బాప్తిస్మములను గూర్చి చదువగలము.
1) ఇశ్రాయేలీయులు మోషేను బట్టి
మేఘములోను, సముద్రములోను
బాప్తిస్మము పొందిరి (1 కొరింథీ 10:2).
2) యోహాను యొక్క బాప్తిస్మము
3) శ్రమల బాప్తిస్మము. యిది కల్వరిపై
యేసుప్రభువు అనుభవించినది. ఈ
మూడు కూడ యూదుల యుగములోనివే.
గాని ఆ యుగములోని దేదియు క్రీస్తు

యుగము లోనికి తీసికొనిరాబడలేదు.

క్రీస్తు యుగములో కూడ రెండేరెండు బాప్తిస్మములు గోచరమగును. ఎఫెసీ 4:5లో "బాప్తిస్మము ఒక్కటే" యని చెప్పబడి నందున, క్రీ॥శ 62-63లో ఎఫెసీ పత్రిక వ్రాయబడు సరికి ఆ రెంటిలో ఏదో ఒకటి దాని ప్రయోజనమును నెరవేర్చి అదృశ్య మాయెనని గ్రహింపగును. యేసుప్రభువు వాగ్దానము చేసినరీతిగా (అపో.కా. 1:5), ఆయన 12 మంది అపొస్తలులు "పరిశుద్ధాత్మ బాప్తిస్మమును" పొందిరి (అపో.కా. 2). అటుతరువాత వారివలెనే ఆ ప్రశస్త వరమును అపో.కా. 10వ అధ్యాయములో కొర్నేలి, అతని యింటివారు పొందిరి. బైబిలు అంతటిలోను మనకు కనబడు పరిశుద్ధాత్మ బాప్తిస్మపు సందర్భములు ఈ రెండే రెండు.

ఎఫెసులోని వారు పొందిన బాప్తిస్మము అయిదవది. ఆఖరుది, అదే నిలచి యుండునది. అది పైన చెప్పిన వాటిలోనిది కాదు. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును దేవుడు మాత్రమే ఇయ్యగలడు. అయితే ఈ యుగాంతము వరకు నిలిచియుండు బాప్తిస్మము ఒకే ఒక్కటి యున్నది. అది మానవులచే ఇయ్యబడవలెను. అది గొప్ప ఆజ్ఞలో క్రీస్తుచే ఆజ్ఞాపింపబడిన బాప్తిస్మము. యేసు ప్రభువు మరణించి, సమాధి చేయబడి, తిరిగి లేచిన తరువాత తన అపొస్తలులను (మానవులను) "మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమియ్యుడి" యని ఆజ్ఞాపించెను (మత్తయి 28:19). ఆ రీతిగా బాప్తిస్మము పొందినవారు కూడ అపొస్తలులకు యేమి ఆజ్ఞాపింపబడెనో (బాప్తిస్మము మొదలుగునవి) వాటినే వారు కూడ గైకొనవలెనని బోధింపబడవలెను. యిది యుగ సమాప్తి వరకు జరుగవలెను.

పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఒకడు విధేయత చూపించగల్గునట్టిది కాదు. అది ఆజ్ఞాపింపబడినట్టిది కాదు. కాని గొప్ప ఆజ్ఞ యొక్క బాప్తిస్మమునకు మానవుడు విధేయత చూపవలసినట్టిదే. అది ఆజ్ఞ. యేసుప్రభువు పరమున కారోహణము కాకముందు ఈ బాప్తిస్మమును ఆజ్ఞాపించగా, పదిరోజుల తరువాత అది అమలు చేయబడెను. పెంతెకొస్తు దినమున మొదటి సువార్త ప్రసంగమును వినిన వారిపై పేతురు దీనిని బంధించెను. అది క్రీస్తు యుగారంభము. అతని ప్రసంగమును వినినవారు "మేమేమి చేతుమని?" అడిగారు. అందుకు పేతురు "మీరు మారుమనస్సు పొంది మీలో ప్రతివాడును యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" యని ఆజ్ఞాపించెను (అపో.కా. 2:38). "కాబట్టి అతని వాక్యము వినిన వారు బాప్తిస్మము పొందిరి" (2:41). దరిమిలా మార్పుజెందిన వారందరు ఈ బాప్తిస్మమునకు లోబడినవారే. అందులో

ఎఫెసులోని క్రైస్తవులు కూడ యుండిరి. వారికే "బాప్తిస్మము ఒక్కటేయని" చెప్పబడెను (ఎఫెసీ 4:5). దీనినంతటినీ మనసులో యుంచుకొని బాప్తిస్మమనగా యేమిటి ? అని మరల ప్రశ్నించుకొందము:

## మొదటిగా, బాప్తిస్మము ఒక సమాధియని నిర్వచింపవచ్చును

1. దీనిని గూర్చి మనం ఊహించు కోనవసరం లేదు.

ఎ) "మనము బాప్తిస్మము వలన... ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి"యని రోమా 6:4 చెప్పుచున్నది.

బి) "మీరు బాప్తిస్మము నందు ఆయనతో కూడ పాతిపెట్టబడిన వారై..." యని కొలస్స 2:12 చెప్పుచున్నది.


2. బాప్తిస్మములో పాతిపెట్టబడుట ఎందుకు జరుగుచున్నదంటే, దానిలో క్రీస్తు మరణము మిళితమై యున్నది. జాగ్రత్తగ గమనించుము...

ఎ) రోమా 6:3-5. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా ? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచు కొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయన తో ఐక్యము గలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఐక్యము గలవారమై యుందుము."

ప్రశ్న : ఆయన మరణము యొక్క సాదృశ్యమందు మనము ఐక్యము గల వారమై యుండకపోతే ఆయన పున రుత్థానము యొక్క సాదృశ్యమందు ఐక్యముగల వారమగుదుమా ? ఇంకా ఆలోచించుము...

బి) కొలస్స 2:12, "మీరు బాప్తిస్మ మందు ఆయనతో కూడ పాతిపెట్టబడిన వారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి."

గమనిక : బాప్తిస్మము పొందునప్పుడు యేసు మరణము యొక్క సాదృశ్యమందు ఏకమవుచు పాతిపెట్టబడుచున్నామని దేవుని వాక్యము చెప్పుచుండగా, యేసు అను చరులమని చెప్పుకొను కొందరు బాప్తిస్మము పొందుటకు నిరాకరింతురేల ? బాప్తిస్మము నీటిలో ముంచబడుటయే. ఏలయనగా ముంచబడుటలోనే నీటిలో పాతిపెట్ట బడుట, దాని నుండి తిరిగిలేచుట యున్నవి. అది యేసు యొక్క పునరుత్థానము నకు సాదృశ్యముగా యున్నది. బాప్తిస్మమునకు బదులు చిలకరింపు, కుమ్మరింపులను కొందరు ప్రవేశపెట్టినను వాటిలోయేసు



మరణము యొక్క సాదృశ్యము నాశనము చేయబడుటే గాక, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యము కూడ నాశనం గావించబడినది. ఏలయనగా చిలకరింపు, కుమ్మరింపులను వాటిలో ఏరకమైన పాతిపెట్టుట జరుగదు. అందువలన వాటిలో యేసుయొక్క మరణ పునరుత్థానముల సాదృశ్యము యేమీ లేదు. పాతిపెట్టబడక పోతే, పునరుత్థానము లేదు. అందువలన చిలకరింపు, కుమ్మరింపులు బాప్తిస్మము కావు. బాప్తిస్మములో మనము పాతిపెట్ట బడాలి. ముంచడములో మనము పాతిపెట్ట బడుదుము, గనుక బాప్తిస్మమనగా ముంచడమే.

ఇదంతయు చాల విపులముగానే యున్నది. గనుక యిది సత్యము. చిలకరింపు, కుమ్మరింపులు బాప్తిస్మము కానందున, అవి అసలు ఎట్లు ప్రవేశపెట్ట బడెను ? అవి దేవుని వాక్యములో మాత్రము పరిచయము చేయబడలేదు ! ఇంచుమించు క్రీస్తుశకము రెండవ శతాబ్దములో చిలకరింపు, కుమ్మరింపుల రికార్డు మనకు కనబడును. అప్పటికే బైబిలు అంతయు సంపూర్తిగ లిఖించబడెను. క్రీస్తుసంఘము స్థాపించబడి, ముంచడము మాత్రమే అమలు చేయబడి వందసం॥లు పైగా ఆయెను.

రోగులైన వారికి బాప్తిస్మమునకు బదులు చిలకరింపుగాని, కుమ్మరింపుగాని ఇయ్యవచ్చునని ఆ కాలములో ఎవరో తలంచారు. అది కూడ వారు చనిపోయే స్థితిలో యుంటే అట్టిది జరిగించవచ్చునని

తలంచారు. మొదట్లో చిలకరింపుగాని, కుమ్మరింపు గాని, బాప్తిస్మమని యెవరు తలంచలేదు. ఏలయనగా క్రొత్త నిబంధన లేఖనములు గ్రీకు భాషలో వ్రాయబడెను. మరియు గ్రీకులో 'బాప్తిస్మన్', 'బాప్టిజో' అను పదములకు చిలకరింపు, కుమ్మరింపు అను అర్థము రానేరాదు. గ్రీకులో ఆ మాటలకు ముంచుట, ముంచు, ముంచుట ద్వారా కడుగుట, నీటిలో కడుగుట, పూర్తిగా మునుగుటయని అర్థము. ఈ మాటలలో దేనికైనను చిలకరించుట, కుమ్మరించుట యను భావమున్నదా ?

గ్రీకుభాష వచ్చిన వాడెవడేగాని, పామరుడే గాని బాప్తిస్మస్, బాప్టిజో అను పదములకు చిలకరించుట, కుమ్మరించుట యని అనువాదము చేయడు. బాప్తిస్మ మనగా చిలకరింపు, కుమ్మరింపు కానప్పుడు వాటితోనే ఎందుకు సంతృప్తి జెందాలి ? మనము తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి చిలకరింప బడాలని దేవుడు మనలను ఆజ్ఞాపించలేదు. సరిగదా ఆయన నామమున మనము బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపింపబడితిమి !

చిలకరింపు, బాప్తిస్మము రెండు మంచివే అయినట్లయితే, బైబిలు అట్లు ఎందుకు చెప్పుటలేదు ? క్రొత్త నిబంధన సంఘములో చిలకరింపు, కుమ్మరింపులు ఎన్నడు సిద్ధాంతములోగాని ఆచరణలోగాని లేనేలేవు. వాటిని "అధికారపూర్వకంగా" క్రీ.శ. 1311 వరకు ఎవరు అంగీకరించలేదు. అయితే ఆ సం॥లో రావెన్నలో జరిగిన రోమన్ కేథలిక్కుల సభలో వారు "అధికార గుర్తింపు" ఇచ్చుట జరిగినది ! క్రీస్తు తన సంఘమును స్థాపించిన 1300 సం॥లు తరువాత ఈ దుర్బోధకు మానవ మత గురువులు గుర్తింపు యిచ్చిరి. గనుక బాప్తిస్మమునకు బదులు చిలకరింపు, కుమ్మరింపుల ననుసరించు వారు దేవుని వాక్యమును గాక విశ్వాస భ్రష్టత్వములో పడిన రోమన్ కేథలిక్కుల ననుసరించు చున్నారు. సత్యం యేమంటే బాప్తిస్మమనగా అప్పుడు, ఇప్పుడు కూడ ముంచడమే.

### III ఎప్పుడు బాప్తిస్మము పొందాలి ?

గమనిక : బాప్తిస్మము పొందుటకు కొందరు వాయిదా వేస్తారు. కొందరు బోధకులైతే ఏదో ఒక పండుగ రోజున అందరికీ బాప్తిస్మమిచ్చుటకు అట్టివారిని పోగుచేసి ఉంచుతారు. దీనిని బట్టి ఎప్పుడో ఒకప్పుడు బాప్తిస్మము పొందవచ్చని మనం తలంచవచ్చును. అయితే దేవుని వాక్యమును జాగ్రత్తగ చదివినయెడల, క్రొత్త నిబంధన కాలములోన మయుమును పోనీయకుండా, తక్షణమే (అర్జంటుగా) బాప్తిస్మమియ్యబడినట్లు మనం చూడగలము.

**A) పెంకొస్తునాడు మార్పుజెందిన వారు బాప్తిస్మము పొందుటకు కనిపెట్టలేదు.**

క్రీస్తు యుగంలో మొట్టమొదటి సువార్త

ప్రసంగమును ఆరోజున జన సమూహ ములు వినిరి (అపో.కా. 2:14-36).

హృదయములో నొచ్చుకొని, మేమేమి చేతుమని ? వారు అడిగారు (37 వ)

వారేమి చేయాలో పేతురు వారికి తెలియజేసాడు (38 వ)

వారు మారుమనస్సు పొంది ఎందుకు బాప్తిస్మము పొందాలో అతడు వారికి వివరించాడు.

ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి రక్షణ పొందుడని అతడు వారిని హెచ్చరించాడు (40 వ)

కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి.

వారెప్పుడు పొందిరి ?

ఆ దినమందే (41 వ)

**B) సమరయులు కనిపెట్టలేదు !**

ఫిలిప్పు క్రీస్తును గూర్చి వారికి ప్రకటించెను (అపో.కా. 8:5).

జన సమూహము అతని మాటలకు ఏక మనస్సుతో లక్ష్యముంచిరి (6వ)

వారు ఫిలిప్పు ప్రకటించిన సువార్తను నమ్మి పురుషులును, స్త్రీలును బాప్తిస్మము పొందిరి (12 వ.)

**C) గారడీ వాడైన సీమోను కనిపెట్టలేదు!**

అప్పుడు సీమోను కూడ నమ్మి బాప్తిస్మము పొందెను (13వ)

**D) ఐతియొపీయ నపుంసకుడు కనిపెట్టలేదు !** (అపో.కా. 8:35-39)

ఫిలిప్పు అతనికి యేసును గూర్చి ప్రకటించెను (35 వ).

నీళ్ళున్న ఒక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు బాప్తిస్మము కోరెను (36 వ)

అతడు విశ్వసించిన యెడల పొందవచ్చునని ఫిలిప్పు చెప్పెను (37వ)

నపుంసకుడు తన విశ్వాసమును ఒప్పుకొనెను.

అంతట రథము నిలుపుమని అతడు ఆజ్ఞాపించి బాప్తిస్మము పొందెను. తరువాత తన ప్రయాణమును కొనసాగించెను (38, 39 వ).

గమనిక : ~~ఈ~~నాటి ఆచారమునకు దేవుని వాక్యమునకు ఎంత తేడా యున్నదో!

**E) తార్సువాడైన సౌలు కనిపెట్టలేదు!**

అననీయ అను బోధకుడు దేవునిచేత పంపబడిన వాడై సౌలు ఉన్న యింట ప్రవేశించెను (అపో.కా. 9:17)

అతడు సౌలుకు యేసును గూర్చి బోధించెను (9:1, 22:14-16).

వెంటనే సౌలుకు మూడు సంగతులు జరిగెను :

అతని కన్నుల నుండి పొరలవంటివి రాలెను (9:18)

వెంటనే అతడు దృష్టి పొందెను.

నీవు తడవుచేయుట ఎందుకు ? లేచి బాప్తిస్మము పొందుమని అననీయ అతనితో చెప్పగా వెంటనే సౌలు లేచి బాప్తిస్మము పొందెను (9:18, 22:16).

గమనిక : ఇదంతయు ఎప్పుడు జరిగెను ? సౌలు ఆహారము పుచ్చుకొనక ముందే జరిగెను. అప్పటికి అతడు మూడు రోజుల నుండి భోజనము చేయకుండినను, అతడు బాప్తిస్మము పొందిన తరువాతనే ఆహారము పుచ్చుకొని బలవడెనని లేఖనములు చెప్పుచున్నవి (9:18).

**F) ఫిలిప్పియి చెరసాల నాయకుడు కనిపెట్టలేదు !**

పౌలు, సీలాలు అతనికిని, అతని యింటనున్న వారందరికిని దేవుని వాక్యము బోధించిరి (అపొ.కా. 16:32).

రాత్రి ఆ గడియలోనే చెరసాల నాయకుడు వారిని తీసికొనివచ్చి :

వారి గాయములు కడిగెను.

వెంటనే అతడును, అతని యింటి వారందరును బాప్తిస్మము పొందిరి (33వ)

**F) ఎఫెసీయులు కనిపెట్టలేదు !**

పౌలు ఎఫెసునకు వచ్చెను (అపొ.కా. 19:1)

అక్కడ అతడు కొందరు శిష్యులను కనుగొనెను.

పరిశుద్ధాత్మని గూర్చి వారు ఎరుగనందున వారి బాప్తిస్మమును గూర్చి అతడు వారిని ప్రశ్నించెను.

వారు సరియైన బాప్తిస్మము పొందలేదని గ్రహించి పౌలు వారికి యేసుక్రీస్తును గూర్చి బోధించెను (3-4 వ)

"వారు ఆ మాటలు విని ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొందిరి" (5వ). వారు కనిపెట్టిరా ? లేనే లేదు !

గమనిక : క్రొత్త నిబంధనలో ప్రజలు విశ్వాసులు కాగానే, వారు తినడానికి, నిద్రపోడానికి, మొదలగు వాటికి కనిపెట్టలేదు. వారు వెంటనే, తక్షణమే బాప్తిస్మము పొందిరి.

**IV బాపిస్మము ఎక్కడ పొందాలి ?**

**A) క్రొత్త నిబంధన బాప్తిస్మముకు నీళ్లున్న యొకచోటు అవసరం**

కొర్నేలి యింటి దగ్గర పేతురు, "వీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్ళకు ఆటంకము చేయగలడా ?" యని అడిగెను (అపొ.కా. 10:47).

**B) క్రొత్త నిబంధన బాప్తిస్మములో నీళ్ల దగ్గరకు రావలెను**

ఫిలిప్పు నపుంసకునికి యేసును గూర్చి బోధించగా, వారు నీళ్లున్న యొక చోటికి

వచ్చిరి (అపొ.కా. 8:36).

అది భ్రమ కాదు, నిజమైన నీరే, ఏలయనగా నపుంసకుడు, "ఇదిగో నీళ్లు, బాప్తిస్మమిచ్చుటకు నాకు ఆటంకమేమని ?" యడిగెను (8:36).

**C) క్రొత్త నిబంధన బాప్తిస్మములో నీటిలోనికి దిగుట జరగవలెను**

నపుంసకుడు "రథము నిలుపుమని ఆజ్ఞాపించెను, ఫిలిప్పు నపుంసకుడు, ఇద్దరు నీళ్లలోనికి దిగిరి".

**D) క్రొత్త నిబంధన బాప్తిస్మము నీటిలో ఒక సమాధి**

ఇద్దరు నీళ్లలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను.

ఎ) "మనము బాప్తిస్మము వలన ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి" రోమా 6:4

బి) "బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడిన వారై..." కొలస్స 2:12.

**E) క్రొత్త నిబంధన బాప్తిస్మములో పునరుత్థానము ఉన్నది**

"మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఐక్యముగల వారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఐక్యము గలవారమై యందుము" (రోమా 6:5).

"బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడిన వారై... ఆయనతో కూడ లేచితిరి" (కొలస్స 2:12).

**F) క్రొత్త నిబంధన బాప్తిస్మములో నీటిలోనుండి వెడలి వచ్చుట జరుగును**

"వారు నీటిలో నుండి వెడలివచ్చి నప్పుడు..." (అపొ.కా. 8:39).

గమనిక : చిలకరింపు, కుమ్మరింపులు క్రొత్త నిబంధనకు ఎంత వ్యతిరేకముగా యున్నవో! వాటికి, బాప్తిస్మమునకు ఒకే ఒక అంశము, నీరు అవుసరమైయున్నది. గాని అది అంతవరకే, ఏలయనగా బాప్తిస్మమునకు విస్తారమైన నీరు అవసరం (యోహాను 3:23). క్రొత్త నిబంధన బాప్తిస్మము యిచ్చువాడు, పొందువాడు నీళ్ల యొద్దకు వెళ్లుట జరిగితే చిలకరింపు, కుమ్మరింపులలో నీరు వారి దగ్గరకు తీసికొని రాబడును (కేవలం బైబిలుకు వ్యతిరేకం!). క్రొత్త నిబంధన బాప్తిస్మములో నీటిలోనికి దిగుట జరిగితే, చిలకరింపు, కుమ్మరింపులలో వారు నీటిబయటనే యుందురు (అంటే కేవలం బైబిలుకు వ్యతిరేకం!). క్రొత్త నిబంధన బాప్తిస్మములో యేసు యొక్క మరణ సమాధి పునరుత్థానముల సాదృశ్యం ఉంటే, చిలకరింపు, కుమ్మరింపులలో సమాధిలేదు, పునరుత్థానములేదు, సాదృశ్యం అంతకు ముందే లేదు. క్రొత్త నిబంధన

బాప్తిస్మములో నీటిలోనుండి వెడలి వచ్చుట జరిగితే, చిలకరింపు, కుమ్మరింపులలో ఒకడు నీటిలోనికి వెళ్లడు గనుక దానిలో నుండి బయటకు వచ్చే ప్రసక్తే లేదు. చిలకరింపు, కుమ్మరింపులు, క్రొత్త నిబంధన బాప్తిస్మము ఒక్కటేయని ఎవరైనా ఎట్లు చెప్పగలరు ?!

**V బాప్తిస్మము ఎందుకు పొందాలి ?**

రక్షింపబడుటకు బాప్తిస్మము పొందాలి (మార్కు 16:16; అపొ.కా. 2:38-41; 1 పేతురు 3:21)

దేవుని రాజ్యములో ప్రవేశించుటకు (నీటి మూలముగను, ఆత్మమూలముగను తిరిగి జన్మించాలి) బాప్తిస్మము పొందాలి (యోహాను 3:3-5)

పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి (అపొ.కా. 2:38)

పరిశుద్ధాత్మయను వరమును పొందుటకు బాప్తిస్మము పొందాలి (అపొ.కా. 2:38)

సంతోషించుచు నీ త్రోవలో వెళ్లుటకు (అపొ.కా. 8:38-39; 16:34)

పాపములు కడిగి వేసుకొనుటకు బాప్తిస్మము పొందాలి (అపొ.కా. 22:16)

క్రీస్తులో ప్రవేశించుటకు బాప్తిస్మము పొందాలి (రోమా 6:3; గలతీ 3:26-27)

**VI బాప్తిస్మము ఎట్లు పొందాలి ?**

దేవుడు ఆజ్ఞాపించినది యావత్తు మనం అనుసరించు చుండి యెడల దానిని చేయవలసిన పద్ధతిని మనకు దేవుని గ్రంథం ఇచ్చుటలేదు. దేవుడు కోరుచున్నదేదో ఆయన గ్రంథములో మనకు విపులముగా చెప్పబడినది. మనము మర్యాదగాను, క్రమముగాను దేవుని ఆజ్ఞకు లోబడాలని ఆయన కోరుచున్నాడు (1 కొరింథీ 14:40).

ఎవరు బాప్తిస్మము పొందాలి ? క్రీస్తును ఒప్పుకొను మారుమనస్సు పొందిన విశ్వాసి ఎవరైనను బాప్తిస్మము పొందవచ్చును.

బాప్తిస్మమనగా యేమిటి ? మారుమనస్సు పొంది క్రీస్తునందు విశ్వాసియైన వాడు నీటిలో ముంచబడుట.

ఎప్పుడు బాప్తిస్మము పొందాలి ? ఒకడు విశ్వసించి, మారుమనస్సు పొంది, క్రీస్తును ఒప్పుకొనిన ఆ గడియయందే, వెంటనే, తక్షణమే.

ఎక్కడ బాప్తిస్మము పొందాలి ? విస్తారమైన నీళ్లలో.

ఎందుకు ? రక్షింపబడుటకు, దేవుని రాజ్యములో ప్రవేశించుటకు, పాపక్షమాపణ కొరకు, పరిశుద్ధాత్మయను వరమును పొందుటకు, పాపములు కడిగివేసు కొనుటకు, క్రీస్తులో ప్రవేశించుటకు, సంతోషించుటకు.

ఎట్లు ? మర్యాదగాను, క్రమముగాను.

- ఐరా రైస్ Jr.

# సిలువ వర్తమానము : క్షమాపణ

## Message from the Cross : Forgiving

*- Royce Frederick*

"వారు కపాలమను అర్థమిచ్చు గొల్గొతా అనబడిన చోటికి వచ్చి చేదు కలిపిన ద్రాక్షరసమును ఆయనకు త్రాగనిచ్చిరి గాని ఆయన దానిని చూచి త్రాగ నొల్లక పోయెను. వారాయనను సిలువవేసిన పిమ్మట..." (మత్తయి 27:33-35).

ఈ సమయంలో మన ప్రభువు గలిలయ సముద్రము దారిని ఒక కొండ మీద కూర్చుని బోధించుట లేదు. యెరూషలేము దేవాలయములో ఏదో ఒక మండపము దగ్గర కూడ లేరు. ఆయన చెప్పే ప్రతి మాటను జాగ్రత్తగా ఆలకించే గొప్ప జనసమూహము ఆయన వద్ద లేరు. గాని ఆయన బహిరంగముగా హత్య చేయబడు చున్నారు. ఆయన మిత్రులాయనను విడిచిపారిపోయారు. నాటి మతనాయకులు ఆయనను దేవుని శత్రువన్నారు. "ఈయన యందు ఏ దోషమును నాకు కనబడుట లేదంటూనే" రోమా అధిపతి ఆయనను సిలువ వేయుటకు అప్పగించాడు (లూకా 23:4, 14; యోహాను 18:38; 19:4-6). ఈ సమయంలో ఆయన ఏమి చెబుతారు? "తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని" ఆయన ప్రార్థించారు (లూకా 23:34).

మనం గాయపరచబడితే క్షమించడం కష్టమే. అందుకు కొన్ని సంవత్సరాలు పట్టవచ్చును. గాని ఈ మనుష్యులు ఆయనను హత్య చేయుచుండగా ఆయన వారిని క్షమించారు. ఆయన మృత్యువు నిచ్చిన వారికి జీవం ఆయన కోరారు. ఎవడును నిత్యనాశనం పొందాలని దేవుడు కాంక్షించుట లేదు (యెహెజ్కేలు 33:11; 2 పేతురు 3:9, 1 తిమో 2:4).

గలిలయలో జన సమూహములతో యేసు ఇట్లు చెప్పారు : "మీరు పరలోక మందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారి కొరకు ప్రార్ధన చేయుడి" (మత్తయి 5:44). ఆయన చెప్పారు. అట్లే చేసారు. "మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన యెడల మీ పరలోకపు తండ్రియు మీ అపరాధ ములు క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపకపోయిన యెడల మీ తండ్రియు మీ అరాధములను క్షమింపడు" అని కూడ ఆయన బోధించారు (మత్తయి 6:12, 14-15; రోమా 12:14-21; యాకోబు 2:13; కొలస్స 3:13).

పరలోకం చేరాలంటే మనం క్షమించాలి, క్షమించబడాలి !!

-రోయస్ ఫ్రెడరిక్

# దేవుని కుటుంబము

## God's Family

*- Roy D. Baker*




"ఆయన జనసమూహములతో ఇంక మాటలాడు చుండగా ఇదిగో ఆయన తల్లియు సహోదరులును ఆయనతో మాటలాడ గోరుచు వెలుపల నిలిచి యుండిరి. అప్పుడొకడు - ఇదిగో నీ తల్లియు సహోదరులును నీతో మాటలాడ వలెనని వెలుపల నిలిచియున్నారని ఆయనతో చెప్పెను. అందుకాయన తనతో ఈ సంగతి చెప్పిన వాని చూచి తనశిష్యుల వైపు చెయ్యి చాపి, ఇదిగో నా తల్లియు, నా సహోదరులును; పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియునననెను" (మత్తయి 12:46-50).

పై లేఖన భాగము ఆత్మీయ సంబంధములను గూర్చి గొప్ప పాఠము బోధించుచున్నది. యేసు గలిలయ ప్రాంతములలో బోధించుచు, అద్భుత ములు చేయుచు, ప్రజలను ఆశ్చర్యచకితు లను చేయుచు వచ్చెను. ఆయన ప్రఖ్యాతి దేశమంతటా వ్యాపించెను. ఆయన

ఎక్కడకు వెళ్ళినా గొప్ప జనసమూహములు ఆయన వెంట వెళ్లెను.

యేసు బహిరంగ పరిచర్య నారంభించి నప్పుడు ఎవరు ఆయనను అర్ధం చేసికొన లేదు. ఆయన సహోదరులే ఆయన యందు విశ్వాసముంచలేదు (యోహాను 7:5). ఆయన ఇంటివారు ఆయన సంగతి విని ''ఆయన మతి చలించినదని చెప్పి ఆయనను పట్టుకొనబోయిరి'' (మార్కు 3:21). ఆయన తల్లియు సహోదరులు ఆయనతో మాటలాడవలెనని వెలుపల నిలిచి యుండిరని పై లేఖన భాగము చెప్పుచున్నది. గాని అనేక జనులుండుట వలన వారాయన దగ్గరకు చేరలేకపోయిరి. వారాయనతో ఎందుకు మాటలాడుగోరు చున్నారో బైబిలు చెప్పుటలేదు. వారాయన దగ్గరకు చేరలేకపోయినందు "నీ తల్లియు నీ సహోదులు నీ కొరకు వేచియున్నారని" ఎవరో ఆయన చెవిలో చెప్పారు.

ఆయన భౌతిక సంబంధాన్ని బట్టియే గాక, దేవుని యందు విశ్వాసముంచి ఆయనకు లోబడువారే ఆయనకు అత్యంత సన్నిహితులని యేసు జవాబిచ్చారు. ఆయన ప్రజల తట్టు తిరిగి "నా తల్లియు నా సహోదరులు ఎవరు ?'' అని అడిగి వారిని ఆశ్చర్యపరిచారు. ఆయన భౌతిక స్థాయి నుండి గాక తన సంబంధ బాంధవ్యాలను ఆత్మీయ స్థాయికి (పైకి) తీసికొని వెళ్లారు. "ఇదిగో నా తల్లియు, నా సహోదరులును; పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియు'' అని ఆయన చెప్పెను. ఇంకో మాటలో దేవుని చిత్తము చొప్పున జరిగించువారే ఆయన యొక్క కుటుంబమని ఆయన చెప్పెను.

భూ సంబంధమైన తన కుటుంబము యెడల యేసు ఏ రీతిగా కూడ కృతఘ్నత చూపలేదు. అది ఆయన ఉద్దేశ్యము కూడ కాదు, సరిగదా ఆయన వారికి కృతజ్ఞత చూపారు. తన తల్లి, సహోదరులు ఆయనకు ఎంత ప్రియమో, అంత బలంగా, ప్రియంగా కూడ ఆత్మీయ సంబంధముంటాదని ఆయన యొక్క భావము. ఆయనను కనిపెంచిన తల్లి యెడల ఆయన ఎప్పుడు గౌరవంగానే ప్రవర్తించారు. ఆవేదన గల హృదయంతో ఆమె ఆయనను వెంబడించి నది. మనం సిలువ యొద్దకు చేరితే యేసు తన శ్రమను, వేదనను, గొప్ప హింసను మరచి తన తల్లి యొక్క సంరక్షణను గూర్చి ఆందోళన చెందిన వానిగా మనకగు పడతారు.

ఆయన తన కుటుంబ సభ్యుల యెడల ప్రేమతో యుండెను. గాని పరలోక మందున్న తన తండ్రి యెడల గల భావములు, ఆయన పిలుపును బట్టి, భౌతిక కుటుంబ బంధములు ఆయన జీవితంలో



ద్వితీయస్థానము నాక్రమించినవి. ఆత్మీయ సంబంధములను గూర్చి బోధించే అవకాశము ఈ సంఘటన వలన ఆయనకు లభించినది. మనం దేవుని చేతికి అప్పగించు కొంటే ఆయన కుటుంబ సభ్యులం.

దేవుని వాక్యాన్ని విని దానికి లోబడు వారు యేసు యొక్క దగ్గర బంధువుల గుదురనుట ఎంత ధన్యతయో, ఎంత గొప్ప తరుణమో ! ఈ ఆత్మీయ సంబంధము రక్త సంబంధముకన్నా బలమైనది. భౌతిక సంబంధము తాత్కాలికం. క్రీస్తుతో సంబంధం ఆత్మీయం. అది నిత్యం. ఆయన యందలి విశ్వాసులందరు దేవుని కుటుంబసభ్యులు. ఆయన వారిని ప్రేమతో బంధించియుంచారు. "పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియునని" యేసు చెప్పారు.

మన శిష్యత్వపు పరీక్ష దేవుని చిత్తానికి లోబడుటలో యున్నది. దేవుని చిత్తానికి లోబడు వారిని యేసు నా సహోదరి, నా సహోదరుడు, నా తల్లి అని యేసు పిలుచు చున్నారు. ఎందువలన ? ఏలయనగా ఆయనకు లోబడువారు ఆయన చెప్పినట్లు చేస్తారు. విధేయత చూపుటలో ఒకడు మొదట విశ్వసించును. తన గత పాపముల విషయం మారు మనస్సు పొందును, పాప క్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందును. ఈ యాజ్ఞలకు లోబడువారు ఆయన సంఘముతో చేర్చబడుదురు. అది దేవుని కుటుంబము. వారాయన శరీరములో సభ్యులు. ఒకరికొకరు అవయవములు.

దేవుని కుటుంబములో అందరు సమానులే. ఎవరుహెచ్చుతగ్గులు కారు. మీరు దేవుని వాక్యమును విని దానికి లోబడితే మీరందరు నా కుటుంబ సభ్యులేయని యేసు చెప్పారు. అందరము విశ్వాసుల సమూహముగా, పరిశుద్ధుల సభగా, క్రీస్తు సంఘముగా, దేవుని కుటుంబముగా యుందుము.

- రోయ్ బేకర్

# మన మొక శరీరము
## We are a Body

*- Garry C. Hampton*

సుత్తితో నీ వ్రేలును చితుక గొట్టుకొన్న యెడల శరీరములో యున్న ఒక్క అవయువమునకు కలిగిన బాధ వలన శరీరమంతా ఎట్లు స్పందించునో నీవెరుగుదువు. నోరు శబ్దము చేసి గట్టిగా అరచును, రెండవ చేయి గాయపరచబడిన వ్రేలును గట్టిగా పట్టుకొనును, కడుపు కదలును, మోకాళ్లు బలహీనమగును, ఇంకొక మాటలో ఒకే ఒక్క వ్రేలుకు గాయమైనను, శరీరములోని అన్ని అవయవములు ఆ బాధను భరించును.

క్రైస్తవులందరు క్రీస్తును శరీరములోని భాగము లైయున్నారని పౌలు కొరింథీయులకు చెప్పాడు (1 కొరింథీ 12:12-27). శరీరము లో వివాదము లేక, అవయవములు ఒకదాని నొకటి యేకముగా పరామర్శించులాగును, దేవుడు తక్కువ దానికే యెక్కువ ఘనత కలుగజేసి శరీరమును అమర్చియున్నాడు'' (1 కొరి 12:25). భౌతిక శరీరము వలె ఆత్మీయ శరీరమైన సంఘము కూడ స్పం దించాలి. ఒక సభ్యుడు బాధపడుచున్న యెడలసంఘములో అందరు బాధనొందాలి. ఆ బాధ తొలగిపోవు వరకు శ్రద్ధగా పనిచేయాలి.

నీ మనసులో యున్న బాధను గూర్చి ఎవరితోనైనా చెప్పుటకు సందేహించావా ? నీ సమస్యను గూర్చి చెబితే యితరులు హేళన చేస్తారని తలంచావా ? తోటి సంఘస్థులను గూర్చి అట్టి భావాలు మనకు కలుగకూడదు. మనం ఒకరినొకరు సుఖదుఃఖాలలో పరామర్శించుకోవాలి.

అదేరీతిగా పాపములోయున్న వారిని పరామర్శించి వారు దానినుండి విముక్తి పొందేలాగున సహాయపడాలి (గలతీ 6:1-2) పొరబాటులో యున్న సహోదరుని మంచిదారికి నడిపించుటకు అది సహాయపడును (మత్త 5:23-24).


ఈ శరీర సంబంధమైన పోలికను పోషించడానికి మనం శాయుశక్తులా ప్రయత్నించాలి. ఆదిమ క్రీస్తు సంఘము "అపొస్తలుల బోధయందును, సహవాసము నందును, రొట్టెవిరుచుట యందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి'' (అపొ.కా. 2:42).

ఒకే శరరములోని సభ్యులవలె క్రైవులు ప్రార్థనలోను, పాటల పాడుటలోను, వాక్య పఠనములోను, ప్రభురాత్రి భోజనములోను కలిసి సమయాన్ని పంచుకోవాలి. కలిసి మెలిసి దేవుని ఆరాధించుటలో ఎక్కువ సమయం గడుపుటకు అందరు ప్రయత్నించాలి. అది ఆత్మీయ ఉన్నతికి తావిచ్చును.

\- గేరీ హాంప్టన్

# సంఘము యొక్క గొప్ప విలువ
## The Great Value of the Church

*- John Thiesen*



ఈ లోకంలో సంఘము ఎంత విలువ గలదో ఎన్నడైనా ఆలోచించావా ? యేసు త్వరలో తాను స్థాపింపబోవుచున్న సంఘమును గూర్చి అనేక ఉపమానములు చెప్పారు. ఆ ఉపమానములలో ఆయన తరచు దానిని దేవుని రాజ్యములేక పరలోక రాజ్యము అని చెప్పేవారు. పాపక్షమాపణ పొందినవారిచే నవం కూర్చబడి నందున అతినిత్యమైన దేవుని రాజ్యము. దానికి శిరస్సు, రాజు కూడ యేసు క్రీస్తే (ఎఫెసీ 1:20-23; కొలస్స 1:12-14;18).

కొన్ని ఉపమానాల్లో యేసు రక్షింపబడినవారి ఆత్మీయ రాజ్య విలువలను గూర్చి చెప్పారు. అందులో దాచబడిన ధనమును గూర్చిన ఉపమానం ఒకటి. ఆయన ఇట్లు చెప్పారు. "పరలోక రాజ్యము పొలములో దాచబడిన ధనమును పోలియున్నది. ఒక మనుష్యుడు దాని కనుగొని దాచిపెట్టి అది దొరికిన సంతోషముతో వెళ్లి, తనకు కలిగిన దంతయు అమ్మి ఆ పొలమును కొనును" (మత్తయి 13:44). దేవుని దృష్టిలో సంఘము యొక్క ప్రశస్తను గూర్చి యేసు యొక్క మాటలలో యేమి నేర్చుకోగలము ?

సంఘము దాచబడియున్న ఒక రాజ్యము. యేసు దానిని దాచబడిన ధనము అని చెప్పారు. మన ముందు యుగాల్లో

సంఘమును గూర్చి బయలుపరచబడలేదు. ఆ దినాల్లో దేవుడు దాని యొక్క స్థాపనను గూర్చిన పునాది వేయుచు వచ్చెను. క్రీస్తు రాకకొరకు మార్గము సిద్ధపరచుచు, సిలువపై ఆయున చిందించిన రక్తము ద్వారా సంఘమును కొనుటకు ఆయన పునాది వేయుచుండెను (అపో.కా. 20:2). అయితే ఇప్పుడు సంఘము యొక్క మర్మము అపొస్తలుల ద్వారా బయలుపరచబడెను. (ఎఫెసీ 3:4-6).

ఈలోకములో యున్న దానంతటి కంటె సంఘము విలువైనది. ఆ ఉపమాన ములో యేసు తనకు కలిగిన దంతయు అమ్మి ఆ పొలమును కొనెనని చెప్పారు. తనకు కలిగిన దంతటి కంటె దాచబడిన ధనమును సంపాదించుకొనుట అతనికి ప్రాముఖ్యము. అందువలననే క్రైస్తవులు తమ సమయాన్ని, తలాంతులను సంఘముకొరకు వెచ్చిస్తారు. అది ఎన్నడు గతించని రాజ్యమని వారెరుగుదురు. దానిలో యుండి ప్రభువును సేవిస్తే నిత్య ఫలితములు దక్కునని వారెరుగుదురు.

సంఘము ఎందువలన అంత విలువైనది ? అది దేవునిచే స్థాపించబడిన నిత్యరాజ్యమనునది ఒక వాస్తవము. ప్రవక్త యైన దానియేలు దాని నిత్య ఉనికిని గూర్చి ఇట్లు చెప్పాడు : "ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆరాజ్యము దాని పొందిన వారికి గాక మరెవరికి చెందదు; అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల వరకు నిలుచును" (దానియే 2:44)

ఈ లోక ధనములన్నియు తాత్కాలికములు. అవి తరగిపోయి నాశనమగును. గాని దేవుని రాజ్యపుధనము మాత్రం ఎన్నడు నాశనం కాదు. దాని నిత్యస్థాపకుడు, తండ్రి దేవుడే. దేవుని నిత్యకుమారుడైన క్రీస్తు దాని నిత్య శిరస్సు (ఎఫెసీ 1:22-23). దాని సభ్యులు ఆయునకు మహిమనిచ్చుచు యుండు దేవుని కుటుంబము (ఎఫెసీ 3:15, 21). వారు నిత్య రాజ్యములో నిత్యము నిలుచుదురు (1 పేతురు 1:3; తీతు 1:2).

సంఘము యొక్క విలువ ఎంత గొప్పదంటే, దానిని కొనుటకు దేవుని కుమారుని రక్తము అవుసరమాయెను (అపో.కా. 20:28).

నీ సంగతి యేమిటి ? ఈ ధనమును నీవు కనుగొన్నావా ? అట్లయితే దేవుని రాజ్యమునకు నీ జీవితంలో ప్రధమస్థానము నిచ్చుచున్నావా ? లేక సంఘము నీ జీవితంలో అంత ప్రాముఖ్యము కాదా ? నీకున్నదంతయు అమ్మి ఈ ధనమును సంపాదించుకొనుము.

- జాన్ థీసన్

# స్వపరిపాలన పాటించుట మంచిది
## Advisability of Autonomy

*- Tom Holland*

దేవుని చిత్తము మంచిది, ఆమోద యోగ్యమైనది, పరిపూర్ణమైనది. రక్షింపబడిన వారి యెడల తన సంఘము కొరకు దేవునికొక చిత్తము వున్నది. సంఘము దేవుని సేవలో ముందుకు పోగల్గునట్లు దేవుని చిత్తము ఉన్నది. కొత్త నిబంధనను శ్రద్ధగా చదివిన యెడల దేవుని చిత్తము మనము తెలిసికొనవచ్చును.

లేఖనములను పరిశీలించుట ద్వారా కొన్ని ఆధునిక సంఘ నమూనాలు అందులో లేవని గ్రాహ్యమగును. పోప్‌లను గూర్చి క్రొత్త నిబంధనలో ఎక్కడా కన బడదు. క్రీస్తే సంఘమునకు శిరస్సైయున్నా డని అది చెప్పుచున్నది (కొలస్స 1:18). సంఘ పాలనలో అంతస్థులవారీగ అధికారముగల వారుండుట దేవుని చిత్తము కాదు. ఆయా అధికారములు చెలాయించు బిషప్పులు, రెవరెండ్లు, రైట్ రెవరెండ్లు మొదలగు వారిని గూర్చి బైబిలు మౌనియై యున్నది. ఇవన్నీ మానవకల్పితములే.

ప్రతిస్థానిక సంఘము స్వయంపాలన కలిగియుండాలని దేవుని సంకల్పము. ఫిలిప్పయిలోని సంఘములో పెద్దలు, పరిచారకులు వున్నారు (ఫిలిప్పీ 1:1). క్రీస్తు అధికారము చొప్పున ఈ స్థానిక సంఘము స్వయంపాలన కలిగియుండెను. సంఘ పాలన విషయములో దేవుని జ్ఞానమును మనము అంగీకరించాలి, గౌరవించాలి. ఒక ప్రాంతములో యున్న సంఘములన్నియు విశ్వాసభ్రష్టత్వములో పడితే అదే ఏరియాలో ఉన్న ఏదో ఒక స్థానిక సంఘము ఆ గుంపును వెంటాడకుండ ఉండవచ్చును.

క్రీస్తు సఘములకు ఒక హెడ్‌క్వార్టర్ (ముఖ్యకేంద్రము) లేదు. దేవుని ప్రజల యొక్క స్థానిక సంఘములు ఏదో ఒక మానవాధికారిక్రింద వుండరు. మానవ కల్పిత మతశాఖల వారు సంఘ కార్యాచరణ పద్ధతులను మార్చి వేస్తూయుంటారు. క్రొత్త నియమావళిని ప్రవేశపెడ్తారు. ఇట్టివన్నీ క్రీస్తుయొక్క అధికార ధిక్కార చర్యలే.

ప్రతిస్థానిక సంఘము దేవుని సేవ కొరకు శ్రద్ధతో సమర్పించుకోవాలి. ఆయన సువార్తను రక్షణ మార్గమును నమ్మకముగా బోధించాలి. అప్పుడు మొదటి శతాబ్దములో వలెనే స్థానిక సంఘములు స్వయం పాలన కలిగి అభివృద్ధి జెందుతాయి.

**- టామ్ హాలెండ్**

# నేను స్వతంత్రుడను !

## I am Free !

*- Jimmy Jividen*

మత సంబంధమైన గందరగోళము మధ్య నేను క్రీస్తులో యున్న నిజస్వాతంత్ర్యము నెరిగియున్న గుంపులో భాగంగా యున్నందున నేను సంతోషించుచున్నాను. ఆ గుంపులో యుండగా మానవ కల్పిత విశ్వాస ప్రమాణములను నేను నమ్మనవసరం లేదు. మానవ కల్పిత సంప్రదాయములను పాటించనవసరం లేదు, మత గురువుల ననుసరించనక్కర్లేదు. బైబిలును మాత్రమే వెంబడించు స్వాతంత్ర్యము నాకున్నది.

నేను క్రీస్తుకు ఆయన సంఘమునకు చెందినవాడను. క్రీస్తుచే అనుమతి బొందని ఏ రకమైన ఆరాధన ఆయన సంఘములో నేను చేయనక్కరలేదు. యేసును మాత్రమే వెంబడించుటకు నేను స్వతంత్రుడను.

క్రీస్తు సంఘములో యుండగా నేను వేరే గుంపులతో సహవాసముండనక్కర్లేదు. వారి అన్యబోధలను నేను సహించనక్కర్లేదు. లేఖనార్థమైన బోధననుసరించుటకు నా మనస్సాక్షిని బట్టి నేను స్వాతంత్ర్యము గలవాడను. నేను బైబిలును తెరచి 'బైబిలు ఏమి చెప్పుచున్నదో' దానిని పరీక్షించుటకు స్వతంత్రుడను.

నేను మానవకల్పిత గుంపులతో కలసి యుండడానికి గాని, వాటిని సమర్ధించడానికి గాని గాక వాటిని వాక్యమును బట్టి ఎదిరించడానికి, సరిజేయడానికి శక్తిగల స్వతంత్రుడను. దేవునిచే సంకల్పించబడి, క్రీస్తుచే పరిశుద్ధాత్మ ద్వారా స్థాపించబడిన సంఘములో యుండుటకు నాకు స్వేచ్ఛ కలదు.

నేను మానవ కల్పిత పారం పర్యాచారములను సంకెళ్లను పారవేసాను. మత గురువుల నిరంకుశ పాలను తిరస్కరించాను. మానవ అనుభవమునకు బానిసగా యుండుటకు నిరాకరించాను.


మానవ కల్పిత మతముల నుండి నాకు కలిగిన స్వాతంత్ర్యమును ప్రకటించాను. క్రీస్తును మాత్రమే వెంబడించుటకు నిశ్చయించుకొన్నాను. దేవుని పిల్లలతో కలసి సహవాసములో యుండుటకు నిశ్చయించుకొన్నాను. వారు క్రీస్తు యొక్క సంఘములో క్రీస్తు రక్తముచే కొనబడిన రక్తసంబంధులు !!

- జిమ్మీ జివిడెన్

# దమస్కు మార్గమున సౌలు రక్షించబడెనా ?

## Was Soul saved on the Damascus Road ?

- *Ken Tyler*



దమస్కు పట్టణమునకు వెళ్లక ముందే మార్గములో గొప్ప వెలుగును చూచి తార్సు వాడైన సౌలు రక్షించబడెనని చాలమంది బోధకులు చెబుతు వుంటారు. అయితే అతడు మార్పు చెందిన విధానమును జాగ్రత్తగా పరిశీలిస్తే అతడక్కడ రక్షించబడలేదని గమనించగలవు.

సౌలు మార్పుజెందిన విధానము అపో.కా. 9వ అధ్యాయములో రికార్డు చేయబడింది. అపో.కా. 22,26 అధ్యాయాల్లో ఆసందర్భ సంఘటనలను అతడు మరల వివరించాడు. సౌలు దమస్కు పట్టణమునకు పోయి అక్కడనున్న క్రైస్తవులను బంధించి యెరూషలేముకు తీసుకురావడానికి బయలుదేరాడు (అపో.కా. 9:2). అతడు దమస్కుకు సమీపించుచుండగా ఆకాశమునుండి గొప్ప వెలుగు ప్రకాశించెను (9:3). అతడు నేల మీద పడిపోయి "సౌలా, సౌలా నీవు నన్నేల హింసించుచున్నావు ?" అనే శబ్దమును వినెను (9:4). "ప్రభువా, నీవెవరవు ?" అని సౌలు అడిగెను. "నేను నీవు హింసించుచున్న యేసును" అని ప్రభువు అతనకి జవాబిచ్చెను (9:5). అప్పుడు సౌలు ఆశ్చర్యచకితుడై వణకుచు, "ప్రభువా నేనేమి చేయవలెననే" ప్రాముఖ్యమైన ప్రశ్ననడిగెను.

"నీవు లేచి పట్టణములోనికి వెళ్లుము. అక్కడ నీవు ఏమి చేయవలెనో అది నీకు తెలుపబడునని" ప్రభువు అతనికి చెప్పెను (9:6).

సౌలు కన్నులు తెరచినను ఏమియు చూడలేకపోయినందున అతని సహచరులు అతని చెయ్యి పట్టుకొని నడిపించవలసి వచ్చెనని అపో.కా. 9:8 చెప్పుచున్నది. అతడు మూడు దినములు చూపులేక అన్నపానములేమియు పుచ్చుకొనకుండెను (9:9). దమస్కులో అతడా మూడుదినములు

ప్రార్ధన చేయుచు గడిపెను (9:11). ఈవిధముగా అతడు మారు మనస్సును వ్యక్తపరచెను.

దమస్కులో అననీయ అను ఒక శిష్యుడుండెను. సౌలు ఏమి చేయవలెనో అతనికి తెలుపుటకు ప్రభువు అననీయను అతని యొద్దకు పంపెను (9:6-11). సౌలు క్రైస్తవులను హింసించుచున్నవాడని గ్రహించి అననీయ అతని యొద్దకు వెళ్లుటకు సంశయించెను. అయితే సౌలు ప్రభువు కొరకు ఏర్పచబడిన సాధనమై యున్నాడని అననీయకు తెలియజేయబడెను (9:13-15). అప్పుడు అననీయ అతని యొద్దకు వచ్చి "నీవు తడవు చేయుట ఎందుకు ? లేని ఆయన నామమును బట్టి ప్రార్ధన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసికొనుమని చెప్పెను" (అపొ.కా. 22:16).

ఈ సందర్భము విశదముగానే యున్నది. సౌలు దమస్కు మార్గములో రక్షించబడలేదు. గాని దమస్కులో అననీయ చెప్పిన ప్రభువు మాటలకు లోబడినప్పుడే రక్షించబడెను. నీవు లేచి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసుకొనుమని అతనికి చెప్పబడెను.

సౌలుతో ప్రభువే, "నీవు లేచి పట్టణములోనికి వెళ్లుము, అక్కడ నీవు ఏమి చేయవలెనో అది నీకు తెలుపబడునని" చెప్పెను (9:6). అతడేమి చేయవలెనో దమస్కు పట్టణములో అతనికి తెలుపబడును. ఏమి చేయాలో అననీయ అతనికి తెలియజెప్పెను. సౌలు విధేయుడై బాప్తిస్మము పొందెను. రక్షించబడెను.

దమస్కు మార్గములో వెలుగును చూడగానే సౌలు రక్షించబడియుంటే అది వింతగానే యుండును. అతడక్కడ రక్షించబడి యుంటే ఆ సంగతి అతనికే తెలియలేదు. ఏలయనగా నేనేమి చేయ వలెనని ? అతడు ప్రభువునడిగాడు ! యేసుకు కూడ అతడు రక్షించబడినట్లు తెలియదు. ఏలయనగా నీవు పట్టణము లోనికి వెళ్లు, అక్కడ నీకు తెలియజేయ బడునని ఆయన అతనికి చెప్పారు.

దమస్కు మార్గములోనే అతడు రక్షించబడి యుంటే, అతడు బహు దుఃఖాక్రాంతుడైన మనుష్యునివలె తదుపరి మూడు దినములు మనకగుపడుచున్నాడు. అతడు గ్రుడ్డివాడైయ్యాడు, అనపానములు పుచ్చుకోలేదు, ప్రార్థించుచు కాలము గడిపాడు, రక్షించంబడినవాడట్లు విచార వదనుడై సమయాన్ని వెళ్లబుచ్చుతాడా ? కాదు. గాని మారు మనస్సు పొందిన పౌలు లేచి బాప్తిస్మము పొంది తన పాపములను కడిగి వేసుకొన్నప్పుడు రక్షించబడ్డాడు!

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును" (మార్కు 16:16)

- కెన్ టైలర్

# క్రైస్తవుడనగా ఎవరు ?

## Who is a Christian ?

*- Claude Gardner*

ఎవడును తన స్వజ్ఞానమును బట్టి క్రైస్తవుడనగా ఎవరో చెప్పజాలరు. గాని బైబిలు క్రైస్తవుడనగా ఎవరో నిర్వచించు చున్నది.

ఎవరైనా క్రీస్తును వెంబడించుచున్న యెడల అతడు క్రైస్తవుడనే భావం సహజంగా యున్నది. గాని బైబిలును బట్టి క్రైస్తవుడనగా ఎవరో తెలిసికొనుట ముఖ్యము. క్రీస్తును వెంబడించుచున్నామని చెప్పుకొనేవారందరు దేవునికి అంగీకారముగాయుంటే వారి పరిస్థితిని గూర్చి మనం పట్టించుకోనవ సరంలేదు. వారికి సత్యాన్ని బోధించ నవుసరం లేదు. వారికి మనం అందజేసే సువార్త వర్తమానం ఏమీ ఉండకపోవచ్చును.

అందరు క్రైస్తవులే అయితే వారితో సహవాసము కలిగియుండాలి. క్రొత్తనిబంధన ప్రకారం వారు క్రైస్తవులయితే ఆరాధన లోను, సంఘకృషిలోను, సువార్తకూటముల లోను వారితో కలసి మనం పనిచేయ వచ్చును. సత్యవాక్య వెలుగులో నడుచు వారందరు ఒకరితో ఒకరు సహవాసము కలిగియుండాలని బైబిలు బోధించుచున్నది (1 యోహాను 1:7).

బైబిలులో క్రీస్తు అనుచరులందరు ఐక్యత కలిగియుండడానికి సూత్రము లున్నవి. అవిదైవిక సూత్రములు - (ఎఫెసీ 4:1-4). ఈ ప్రాథమిక అంశములను ఆదమరచి, వాటిని విసర్జింపజూచేవారనేకు లున్నారు. ఆవేవనగా : శరీరమొక్కటే (అనగా సంఘము ఒక్కటే), ఆత్మయు ఒక్కటే, నిరీక్షణ ఒక్కటే, ప్రభువు ఒక్కడే, విశ్వాసము ఒక్కటే, బాప్తిస్మము ఒక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఈ ఏడింటిలో ఏ ఒక్కదానిని అంగీకరించినా, అన్నిటిని అంగీకరించాలి.

మానవ జ్ఞానమును బట్టి క్రైస్తవుడనగా ఎవరో మనం చెప్పజాలము. దేవుడే దానికి జవాబిచ్చును. ఒకడు క్రైస్తవుడయ్యే రక్షణ సంకల్పాన్ని ఆయన బయలుపర్చారు. క్రీస్తుకు విధేయుడగుట వలన ఒకడు రక్షింపబడును. క్రీస్తును, పరిశుద్ధాత్ముడును అపొస్తలులద్వారా యిచ్చిన రక్షణ షరతు లకు ఎవరువిధేయులవుతారో వారు క్రైస్తవులగుదురు.

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడును'' అని యేసు చెప్పారు (మార్కు 16:16). "మీరు మారుమనస్సు

పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు'' అని పేతురు ఆజ్ఞాపించాడు (అపొ.కా. 2:38). లేఖన భాగములు చెప్పుచున్న మారుమనస్సు, బాప్తిస్మము రెండు అవుసరమే.

యేసునందు విశ్వాసముంచితే చాలు అని అనేకులు బోధిస్తారు. లేదా యేసు నీ రక్షకుడని అంగీకరించు అని వారు చెబుతారు. లేదా పాపక్షమాపణ కొరకు ప్రార్థించు అని చెబుతారు. అయినను, యేసు మాటలు మార్చబడవు.

విధేయత చూపుచు యేసునొద్దకు వచ్చినవాడు క్రైస్తవుడు (అపొ.కా. 2:38-41), యేసు ఆజ్ఞలకు లోబడి బాప్తిస్మము పొందగా ప్రభువతనిని ఆయన సంఘములో చేర్చుకొనును (అపొ.కా. 2:41). క్రొత్త నిబంధన కాలములోను నేడు కూడ రక్షింపబడిన వారెవరు క్రీస్తు సంఘమునకు వెలుపల లేరు. రక్షింపబడిన వారెవరు డినామినేషన్లలో వుండరు. శిశువు ఒకడు ఒక కుటంబములో జన్మించగా ఆ కుటుంబ సభ్యుడెట్లవుతాడో, అట్లే ఒకడు తిరిగి జన్మిస్తే అతడు దేవుని కుటుంబమయిన క్రీస్తు సంఘసభ్యుడవుతాడు.

క్రీస్తు నామమును ధరించువాడు క్రైస్తవుడు. అతడు క్రైస్తవుడు అనగా క్రీస్తువంటి వాడు, క్రీస్తు యొక్క అనుసరుడై క్రీస్తు రక్షకునిగా, సంఘ స్థాపకునిగా, దాని శిరస్సుగా ఘనపరుస్తాడు. అతడు మానవ కల్పిత నామములను బిరుదులను నిరాకరిస్తాడు. అవి లేఖన విరుద్ధములు. క్రైస్తవుడని పిలువబడుట యుక్తమే (1 పేతురు 4:16).

క్రైస్తవుడు క్రీస్తు బోధలకనుగుణంగా జీవిస్తాడు. అతడు పరిపూర్ణుడు కాక పోయినను, అన్ని విషయములలోను అతడు క్రీస్తును అనుకరించుటకు ప్రయత్నిస్తాడు. అతడు ఆరాధనలోను, ప్రార్థనలోను, బైబిలు పఠనములోను ఎడతెగక యుంటాడు. అతడు సంఘములోను, కుటుంబములోను, తన ఊరిలోను, దేశములోను మంచి పౌరుడుగా యుంటాడు (తీతు 2:11, 12, మత్త 7:12).


క్రైస్తవుడు నమ్మకముగా జీవిస్తాడు. ఒకానొక దినమందు తన యజమానియైన యేసుక్రీస్తు "భళా, నమ్మకమైన మంచి దాసుడా... నీ యజమానుని సంతోషములో పాలు పొందుమని'' తనతో చెప్పు దినము కొరకు నిరీక్షిస్తాడు (మత్త 25:23). "పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియు'' అని యేసు చెప్పెను (మత్త 12:50). తండ్రి చిత్తము చొప్పున జరిగించువారందరితో నేడు మనం సహవాసము కలిగియున్నాము (మత్త7:21).

- క్లాడ్ గార్డనర్

# గంతులు వేయు యెహోషాపాతు

## Jumping Jehoshaphat

*- Jack Harriman*



యూదారాజైన యెహోషాపాతు ఇశ్రాయేలురాజైన ఆహాబును పరామర్శించుటకు వెళ్లెను (2 దినవృ 18). యెహోషాపాతు మంచి రాజైనందునను, ఆహాబు దుర్మార్గుడైనందు నను యిది అసంభవము వలె యున్నది.

రామోత్గిలాదును సిరియనుల చేతిలో నుండి విడిపించుటకు ఆహాబు యెహోషాపాతు సహాయమడిగెను. రామోత్గిలాదును సిరియనులు ఇశ్రాయేలు చేతిలో నుండి ఆక్రమించుకొనిరి. దేవునికి దగ్గిరగాయున్న వాని చెంతకు చేరితే కలిసివచ్చే ప్రయోజనమును ఆహాబు ఎరుగును. ఆశ్చర్యమేమంటే, అతనికి సహాయం చేయుటకు యెహోషాపాతు అంగీకరించాడు. గాని అతని మనస్సాక్షి ఒప్పుకోలేదు. అందువలన అతడు ఆ విషయాన్ని గూర్చి దేవుని అడగాలనుకొన్నాడు.

అతడు ఇశ్రాయేలు రాజుతో "నేడు యెహోవా యొద్ద విచారణ చేయుదము రండనగా" ఆహాబు నాలుగు వందల మంది బయలు దేవతా ప్రవక్తలను సమకూర్చి వారినడిగెను. అందుకు వారు రామోత్గిలాదు మీదికి యుద్ధమునకు పొమ్ము, దేవుడు రాజు చేతికి దానినప్పగించునని చెప్పిరి. అయినను యెహోషాపాతు యొక్క మనస్సాక్షి ఇంక ఒప్పకుండినందున అప్పటికి బందీ గృహములో యున్న దేవుని ప్రవక్తయైన మీకాయను రప్పించి అతని సలహానడిగిరి. మీరు వెళ్లవద్దు, మీ సైన్యములు ఓడింపబడును, ఆహాబు చంపబడునని అతడు చెప్పెను.



అట్లయినను వారు యుద్ధమునకు వెళ్లిరి. ముందు జాగ్రత్తగా ఆహాబు సాధారణ సైనికుని వలె దుస్తులు ధరించి మారు వేషముతో యుద్ధమునకు వెళ్లెను. గాని ఒకడు సరిచూడకయే తన వింటిని ఎక్కుబెట్టి ఇశ్రాయేలు రాజగు ఆహాబు కవచపు బందుల సందున కొట్టగా అతడు చచ్చెను. దేవుని యెదుట ఎవడును దాగు కొనలేడని యిది రుజువు చేయుచున్నది. సాధారణముగా సంభవించిన సంగతేయును కొన్నది దేవుని భవిష్యత్ జ్ఞానమును బట్టి సంకల్పించబడినది.

ఆ యుద్ధము నుండి యెహోషాపాతు తన పాఠమును నేర్చుకొని తిరిగి వెళ్లెను. యూదా రాజైన యెహోషాపాతు ఏయ పాయము చెందకుండ యెరూషలేమునకు తిరిగి రాగా దీర్ఘదర్శియైన యెహూ అతని ఎదుర్కొని నీవు భక్తిహీనులకు సహాయము చేసి యెహోవా శత్రువులతో స్నేహము చేయవచ్చునా ? యని అడిగెను (2 దినవృ 19:2). కొరింధీయులకు వ్రాసిన రెండవ పత్రికలో పౌలు కూడ "మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము ? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు ? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము ? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది ?" అని చెప్పాడు (2 కొరింధీ 6:14-15).

నాలుగు వందల మంది బయలు ప్రవక్తల కంటే ఒక్క దేవుని ప్రవక్తే గొప్ప వాడు. సత్యమును, కేవలము సత్యమును మాత్రమే ప్రకటించు వారి విలువ గొప్పది.

- జేక్ హేరిమన్

# పౌలు యొక్క ఆఖరి రోజులు
## Paul's Last Days

*- Harvey Porter*

మన ప్రభువైన యేసుక్రీస్తు తరువాత క్రొత్త నిబంధనలో పౌలు ప్రఖ్యాతి గాంచినవాడు. క్రొత్త నిబంధన సంఘచరిత్ర పుస్తకమైన అపొస్తలుల కార్యములలో అతడు ముఖ్య వ్యక్తిగా కనబడుచున్నాడు. లేఖకు లందరికంటే అతడు సంఘములకు ఎక్కువ పత్రికలు వ్రాసాడు. బైబిలు విద్యార్థులందరికీ అతడు ఇష్టమైన వ్యక్తి. అతని జీవితంలోను లేఖలలోను అతడు క్రీస్తును పోలియున్నాడు.

అతడు చేసిన సువార్త యాత్రలలో వైద్యుడైన లూకా 2వ, 3వ యాత్రలలో అతనితో కలసి ప్రయాణించాడు. పౌలు తిమోతికి వ్రాసిన ఆఖరి పత్రికలో లూకా మాత్రమే నాతో యున్నాడని చెప్పాడు. అంటే పౌలు యొక్క ఆఖరి దినాల్లో చెర సాలలో లూకా అతనితో కూడ యున్నాడని అర్థము.

దుష్టుడైన రోమా చక్రవర్తియగు నీరో కాలములో పేతురు, పౌలులు చంపబడ్డారని చరిత్ర వలన తెలియనగును. పౌలు యొక్క మరణ ఘడియలను లూకా ఎందుకు వ్రాయలేదో యని బైబిలు విద్యార్థులు తలుస్తారు. పౌలు యొక్క మరణాన్ని గూర్చి చెప్పుటకు బదులు లూకా అపొస్తలుల కార్యముల గ్రంథాన్ని సంతోష ఘడియలతో ముగించాడు : "పౌలు రెండు సంవత్సరములు తన అద్దె యింట కాపురముండి తన యొద్దకు వచ్చువారినందరిని సన్మానించి, ఏ ఆటంకమును లేక పూర్ణ ధైర్యముతో దేవుని రాజ్యమును గూర్చి బోధించుచు, ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన సంగతులను బోధించు చుండెను'' (అపొ.కా. 28:30-31).

రోమా ప్రభుత్వము పౌలును తన అద్దెయింట నుండుటకు సమ్మతించెను. యూదులు అతనిపై నిరాధారమైన ఆరోపణలు చేసినందున అతడు రాజకీయ ఖైదీగా పరిగణించబడెను. రోమా ప్రభుత్వానికి క్రైస్తవుల వలన ఏ అపాయము సంభవించదు. నేడు కూడ క్రైస్తవుల వలన ఏ ప్రభుత్వానికి ప్రమాదము లేదు. తన మూలముగా క్రైస్తవులయినవారు తరతరులు వచ్చి పౌలును పరామర్శించు చున్నట్లు లూకా మనకు తెలియజేయుచున్నాడు. సంఘములో కొందరు అతనిని వ్యతిరేకించినను పౌలు అందరి

ఆదరణ పొందెను.

ఏ ఆటంకమును లేక పూర్ణధైర్యముతో పౌలు దేవుని రాజ్యమును గూర్చి బోధించు చుండెనని లూకా వ్రాసాడు. యిది అతని జీవిత లక్షణము. అతడెక్కడున్నా దేవుని వాక్యాన్ని బోధించేవాడు. సువార్త ప్రకటించడం అతని జీవితం, ధ్యేయం, పట్టుదల. "అయ్యో నేను సువార్త ప్రకటింపకపోయిన యెడల నాకు శ్రమ" అని చెప్పాడు. (1 కొరింథీ 9:16). నమ్మకమైన బోధకులు సువార్త ప్రకటించడానికి ఇష్టపడతారు. యేసుకూడ బోధించుటకు ఆసక్తి కలిగి యుండెను. "దేవుని సంకల్పమంతయు మీకు తెలుపకుండ నేనేమియు దాచుకొనలేదని" పౌలు చెప్పాడు (అపో.కా. 20:27). మరియు ప్రయోజనకరమైనది ఏదియు దాచుకొనక బహిరంగముగాను, ఇంటింటను "మీకు బోధించితినని అతడు చెప్పాడు (అపో.కా. 20:20). అతడు రోమాలో యున్న క్రైస్తవులకు వ్రాస్తూ, "నా వలనైనంత మట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను" అని చెప్పెను (రోమా 1:15). చెప్పనశక్యము కాని క్రీస్తు ఐశ్వర్యమును గూర్చి బోధించుటకు పౌలు ఎల్లవేళలా ఆసక్తి కలిగియుండెను. ఈ లోకస్థులు మాత్రమే సువార్తను, సువార్తికులను హేళన చేతురు.

"ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన సంగతులను పౌలు బోధించుచుండెనను" ఆఖరి మాటలతో లూకా అపొస్తలుల కార్యముల గ్రంథమును ముగించెను. మన బోధ అంతయు యేసుక్రీస్తుపై కేంద్రీకృతమై యుండాలి. "మీయందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయై యున్నాడని" పౌలు చెప్పాడు (కొలస్స 1:27). "కావున మీరు ప్రభువైన యేసుక్రీస్తును అంగీకరించిన విధముగా ఆయన యందు వేరుపారినవారై యింటివలె కట్టబడుచు, మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపరచబడుచు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట యందు విస్తరించుచు ఆయనయందుండి నడుచుకొనుడి" యని అతడు వ్రాసాడు (కొలస్స 2:6-7). మరల, "నామట్టుకైతే బ్రదుకుట క్రీస్తే" యని కూడ అతడు చెప్పాడు (ఫిలిప్పీ 1:21). ఇంకో మాటలో క్రీస్తును గూర్చి బోధించుటే నా జీవితం అని అతని ఉద్దేశ్యం.


"మంచి పోరాటము పోరాడితిని. నా పరుగు కడముట్టించితి. విశ్వాసము కాపాడుకొంటిని. ఇకమీదట నాకొరకు నీతి కిరీటముంచబడియున్నది. ఆదినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అదినాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించువారి కందరికిని అనుగ్రహించును" (2 తిమో 4:7-8).

- హార్వే పోర్టర్

# అపవాది పలికితే ఆలకించే వారుంటారు

## When the Devil speaks, some one Listens

*- Roy Beasley*



ఆదాముహవ్వలు అందమైన ఏదేను వనంలో యుండిరి. కనులకు ఇంపుగా జిహ్వాకు రుచిగా యుండు అనేక వృక్షములను దేవుడు సృజించి అక్కడ యుంచారు. సమస్తము పరిపూర్ణంగా అక్కడ యుండెను. వారనుసరించవలసిన శాసనాన్ని కూడ దేవుడు వారికిచ్చారు. ఆ తోటను కాయవలెనని, సేద్యపరచవలెనని దేవుడు వారికి చెప్పారు. మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలమును వారు తినరాదనియు, దాన్ని తిను దినమున నిశ్చయముగా వారు చచ్చెదరనియు దేవుడు వారికి చెప్పారు.

ఒకానొక దినమందు సాతాను సర్పము రూపములో హవ్వ యొద్దకు వచ్చి, "ఈ తోట చెట్లలో దేని ఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా ?" అని యడిగెను. హవ్వ మనసులో సంశయము రేకెత్తించుట కొరకు ఈ ప్రశ్న వేయబడెను. "దేవుడట్లే చెప్పెనా ? నేనాయన మాటలను సరిగ్గా విన్నానా ? ఆయన యొక్క ఉద్దేశ్యం ఇంకొకటేమో ?" యనే తలంపులు హవ్వకు రావచ్చును.

నిజానికి, దేవుడు చెప్పిన దానిని హవ్వ బాగానే గ్రహించుకొన్నది. "ఈ తోట చెట్ల ఫలములను మేము తినవచ్చును; అయితే తోట మధ్య వున్న చెట్టు ఫలములను గూర్చి దేవుడు మీరు చావకుండునట్లు వాటిని తినకూడదనియు, వాటిని ముట్టకూడదనియు చెప్పెనని" సర్పముతో చెప్పెను.

"అందుకు సర్పము, మీరు చావనే చావరు" అనెను.అపవాది (సాతానుడు) మాట్లాడిన మొదటి సందర్భములోనే సంశయము జనింపజేయుటకు మాట్లాడెను. రెండవసారి వాడు మాట్లాడినప్పుడు దేవుడు చెప్పిన దానికి వ్యతిరేకముగా మాట్లాడెను. అబద్ధమాడెను. సాతానుడు మాట్లాడెను, హవ్వ వినెను. నిషేదింపబడిన ఫలములను ఆమె తినెను, కొన్నిటిని తన భర్తకును

యిచ్చెను. అతడు కూడ తినెను. అట్లు వారిద్దరు దేవుని ఆజ్ఞను ఉల్లంఘించి పాపము చేసిరి. తత్ఫలితముగా మానవజాతి అంతటిపై మరణశాసనము విధించబడెను.

సర్పముద్వారా హవ్వతో సాతానుడు మాట్లాడెను. అతడు హవ్వ ద్వారా ఆదాముతో మాట్లాడెను. వ్యక్తిగతముగా వారిలో ఎవరితోను సాతాను మాట్లాడలేదు. నేడు కూడ అపవాది మాట్లాడుచున్నాడు, గాని వ్యక్తిగతంగా, నేరుగా కాదు. అతడు అనేకమంది ఏజెంటులను, సాధనములను వినియోగించును. పరిశుద్ధాత్మునితో అబద్ధమాడుటకు సాతాను అననీయ హృదయమును ప్రేరేపించెను (అపొ.కా. 5:3). పాపము చేయునట్లు సాతాను మన హృదయములను పాపముతో నింపును. ఈ విషయంలో వానికి సమస్య యేమీ లేదు. వాడు మాటకారి. నమ్మిస్తాడు. సాతాను మాట్లాడితే, వినేవారు అనేకులుంటారు.

నేడు లోకంలో గొప్ప దుఃఖము, బాధ, వేదనలున్నాయి. అంటే సాతానుడు చెబుతువుంటే, దాని మాటలను వినేవారు చాలమంది యున్నారని అర్థం.

యుద్ధములు, యుద్ధ సమాచారములు నేడున్నాయి. అమాయకులపై తీవ్రవాదులు దాడులు చేయుచున్నారు. విచ్ఛిన్నమైన కుటుంబాలు బోలెడున్నాయి. సాతాను మాటలను వినేవారు చాలామంది వున్నారని దీనియర్ధము.

అత్యాచారములు, భార్యభర్తల మధ్య విభేదములు, హింస మొదలగునవి లోకంలో ప్రబలియున్నాయి. మాదక ద్రవ్యాలకు త్రాగుడుకు బానిసలైన వారు బోలెడున్నారు. మతసంబంధముగా విభజింపబడి క్రైస్తవ లోకమున్నది... అంటే అపవాది మాటలను వినేవారు చాలమంది యున్నారని గ్రాహ్యం.

పేతురుతో ఒకమారు యేసు, "సీమోనూ, సీమోనూ ఇదిగో సాతాను మిమ్మును పట్టి గోధుమల వలె జల్లించుటకు కోరుకొనెను" అని చెప్పెను (లూకా 22:31). దీనియర్ధమేమి? ఒక డబ్బాలో యున్న గోధుమపిండిని బయట నేల మీద పారబోయుము. దానిలో కొంతపిండి గాలికి కొట్టుకొనిపోతాది. అయితే ఎగిరిపోయిన దానిని తిరిగి డబ్బాలో చేర్చుటకు చూడుము. నీకు దొరికేది స్వల్పమే.

సాతానుకు చోటిస్తే నీకు అట్లే చేస్తాడు. వాడు నిన్ను గోదుమలను జల్లినట్లు జల్లిస్తాడు. నీ జీవితంలో యున్న మంచిని, నీ మంచి పేరును నాశనం చేస్తాడు. అమాయకత్వాన్ని ఆవిరి చేసేస్తాడు. అంతా పాడైపోయిన తరువాత తిరిగి సంపాదించుకొనేది శూన్యం !


సాతానుడు పలికితే వినేవారుంటారు!!

- రోయ్ బీస్లే

# స్వల్పం, ప్రాముఖ్యం, అతి ప్రాముఖ్యం

## The Trivial, The Important, The all Important

*- Dalton Key*




స్వల్పమైన ప్రాముఖ్యమైన అతి ప్రాముఖ్యమైన సంగతుల వ్యత్యాసాన్ని మనం తెలుసుకోవాలి. విచారమేమంటే మనలో అనేకులు స్వల్పమైన వాటిని ప్రాముఖ్యముగను, ప్రాముఖ్యమైన వాటిని స్వల్పముగాను ఎంచుతారు.

ఆధునిక మానవుడు తన పనినే ఆరాధించుచు, తన ఆటలో పనిచేయుచు, ఆరాధనలో ఆడుకొనుచున్నాడని ఒకాయన చెప్పారు. అది నిజమే.

నిన్ను నీవే ఒకమారు జాగ్రత్తగా పరిశీలించుకో, నీ జీవితంలో స్వల్ప విషయాలకు ప్రాధాన్యతనిస్తావా ? అతి ప్రాముఖ్యమైన విషయాలకంటే ప్రాముఖ్యమైన వాటికే ప్రాధాన్యత నిస్తావా ? అతి ప్రాముఖ్యమైన వాటిని కనబడకుండా ఎక్కడకో నెట్టేస్తావా ?


ఇంతకీ మనం చెప్పుకొనేదేమిటి ? మన చొక్కా మీదనున్న మరక స్వల్పం. ఆర్థిక భద్రత ప్రాముఖ్యం. ప్రభువుకు నమ్మకముగా జీవించడం అతిప్రాముఖ్యం.

మనం వేసుకొనే దుస్తులను బట్టి, వాతావరణాన్ని బట్టి, మన పొరుగు వారిని




బట్టి కొన్నిసార్లు మన మనస్సు పాడవుతాది. యివి స్వల్ప విషయాలే.

అయితే వీటికంటే ప్రమాద సంగతులున్నాయి ప్రాముఖ్యమనుకొన్నా వాటికి మనం మన ఆత్మలను ప్రతిగా నిచ్చుచున్నామా ! ఆత్మకంటే శరీరం ప్రాముఖ్యమనుకొన్నపుడు, నిత్యజీవితం కంటే భౌతిక జీవితం ఎక్కువనుకొన్నప్పుడు, నిత్యత్వం కంటే నేటి సమయమే ప్రాముఖ్యమను



కొన్నపుడు మనం భయంకరంగా త్రోవ తప్పిపోయాము.

దేవునికి నమ్మకముగా యుండుట కంటే ప్రాముఖ్యమేదీ లేదు. యేసు ప్రభువు దానిని కోరుచున్నారు. ఆయన శిష్యులు దానిని కోరుచున్నారు. "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్య గలడు?" (మత్తయి 16:26). నిత్యజీవం కొరకు మొదటి శతాబ్దపు క్రైస్తవులు తమ ప్రాణములు అర్పించారు (ప్రకటన 2:10).



ఈ లోకంలో సుఖంగా జీవించడం ముఖ్యం. గాని అది అత్యంత ప్రాముఖ్యం కాదు. మనం జంతువులకంటే శ్రేష్టులం. బ్రతకడానికి ఒకనినొకరు భక్షించు కోనవసరం లేదు. ఈ జీవితానంతర జీవితం కొరకు ఎదురు చూచే ధన్యత మనకీయబడింది. అందువలన ప్రధమ సంగతులకు ప్రాధాన్యమిద్దాం. నీవట్లు చేయగలవా ?

- డాల్టన్ కీ

# పరిసయ్యుల నుండి మనం యేమి నేర్చుకొనగలము ?

## What can we learn from the Pharisees ?

*- Cecil May Jr.*



పరిసయ్యులు బహునిష్ఠ గల యూదులు. వారు బైబిలునందు విశ్వాసము గలవారు. వారు పాపమునకు, అపవిత్రతకు దూరముగా యున్నవారని పరిసయ్యులు అనే పదమునకు అర్థము. ధర్మశాస్త్రమును పాటించుటలో శ్రద్ధ గలవారు. మత సాంప్రదాయములను పాటించుటలో పట్టుదల గలవారు.

అయినను అనేక సంగతులను గూర్చి యేసు వారిని ఖండించారు. వారు మంచి మతమును గూర్చి బోధించేవారు (మత్త 23:2-3), యితరులను నిశితంగా ఖండించే వారు గాని తమ్మును తప్పించుకొనే వారు (మత్త 23:4). తమ సాంప్రదాయములకు బలంగా కట్టుబడియుండి, అవే దేవుని శాసనములని బోధించేవారు. ఒక్కోసారి దేవుని వాక్యమునకు విరుద్ధముగా యున్న తమ సాంప్రదాయములనే గౌరవించేవారు (మత్త 15:1-9)

వారిలో కొందరిని యేసు ఖండించారు. ఏలయనగా వారు విధేయత చూపుచున్న వానికంటే తమ స్వంత విధేయతయందే ఎక్కువ నమ్మకముంచారు. "తామే నీతి మంతులమని తమ్ము నమ్ముకొని యితరులను తృణీకరించువారితో" యేసు ఒక ఉపమానము చెప్పారు (లూకా 18:9). ఆ ఉపమానములో పరిసయ్యుడు "తనలో తాను ప్రార్థించుచుండెను". అతడు "దేవా, నేను చోరులను, అన్యాయస్థులను వ్యభిచారులునైన యితర మనుష్యుల వలెనైనను,

ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. వారమునకు రెండుమారులు ఉపవాసము చేయుచు నా సంపాదన అంతటిలో పది యవ వంతు చెల్లించుచున్నానని" ప్రార్థించుచు తన గొప్ప తానే చెప్పుకొనుచుండెను. తన ప్రార్థనలో అతడు యేమీ అడుగనందున అతను యేమీ పొందలేదు. తనకు యేమీ అక్కరలేదని అతడు భావించాడు (లూకా 18:9-12).

పరిసయ్యులు తాము పాటించగల ధర్మశాస్త్రాన్ని తయారు చేసికొన్నారు. ఉపవాసం, ప్రార్థించడం, కానుకలియ్యడం మొదలైనవి కొలబద్ధమైనవి. కొలబద్ధమైన వాటిని వారు బాగానే చేసేవారు. వారు పుదీనాలోను, సోపులోను జీలకర్రలోను పదియవవంతును ఇచ్చేవారు. ఈ పనులు చేయడంలో వారు తప్పు చేయలేదు. అయితే వారు ప్రధానమైన విషయములను అనగా న్యాయమును కనికరమును విశ్వాసమును విడిచిపెట్టారు. వాటిని మానక వీటిని వారు చేయవలసినదని యేసు వారికి చెప్పారు (మత్త 23:23).

పరిసయ్యులు కఠినమైన వాటిని విడిచిపెట్టారు. న్యాయమును కనికరమును విడిచిపెట్టారు. వారు సాంప్రదాయాలను పాటిస్తూ ప్రజలను మరచిపోయారు. ఈ విషయంలో మనం జాగ్రత్త వహించాలి. మనం కూడ అదే పొరబాట్లు చేయవచ్చు. దేవుని కృపదానములో బాప్తిస్మము ఒక ప్రాముఖ్య భాగము.ప్రతి ఆదివారము ప్రభు రాత్రి భోజనం, వాద్యరహిత సంఘ సంగీతము, లేఖనార్థమైన సంఘపాలన అవుసరం. దేవునిచే ఆమోదింప బడాలంటే వీటిని మనం చేయవలసియున్నదని యేసు మనకు కూడ బోధించుచున్నారు.

అయితే యివి చేస్తూ మనకు కృప అవుసరం లేదనుకొంటే, యివి మాత్రమే మనలను పాపులనుండి దూరముగా యుంచునని తలస్తే మనం ఇంకా ప్రాముఖ్యమైన సంగతులను నేర్చుకోవలసియున్నది.

మనం కనికరము చూపుచున్నామా ? తండ్రి లేనివారిని, విధవరాండ్రను దర్శించుచున్నామా ? ఆకలిగొన్నవారికి ఆహారము, వస్త్రములు లేనివారికి వస్త్రములు ఇచ్చుచున్నామా ? మనం చేయవలసినంత మంచి చేయుచున్నామా ? అందరినీ సమానముగా చూచుచున్నామా ?మన యెడల అపరాధము చేసిన వారిని క్షమించుచున్నామా ? మన పొరుగువారెట్టి వారైనను వారిని ప్రేమించుచున్నామా ?

యివన్నీ మనం గమనిస్తే బహుశమనం ఇంకా ఎక్కువ కనికరము కలిగి నమ్మకముగా యుండగలము. అప్పుడు "ప్రభువా, పాపినైన నన్ను కరుణింపుము" అని ప్రార్థించగలము. - సీసెల్ మే

# నీ వ్యాపారమునకే నిన్ను పరిమితి చేసికోవద్దు
## Don't Limit yourself to your Business

*- Earl D. Edwards*

పరిచయము :

ఫిలిప్పీ 2:1-4

- ప్రతివాడు తన సొంత కార్యములను చూచుకొనవలెనని బైబిలు చెప్పుచున్నది. 1 థెస్స 4:11; 2 థెస్స 3:11, 1 తిమో 5:13; 1 పేతురు 4:15

- గాని ఈ బైబిలు బోధను తరచు మనం తారుమారు చేస్తున్నాము.

ఉదా : 1) మన పొరుగువారు ఇబ్బందిలోను, అనారోగ్యముగాను యున్నా పట్టించుకోము.

2) పాపములోయున్న సోదరుని / సోదరిని గద్దించక వారితో సహవాసము చేస్తాము.

"అది నా పని కాదని" అనేకులు చెబుతారు.

- నిజ క్రైస్తవుడు తన సొంత కార్యములనే గాక, యితరుల కార్యములను కూడ చూస్తాడు.

మనం క్రీస్తులో గొప్పగా ఆశీర్వదించబడ్డాము (2:11)

- ఆయన మన నిమిత్తం చింతించాడు. ఆయన వలన మనకు కలుగు ఆశీర్వాదము లేవనగా :

1. క్రీస్తులో ప్రోత్సాహము రోమా 6:3-4; 1 పేతురు 1:5. దేవుని శక్తి వలన కాపాడబడుచున్నాము.

2. ప్రేమ వలన ఆదరణ. మన శ్రమలన్నిటియందు మనకు ఆదరణ లభించును. 2 కొరంథీ 1:3

3. ఆత్మ యొక్క సహవాసము. ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపన చేయుచున్నాడు. రోమా 8:36; అపొ.కా. 5:32.

మనం గొప్పగా దీవించబడినందున అదే ప్రేమను బట్టి మనం గుర్తించబడాలి :

- ఫిలిప్పీ 4:2. అట్లు చేయుటలో పౌలు యొక్క ఆనందాన్ని పరిపూర్ణం చేయుదుము. ఫిలిప్పీ 1:4.

- అంటే స్వార్థాన్ని విసర్జించాలి. రోమా 11:20

- దీన మనస్సు కలిగి యుండాలి. మత్త 11:28.

1. యితరులు నీకంటె యోగ్యులని ఎంచాలి (ఫిలిప్పీ 4:3)

2. యితరుల కార్యములలో సహాయ పడాలి.

- క్రైస్తవ్యము యితరుల క్షేమమును మిన్నయైనదని ఎంచు మతము. క్రీస్తు అట్లే చేసారు. ఫిలిప్పీ 2:5-11.

పెద్దలు అట్లే యుండాలి. అపో.కా. 20:28, హెబ్రీ 13:17.

బోధకులు కూడా. 2 తిమో 4:12; 1 తిమో 5:20

క్రైస్తవులందరు అట్లు ఉండాలి. ఫిలిప్పీ 2:4 ; 1 యోహాను 3:17; గలతీ 6:10; ఆది.కా. 4:9

-మన సహోదరులకు కావలివారిగా యుండాలి.

ముగింపు :

1) యితరుల పని పాట్లన్నింటినిలోను తలదూర్చనక్కర్లేదు. నిజమే.

2) గాని మనం ఆత్మీయ కుటుంబమైన సంఘములో యున్నపుడు మన సొంత కార్యములనే గాక యితరుల కార్యములలో కూడ పాలివారు కావాలి.

ఉదా : స్త్రీ పురుషులు వివాహమాడి నప్పుడు వారు ఒండొరులు యోగక్షేమము కోరుకొంటారు. గాని ఆ వివాహ సందర్భ ములో మనం సహాయపడచ్చును గదా.

- ఎర్ల్ ఎడ్వర్డ్

## It Only Takes A Minute. . .

. . . **to stop** and say a few words to the newcomer that you were passing by with a quick "hello".

. . . **to draw** into a chattering group a person who is obviously feeling like an outsider.

. . . **to make** the introduction that may not be necessary, but which will demonstrate friendliness.

. . . **to write** a note to a person who is ill, or who has lost a member of the family.

. . . **to really listen** to what a child is earnestly trying to tell you.

. . . **to take** the trouble to pass along the good things you know about others.

. . . **to build up** a person who is feeling low, or who seems to be worried or discouraged.

— Author Unknown

# యెహోవాకు అసహ్యమైన ఏడుసంగతులు
## Seven things the Lord Hates

*- J.C. Choate*

పరిచయము : సామెతలు 6:16-19

దేవుడు అనహ్యించుకొనునని నీవెరుగుదువా ? ఆయన ప్రేమించగలరు, ద్వేషించగలరు కూడ.

హేయమైన దానిని గూర్చిన ప్రగాఢమైన అయిష్ఠత - అసహ్యము. దేవుడు అసహ్యించుకొనేవి ఏడుకంటే ఎక్కువ ఉండవచ్చును గాని ఏడు అనే సంఖ్య పరిపూర్ణత్వాన్ని సూచించడానికి వాడబడింది. ఇక్కడ చెప్పబడిన ఏడు సంగతులు దేవుడు అసహ్యించుకొనే నీచమైన సంగతులు.

దేవుడు అసహ్యించు కొను చున్నట్లయితే, వాటిని గూర్చిన మన తలంపులు ఎట్లుండాలి ?

**1) అహంకార దృష్టి :**

ఇతరుల కంటే తన్ను తానే గొప్పగా ఎంచుకొనుట, గర్వముతో కూడిన ప్రవర్తన, స్వార్ధపరత్వము.

అహంకారము ఒక దుష్టలక్షణము వలె లేఖనములు వర్ణించుచున్నవి. 2 తిమో 3:2; యాకోబు 4:6, 1 పేతురు 5:5. మనం సాత్వికులమై, దీనమనస్సు కలిగియుండాలని బైబిలు చెప్పుచున్నది.

**2) కల్లలాడు నాలుక :**

మోసగించడానికి, పెడద్రోవను పట్టించడానికి అబద్ధము చెప్పుట. కొన్ని జనాంగములలో అబద్ధం పలకడం ఆశ్చర్యం. అదొక పరిపాటి.

అబద్ధికులందరు మండుచున్న అగ్నిగుండములో పడద్రోయబడుదురని బైబిలు చెప్పుచున్నది (ప్రక 21:8).

అబద్ధికులకు తీవ్రమైన తీర్పు చెప్పబడినది. సత్యము నాశనం చేయబడినప్పుడు, సత్యంబంధాలను నెలకొల్పే ఆధారం యేమీ వుండదు.

అబద్ధానికి వ్యతిరేకపదం సత్యం; నిష్కాపట్యము, యదార్థత, నమ్మకత్వము.

దేవుని వాక్యమే సత్యము (యోహాను 17:17). సత్యమే మనలను స్వతంత్రులనుగా చేయును (యోహాను 8:32).

**3) దుర్యోచనలు యోచించు హృదయము :**

ఇట్టిది దుష్ట హృదయం. ఎల్లవేళలా

కుట్రపన్నుచునే యుండును. అన్నివేళలా కీడును సంకల్పించే హృదయం (మత్తయి 5:19-20). దేవుడు శుద్ధ హృదయాన్ని కోరుచున్నారు (మత్త 5:8).

4) నిరపరాధులను చంపు చేతులు :

యిది పగ తీర్చుకొనుటకు చేయు హింస.

యుద్ధములో జరిగేది యిదే.

యిది శరీర కార్యము (గలతీ 5:21)

నరహంతకులు నరకములో పడవేయబడుదురు (ప్రక 21:8)

5) కీడు చేయుటకు పరుగులెత్తు పాదములు :

శాంతిని భంగపరుచుటకు, యితరులకు హానిచేయుటకు, అమాయకులను హింసించుటకు పరుగులెత్తుట. మనం సమాధానపరచు వారిగ యుండాలి (మత్తయి 5:9)

6) లేనివాటిని పలుకు అబద్ధ సాక్షి :

- చట్టరీత్యా సాక్షియైన వాడు బుద్ధిపూర్వకముగా అబద్ధ సాక్ష్యము చెప్పువాడు

- అబద్ధ సాక్షి పదియాజ్ఞలలో నొకదానిని ఉల్లంఘించువాడు (నిర్గమ 20:10)

- యిట్టిపాపము హృదయములో నుండియే వచ్చునని క్రీస్తు చెప్పెను (మత్తయి 15:19-20)

దేవుని ప్రజలుగా యుండాలంటే మనమాటను నిలబెట్టుకోవాలి (మత్త 5:37)

7) అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడు :

- ఇట్టివాడు విభేదములను, కలహములను, ఘర్షణలను పుట్టించును

- క్రైస్తవులందరు ఏకమై యుండాలని క్రీస్తు ప్రార్థించెను (యోహా 17:20-21)

- సహోదరులలో కక్షలుండకూడదు (1 కొరింధీ 1:10)


- భేదములను పుట్టించువానిని కనిపెట్టుకొనియుండాలి (రోమా 16:17-18).

ముగింపు :

1) దేవుడు పై సంగతులను అసహ్యించుకొనుచున్న యెడల వాటిని జరిగించువారు దేవునికి వ్యతిరేకులు.

2) అట్టివారు మారు మనస్సు పొందని యెడల అందరు నశింతురు.

3) ఇట్టి దుష్టలక్షణములనుండి మనం విడుదల పొందాలి. వాటిని అసహ్యించుకోవాలి.



- జె.సి. ఛోట్

# The Lonely Places



In the lonely places of my mind
I walk with you,
Down shadowed roads,
Beside a quiet stream,
Beneath the blackened skies
Where stars have disappeared.

I walk with you
In lonely crowds
And where the swirling snowflakes fall,
Where haunting night sounds
Fill the empty air
And trees are bent
Beneath the wind and rain;
I walk with you
And feel the peace
Without, within:

I feel your gentleness
And hear the quiet cadence
Of your voice
In companionship,
Precious, dear to me,
Wording thoughts of beauty and of strength,
Thoughts that lift my soul
And fill the lonely places of my mind.

***For J.C.***
*by* ***Betty Burton Choate***



# J.C. CHOATE

1932 - 2008